www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609 మంగళవారం

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

రంగారెడ్డి। 10, డిసెంబర్ 2024 తెలుగు దిన పత్రిక

సంపుటి: 6 సంచిక: 191, పేజీలు: 12, వెల: రూ.5/-




## మళ్లీ రాజ్యసభ సభ్యునిగా బీసీ సంఘం నేత కృష్ణయ్య నియామకం

- బీజేపీ జాతీయ అధిష్టానం నిర్ణయం
- ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంనుంచి కృష్ణయ్య నామినేట్ చేసిన బీజేపీ
- గతంలో ఇదే రాష్ట్రం వైఎస్ఆర్ పార్టీ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నిక
- మధ్యలోనే రాజీనామా
- నేడు బీజేపీ పార్టీ రాజ్యసభ సభ్యునిగా ఎన్నిక
- బీసీ వర్గాల్లో హర్షం

(రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 9: భారతీయ జనతా పార్టీ జాతీయ అధిష్టానం రాజ్యసభ ఉప ఎన్నికలకు బిజెపి అభ్యర్థుల ప్రకటనను విడుదల చేసింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్,కృష్ణయ్య పేరును బిజెపి జాతీయ అధిష్టానం అధికారికంగా ప్రకటించింది. కాగా గత కొంతకాలం క్రితం వైయస్ఆర్ పార్టీ నుంచి ఆర్, కృష్ణయ్య రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన అనంతరం రాజ్యసభ సభ్యునిగా రాజీనామా చేశారు. అప్పట్లోనే రాజ్యసభకు బీజేపీ తరపున ఆయన ప్రాతినిధ్యం వహించే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు తెలిపారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో బీజేపీ పార్టీ బీసీ సామాజికవర్గానికి ప్రాధాన్యత ఇచ్చి అక్కడ పార్టీ బలోపేతానికి కృషి మిగతా..2లో

## బంగ్లాదేశ్‌లో రెచ్చగొట్టే ప్రకటనలకు స్పందించాల్సిన అవసరం లేదు



- విదేశీ శక్తులు ఆక్రమిస్తే భారతీయులు ఊరుకుంటారా?
- కేంద్రం ఏ నిర్ణయం తీసుకున్నా బెంగాల్ కట్టుబడి ఉంది
- పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ

పశ్చిమ బెంగాల్(వెలుతురు): పశ్చిమ బెంగాల్, బీహార్, ఒడిశాలపై తమకు హక్కు ఉందంటూ బంగ్లాదేశ్ నేతలు చేసిన వ్యాఖ్యలపై మిగతా..2లో

## ఆర్బీఐ కొత్త గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా



- నేటితో ముగియనున్న శక్తికాంత దాస్ పదవీకాలం

న్యూఢిల్లీ,డిసెంబర్9(వెలుతురు): రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నూతన గవర్నర్ గా సంజయ్ మల్హోత్రా నియమితుల య్యారు. ఇప్పటివరకు ఆర్బీఐ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తించిన శక్తికాంత దాస్ స్థానాన్ని సంజయ్ మిగతా..2లో

## చెన్నమనేని రమేశ్ జర్మన్ పౌరుడే..



- తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు
- చెన్నమనేనికి రూ.30 లక్షల జరిమానా విధింపు

హైదరాబాద్,డిసెంబర్9 (వెలుతురు న్యూస్): వేములవాడ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత చెన్నమనేని రమేశ్‌కు తెలంగాణ హైకోర్టులో మిగతా..2లో

- అసెంబ్లీ గేటు వద్ద టీషర్ట్ లొల్లి!
- బీఆర్ఎస్ నాయకులను అడ్డుకున్న పోలీసులు
- పోలీసులను నిలదీసిన కేటీఆర్
- కేటీఆర్ అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలింపు



## అదానీ, రేవంత్ భాయ్ భాయ్..

హైదరాబాద్,డిసెంబర్9(వెలుతురు న్యూస్): తెలంగాణ అసెంబ్లీ గేటు వద్ద టీ షర్ట్స్ లొల్లి జరిగింది. అదానీ రేవంత్ భాయ్ భాయ్ అంటూ బీఆర్ఎస్ సభ్యులు నినాదాలు చేశారు. అదానీ, రేవంత్ ఫొటోలు ఉన్న టీ షర్టులను ధరించి అసెంబ్లికి రావడంతో.. బీఆర్ఎస్ సభ్యులను గేటు వద్దే అడ్డుకున్నారు. దీంతో అసెంబ్లీ గేటువద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ధర్నా చేశారు. అటు అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి అసెంబ్లీకి వెళ్తున్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అరెస్ట్ చేసి.. పోలీస్ స్టేషన్‌కు తరలించారు. 'ఢిల్లీలో అదానితో కుస్తీ.. గల్లీలో దోస్తీనా. రేవంత్ రెడ్డి ఎంత చెప్పినా వినడం లేదు. అందుకే టీషర్టులు ధరించి అసెంబ్లీలో నిరసన వ్యక్తం చేయబోతున్నాం. తెలంగాణ తల్లి మాది. కాంగ్రెస్ తల్లి మీది. బతకమ్మ తీసి.. చేయి గుర్తు పెడతారా' అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.శాసనసభలోకి వెళ్లకుండా ప్రతిపక్ష నాయకులను అడ్డుకొని అరెస్టులు చేయడం పట్ల.. హరీష్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం. మిగతా..2లో





## సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- తెలంగాణ అంటేనే కవులు, కళాకారులకు పుట్టినిల్లు
- డిసెంబర్ 9 తెలంగాణ ప్రజలకు ఇష్టమైన రోజు
- తెలంగాణ తల్లిని ప్రతిష్ఠించుకోవడం మన అదృష్టం
- గతంలో ఒక పార్టీ తమ కుటుంబం కోసమే ఆలోచించింది
- కాంగ్రెస్ పార్టీ మాత్రం ప్రజల కోసం ఆలోచిస్తుందన్నాది
- పదేళ్లలో బీఆర్ఎస్ అప్పులకుప్పగా మార్చింది
- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా 'టీజీ'గా 'టీఎస్'
- సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు
- తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం
- పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు
- అందెశ్రీని సన్మానించిన సీఎం రేవంత్ రెడ్డి

3లో

## తెలంగాణ గ్రూప్-2 హాల్ టికెట్ల విడుదల

- 15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు

హైదరాబాద్,డిసెంబర్9(వెలుతురు న్యూస్): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 2024 గ్రూప్-2 హాల్ టిక్కెట్లు విడుదల అయ్యాయి. డిసెంబర్ 9 నుంచి కమిషన్ వెబ్‌సైట్‌లో హాల్ టిక్కెట్లు అందుబాటులో ఉంటాయి. గ్రూప్ -2 పరీక్షకు దరఖాస్తు చేసిన అభ్యర్థులు తెలంగాన పబ్లిక్ సర్వీస్ కమిషన్ వెబ్‌సైట్ ద్వారా అడ్మిట్ కార్డును డౌన్ లోడ్ చేసుకోవచ్చు. 2024 డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్ష జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో మిగతా..2లో

## తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 16 వరకు వాయిదా



హైదరాబాద్,డిసెంబర్9(వెలుతురు న్యూస్): తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 16వ తేదీకి వాయిదా పడ్డాయి. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. సభ ప్రారంభం కాగానే సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై ప్రకటన చేశారు. ఈరోజు సాయంత్రం సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి మిగతా..2లో

## చరిత్ర ఉన్నంతవరకు తెలంగాణ తల్లి ప్రజల హృదయాల్లో ఉంటుంది

- అసెంబ్లీ సమావేశంలో రేవంత్ రెడ్డి

(రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 9: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం ఆవరణలో ప్రతిష్టాపన చేయనున్న తెలంగాణ తల్లి విగ్రహానికి సంబంధించిన అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో ప్రకటన చేశారు."చరిత్ర ఉన్నంతవరకు తెలంగాణ ప్రజల గుండెల్లో మధుర జ్ఞాపకంగా నిలిచిపోయే అంశాన్ని ఈ రోజు మీ అనుమతితో నేను పవిత్ర శాసనసభలోప్రస్తావిస్తున్నానని పేర్కొంటూ సిఎం రేవంత్ రెడ్డి అన్నారు "నా తెలంగాణ కోటి రతనాల వీణ నా తెలంగాణ తల్లి మిగతా..2లో






## రైతు రుణమాఫీ, రైతు భరోసా వెంటనే అమలు చేయాలి

- వినూత్నంగా నిరసన
- అసెంబ్లీకి ట్రాక్టర్ మీద వచ్చిన బిజెపి ఎమ్మెల్యేలు

హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 09: తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి ఆదిలాబాద్ బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్ వినూత్నంగా సమావేశాలకు హాజరయ్యారు. అందరూ ఎమ్మెల్యేలు కాన్వాయ్ సెక్యూరిటీతో రాగా పాయల్ శంకర్ ట్రాక్టర్ మీద వచ్చారు. స్వయంగా తానే డ్రైవ్ చేస్తూ అసెంబ్లీలోకి ఎంట్రీ ఇచ్చారు. ఆయనతోపాటు మొదోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, కాగజ్‌నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు ఉన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహంపై రచ్చ ఎందుకు..?

- సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి
- శాసన సభలో మంత్రి పొన్నం

(రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 9: శాసనసభలో తెలంగాణ తల్లి పై జరిగిన చర్చలో రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు.

తెలంగాణ రావడానికి కారకులైన యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ లేకుంటే తెలంగాణ రాకపోతుండే అని మంత్రి



ప్రభాకర్ అన్నారు,డిసెంబర్ 9 న తెలంగాణా ఏర్పాటు ప్రకటించిన సందర్భంగా సోనియా గాంధీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే తెలంగాణ చిహ్నంపై చర్చజరుగుతుంది,మరి తెలంగాణకు అధికారిక గేయం లేదు..తెలంగాణ సెంటి మెంట్‌కి అనుగుణంగా మా ప్రభుత్వం రాగానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గీతాన్ని అధికారికంగా ఏర్పాటు చేశామని మంత్రి ప్రభాకర్ తెలిపారు. తెలంగాణ తల్లి విగ్రహం ఎక్కడ అధికారికంగా లేదని ఆయన పేర్కొన్నారు,అది ఒక పార్టీకి సంబంధించిన అప్లికెటెడ్ తప్ప రాష్ట్ర అధికారిక విగ్రహం కాదన్నారు,

సోమవారం నాడు తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని డా.బాబా మిగతా..2లో

## తెలుగు సబ్జెక్ట్ తప్పనిసరేం కాదు..!

- 9, 10 తరగతుల సిలబస్‌లో స్వల్ప మార్పు
- నిబంధనను 8వ తరగతి వరకు మాత్రమే అమలు చేయాలి
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

హైదరాబాద్,డిసెంబర్9 (వెలుతురు న్యూస్): 10 తరగతి మినహా మిగతా బోర్డులకు సంబంధించిన పాఠశాలల్లో తెలుగు సబ్జెక్టు తప్పనిసరిగా అమలు చేయాలనే నిబంధనను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వల్ప మార్పులు చేసింది. ఈ నిబంధనను కేవలం 8వ తరగతి వరకు మాత్రమే అమలు చేయాలని, 9, 10 తరగతులకు మినహాయింపు ఇస్తున్నట్లు ప్రకటించింది.. తెలంగాణ రాష్ట్రంలో సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ ఇతర బోర్డుల్లో 9, 10 తరగతులు చదివే విద్యార్థులకు రాష్ట్ర సర్కార్ కీలక అప్‌డేట్ జారీ చేసింది. ప్రస్తుత (2024-25), వచ్చే విద్యా సంవత్సరం (2025-26) తొమ్మిదవ, పదో తరగతి చదివే విద్యార్థులు తెలుగును మిగతా..2లో






## గోశాల ముసుగులో కోడెల అప్పగింత..!

- రాజన్న కోడెలను కబేళాలకు తరలిస్తున్నారనే ఆరోపణలు
- నిబంధనలకు విరుద్ధంగా అప్పగించినట్టు పలు ఆధారాలు

హైదరాబాద్,డిసెంబర్9(వెలుతురు న్యూస్): వేములవాడ రాజన్న ఆలయ ఈవో వినోద్ రెడ్డి ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. ఆగస్టు 12న 60 కోడెలను రాంబాబు అనే వ్యక్తికి ఆలయ ఈవో అప్పగించారు. మంత్రి మెప్పు కోసం నిబంధనలకు విరుద్ధంగా కోడెలను అప్పగించినట్టు తెలుస్తోంది. దీంతో మంత్రి కొండా సురేఖ సిఫార్సుతో రాజన్న ఆలయ కోడెలు పక్కదారి పట్టాయనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ అంశం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. మిగతా..2లో

# చెన్నమనేని రమేశ్ జర్మన్ పౌరుడే..

**మొదటిపేజీ తరువాయి..**

ఎదురుదెబ్బ తగిలింది. రమేశ్ జర్మన్ పౌరుడేనని హైకోర్టు నిర్ధారించింది. పౌరసత్వం కేసులో దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. ఈ కేసులో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ కు రూ. 30 లక్షల జరిమానా విధించింది. రూ. 25 లక్షలు ప్రస్తుత ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు చెల్లించాలని, మరో రూ. 5 లక్షలు హైకోర్టు న్యాయసేవాధికార సంస్థకు చెల్లించాలని ధర్మాసనం ఆదేశించింది. నెలలోపు జరిమానా చెల్లించాలని స్పష్టం చేసింది.చెన్నమనేని జర్మనీ పౌరుడిగా ఉంటూ ఎమ్మెల్యేగా గెలిచారని కోర్టు తీర్పు ఇచ్చింది. తప్పుడు పత్రాలతో గత 15 ఏళ్లుగా కోర్టును తప్పుదోవ పట్టించారని వ్యాఖ్యానించింది. తప్పుడు సమాచారంతో చెన్నమనేని రమేశ్ ఎన్నికల్లో పోటీ చేశారని కాంగ్రెస్ అభ్యర్థిగా ఉన్న ఆది శ్రీనివాస్ గతంలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రమేశ్ వేములవాడ నియోజకవర్గం నుంచి నాలుగుసార్లు గెలుపొందారు. 2009లో తెలుగుదేశం పార్టీ నుంచి, ఆ తర్వాత ఉపఎన్నికతో కలిపి 2010 నుంచి 2018 వరకు మూడుసార్లు విజయం సాధించారు. చట్టం ప్రకారం భారతీయ పౌరులు కాని వారు ఎన్నికల్లో పోటీ చేసేందుకు లేదా ఓటు వేసేందుకు అవకాశం లేదు. మాజీ ఎమ్మెల్యే రమేశ్ జర్మన్ పాస్‌పోర్ట్‌ను కలిగి ఉన్నారని, అది 2023 వరకు చెల్లుబాటులో ఉందని 2020లో కేంద్రం తెలంగాణ హైకోర్టుకు తెలియజేసింది. అయితే రమేశ్ తన దరఖాస్తులో వాస్తవాలను దాచి౼ ఎట్టిన కారణంగా భారతీయ పౌరసత్వాన్ని రద్దు చేస్తూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసింది. రమేశ్ తప్పుడు పత్రాలతో భారత ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టించారని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ హైకోర్టుకు తెలిపింది. హోం మంత్రిత్వ శాఖ ఆదేశాలను సవాల్ చేస్తూ రమేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జర్మన్ పాస్‌పోర్ట్ సరెండర్‌కు సంబంధించిన వివరాలను, జర్మన్ పౌరసత్వాన్ని వదులుకున్నట్లు రుజువు చేస్తూ అఫిడవిట్‌ను దాఖలు చేయమని హైకోర్టు రమేశ్ ను ఆదేశించింది. ఈ కారణంతో 2013లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రమేశ్ ఉపఎన్నిక విజయాన్ని రద్దు చేసింది. దీంతో రమేశ్ సుప్రీం కోర్టును ఆశ్రయించి స్టే విధించింది. స్టే అమల్లో ఉండగానే 2014, 2018 ఎన్నికల్లో చెన్నమనేని ఎన్నికల్లో పోటీ చేసి గెలిచారు.

# ఆర్బీఐ కొత్త గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా

**మొదటిపేజీ తరువాయి..**

మల్హోత్రా భర్తీ చేయనున్నారు. శక్తికాంత దాస్ ఆర్బీఐ గవర్నర్ గా 2018 డిసెంబరు 12న బాధ్యతలు చేపట్టారు. ఆయన మూడేళ్ల పదవీకాలం పూర్తయిన ప్పటికీ, మరికొన్నాళ్ల పాటు పదవీకాలం పొడిగించారు. పొడిగించిన పదవీకాలం రేపు డిసెంబరు 10తో ముగియనుంది. శక్తికాంత దాస్ స్థానంలో ఆర్బీఐ పగ్గాలు అందుకోబోతున్న సంజయ్ మల్హోత్రా పదవీకాలం బుధవారం ప్రారంభం కానుంది. ఆయన ఈ పదవిలో మూడేళ్ల పాటు కొనసాగుతారు. కేంద్ర క్యాబినెట్ నియామకాల కమిటీ ఈ మేరకు ఆమోద ముద్ర వేసింది. సంజయ్ మల్హోత్రా రిజర్వ్ బ్యాంకుకు 26వ గవర్నర్‌గా సేవలు అందించనున్నారు. సంజయ్ మల్హోత్రా ప్రస్తుతం కేంద్ర ఆర్థిక శాఖలో రెవెన్యూ కార్యదర్శిగా ఉన్నారు. ఆయన 1990 బ్యాచ్ రాజస్థాన్ క్యాడర్ ఐఏఎస్ అధికారి. ఆయన ఐఐటీ కాన్పూర్ నుంచి కంప్యూటర్ సైన్స్‌లో ఇంజినీరింగ్ పట్టా పుచ్చుకున్నారు. అమెరికాలోని ప్రఖ్యాత ప్రిన్స్‌టన్ యూనివర్సిటీ నుంచి పబ్లిక్ పాలసీ సబ్జెక్టులో మాస్టర్స్ డిగ్రీ అందుకున్నారు. సివిల్స్ రాసి ఐఏఎస్ అయిన సంజయ్ మల్హోత్రా. తన 33 ఏళ్ల కెరీర్ లో విద్యుత్, ఆర్థిక, పన్నులు, సమాచార సాంకేతికత, గనుల శాఖలో విధులు నిర్వరించారు.

## బంగ్లాదేశ్‌లో రెచ్చగొట్టే ప్రకటనలకు
# స్పందించాల్సిన అవసరం లేదు

**మొదటిపేజీ తరువాయి..**

పశ్చిమ బెంగాల్ సీఎం, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ తీవ్రంగా స్పందించారు. విదేశీ శక్తులు ఆక్రమిస్తే భారతీయులేమైనా లాలీపాప్ తింటూ కూర్చుంటారా? అని చురక అంటించారు. ఇలాంటి వ్యవహారాల్లో కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా పశ్చిమ బెంగాల్ కట్టుబడి ఉంటుందన్నారు.పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో ఆమె మాట్లాడారు. బంగ్లాదేశ్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలను ప్రస్తావించారు. బంగ్లాదేశ్‌లో కొందరు చేసే రెచ్చగొట్టే ప్రకటనలకు స్పందించాల్సిన అవసరం లేదన్నారు. సంయమనం పాటిస్తూ ప్రశాంతంగా ఉండాలని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మన దేశ విదేశాంగ కార్యదర్శి ప్రస్తుతం బంగ్లాదేశ్ లో ఉన్నారని, అనవసరంగా ఇక్కడి వారు ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దన్నారు. బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై జరుగుతోన్న దాడులు, అక్కడి నేతల వ్యాఖ్యలను బెంగాల్‌లోని ఇమామ్‌లు కూడా ఖండిస్తున్నట్లు చెప్పారు. అక్కడ పరిస్థితులు మరింత దిగజారితే అక్కడి మన బంధువులు, మిత్రులపై ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే ఏదైనా మాట్లాడితే సంయమనం పాటించాలన్నారు. పరిస్థితులు దిగజారకుండా చూడాలన్నారు. పశ్చిమ బెంగాల్, బీహార్, ఒడిశాలపై తమ దేశానికి హక్కులు ఉన్నాయని ఇటీవల ఢాకాలో ఏర్పాటు చేసిన సభలో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ నేతలు పేర్కొన్నారు. ఇది చర్చనీయాంశంగా మారింది.

# మళ్లీ రాజ్యసభ సభ్యునిగా బీసీ సంఘం నేత కృష్ణయ్య నియామకం

**మొదటిపేజీ తరువాయి..**

చేస్తుందని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. అలాగే బీసీ సామాజికవర్గానికి కృష్ణయ్య చాలా కాలంగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు, అలాగే బీసీ వర్గాల్లో ఆయనకు బలమైన నాయకత్వం ఉందని గ్రహించిన బీజేపీ అధిష్టానం ఆయనను రాజ్యసభకు నామినేట్ చేసింది. కాగా బీజేపీ జాతీయ నాయకత్వం కృష్ణయ్యను రాజ్యసభకు నామినేట్ చేయడం పట్ల తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం నేతలు గుజ్జ కృష్ణ, నీలం వెంకటేష్. ఇతర నాయకులు హర్షం వ్యక్తంచేశారు

# తెలంగాణ గ్రూప్-2 హాల్ టికెట్ల విడుదల

**మొదటిపేజీ తరువాయి..**

గుర్తించిన 1368 పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్ష జరగనుంది. గ్రూప్-2 సర్వీసెస్ రిక్రూట్మెంట్ పరీక్ష ఉదయం సెషన్లో ఉదయం సెషన్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-1, పేపర్-3, సాయంత్రం సెషన్లో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2, పేపర్-4 నిర్వహిస్తారు.గ్రూప్ 2 పరీక్షల ఉదయం సెషన్‌లో పరీక్షలు ఉదయం 08:30 గంటల నుంచి, మధ్యాహ్నం సెషన్ కోసం మధ్యాహ్నం 1:30 గంటల నుంచి అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. ఉదయం సెషన్ కు ఉదయం 9:30 గంటలకు, మధ్యాహ్నం సెషన్ కు మధ్యాహ్నం 2:30 గంటలకు పరీక్షా కేంద్రం గేట్లను మూసివేస్తారు మరియు గేట్లు మూసివేసిన తర్వాత పరీక్షా కేంద్రంలోకి అభ్యర్థిని అనుమతించరు. మొదటి సెషన్ పరీక్షకు ఉపయోగించిన డౌన్ లోడ్ చేసిన హాల్ టికెట్ కాపీని మిగిలిన సెషన్లకు ఉపయోగించేలా అభ్యర్థులు చూసుకోవాలి. తుది ఎంపిక ప్రక్రియ పూర్తయ్యే వరకు హాల్ టికెట్ భద్రపరుచుకోవాలి. అవసరమైనప్పుడు వాటిని ఉత్పత్తి చేయాలి. తరువాత డూప్లికేట్ హాల్ టికెట్ జారీ చేయరని కమిషన్ స్పష్టం చేసింది.

## తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు
# ఈ నెల 16 వరకు వాయిదా

**మొదటిపేజీ తరువాయి..**

సభలో వెల్లడించారు. ఈ విగ్రహావిష్కరణకు అందరూ రావాలంటూ సభాముఖంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మంత్రులు, సభ్యులు తమ తమ అభిప్రాయాలను తెలిపారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కావడానికి ముందు బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీ ఎదుట నిరసనకు దిగారు. రంగంలోకి దిగిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు.అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాక సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహం నమూనా అంశంపై వివరణ ఇచ్చారు. విగ్రహం నమూనా మార్పుపై అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య వాగ్వాదం జరిగింది. పలువురు సభ్యులు కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆ తర్వాత ప్రతి సంవత్సరం డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అధికారికంగా జరుపుకోవాలని సభలో నిర్ణయించారు. అనంతరం సభను 16వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు.

# అదానీ, రేవంత్ భాయ్ భాయ్..

**మొదటిపేజీ తరువాయి..**

ఆదానీ దొంగ అని, అవినీతి చేసిందని రాహుల్ గాంధీ తిడితే.. రేవంత్ రెడ్డి ఇక్కడ చీకటి ఒప్పందాలు చేసుకుంటడు. అలయ్ బలయ్ చేసుకుంటడు. ఆదానీతో వేలకోట్ల రూపాయలు ఒప్పందాలు చేసుకుంటడు. ఇదెక్కడి న్యాయం' హరీష్ ప్రశ్నించారు. 'వివిధ మార్గాల్లో ప్రతిపక్షాలు నిరసనలు తెలియచేస్తుంటాయి. అడ్డుకోవడం దుర్మార్గం. అక్రమ సంబంధాలు, చీకటి ఒప్పందాలు బయట పడుతాయని ప్రతిపక్షాన్ని సభలోకి రాకుండా అడ్డుకుంటున్నారు. సభ ఏకపక్షంగా జరిపే ప్రయత్నం చేస్తున్నారు. ఆదానీతో చీకటి ఒప్పందం బయటపడిందని, మేము ప్రశ్నిస్తామని భయపడుతున్నరు. మమ్మల్ని సభలోకి రాకుండా ఎందుకు ఆపుతున్నావు రేవంత్ రెడ్డి? పార్లమెంట్ లో రాహుల్, ప్రియాంకలు ఆదానీ, మోదీ భాయి భాయి అనే స్లోగన్స్‌తో టీషర్ట్స్ వేసుకున్నరు. మేము ఇక్కడ అదే విధంగా మీ



చీకటి ఒప్పందాన్ని ప్రశ్నిస్తే తప్పేంటి.. నువ్వు తప్పు చేసినవు కాబట్టే

నీకు భయం' అని హరీష్ రావు వ్యాఖ్యానించారు. దీంతో అసెంబ్లీ గేటు-2 వద్ద వారిని పోలీసులు అడ్డుకున్నారు. రేవంత్, అదానీతో కూడిన టీషర్టు ధరించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో అక్కడ కాసేపు ఉద్రిక్తత నెలకొన్నది.

ఈ నేపథ్యంలో పోలీసుల అధికారులను కేటీఆర్ నిలదీశారు. తమను ఎందుకు అడ్డుకుంటున్నారో చెప్పాలన్నారు. రేవంత్ అదానీ భాయి భాయి అంటూ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసన వ్యక్తం చేశారు.

ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీ, తెలంగాణ తల్లి మాది.. కాంగ్రెస్ తల్లి నీది, బతుకమ్మను తీసి చేయి గుర్తు పెట్టిందంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ క్రమంలో కేటీఆర్, హరీశ్ రావు, కవిత, సబితా ఇంద్రారెడ్డితోపాటు పార్టీ ప్రజాప్రతినిధులు అరెస్టు చేసి పోలీసు వ్యానుల్లో అక్కడి నుంచి తరలించారు.

## తెలంగాణ తల్లి విగ్రహంపై
# రచ్చ ఎందుకు..?

**మొదటిపేజీ తరువాయి..**

సాహెబ్ అంబేద్కర్ సచివాల యంలో ఆవిష్కరించుకుంటున్న మన్నారు. తెలంగాణకు స్ఫూర్తి దాయకంగా ఉండాలని తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేసుకుంటున్నామని మంత్రి ప్రభాకర్ తెలిపారు,

వ్యక్తికి, కుటుంబానికి పరిమితం కాదు తెలంగాణ తల్లి అని మంత్రి ప్రభాకర్ వివరించారు,మేము ఎక్కడ మార్చమని పొరపాటు ఉండద్దు .ఇప్పటి వరకు అధికారికంగా విగ్రహం లేదన్నారు,

10 సంవత్సరాల్లో తెలంగాణ తల్లి అధికారికంగా ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు.

విగ్రహాలు ప్రతి జిల్లా కేంద్రాల్లో కలెక్టరేట్ లలో,పోలీస్ కార్యాలయాల్లో, ప్రభుత్వం కార్యాలయాల్లో తెలంగాణ తల్లి విగ్రహాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి తెలిపారు,ప్రతి సంవత్సరం డిసెంబర్ 9 తెలంగాణ తల్లి ఆవిర్భావ దినోత్సవం జరుపుకుందామన్నారు.

తెలంగాణ ఏర్పడడానికి సోనియా గాంధీ అకంఠటిగా దీక్ష ,సోనియా గాంధీ కమిట్మెంట్ ,పక్క రాష్ట్రంలో నష్టం జరుగుతుందని తెలిసినప్పటికీ రాజకీయాలకు అతీతంగా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రాన్ని సోనియా గాంధీ ఇచ్చారని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన వారికి ఈ సభ నుండి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న

రాజకీయంగా తెలంగాణ అంశం పై 10 సంవత్సరాలు చూశాం.

ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయలేదు.గత 10 సంవత్సరాలుగా ఉద్యోగులను ఇబ్బందులు పడ్డారు.

ఉద్యోగ నాయకులను పదవి విరమణ కాగానే వారికి పదవులు ఇస్తే వారు అనుకూలంగా ఉంటారేమో.కానీ ఉద్యోగులు ఇబ్బందులు పడ్డారు.ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయడానికి దామోదర రాజనర్సింహ,శ్రీధర్ బాబు నేను ఒక కమిటీ వేసింది..అందులో ఒక నిర్ణయం తీసుకున్నామని చెప్పారు

లోకలిటీ సమస్య ఉంది.. కేంద్ర ప్రభుత్వం తో చర్చించి సమస్య పరిష్కారం చేస్తమన్నారు,

తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ అందరూ ఆమోదించాలని కోరారు. ఖమ్మం జిల్లా వరదలతో చాలా ప్రాంతాలు మునిగి 10 వేల కోట్ల నష్టం జరిగితే ముష్టి 400 కోట్లు ఇచ్చారు. రాజకీయాలకు అతీతంగా నిధులు తెచ్చుకునే విషయంలో ఉండాలి,

ఉద్యమ ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ తల్లి సేవ చేసుకోవాలని మంత్రి ప్రభాకర్ అన్నారు,

తెలంగాణ తల్లి రాచరికపు పాలన లేకుండా ఒకవైపు అభయ హస్తం మరోవైపు పచ్చని పాడి పంటలు పచ్చదనం అభివృద్ధికి నిదర్శనంగా విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నమన్నారు

కిరీటాలు లేకుండా..గ్రామాల్లో కనిపించే గ్రామ వనితలాగా తెలంగాణ తల్లి విగ్రహం ఉంది

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉండేలా విగ్రహ ఏర్పాటు ఉంటుంది, తెలంగాణ ఆత్మగౌరవం వచ్చినప్పుడు హక్కు గా భావించవద్దన్నారు,

తెలంగాణ లో ఆర్టీసీ వాళ్ళు నై చెలగ బస్ కా పయ్య అని ఆర్టీసీ ఉద్యోగులు.సింగరేణి ఉద్యోగులు సకల జనులు సమ్మె చేశారు.

సింగరేణి బొగ్గు ఉత్పత్తి బంద్ చేస్తే దక్షిణ భారత దేశంలో విద్యుత్ నిలిచిపోయే పరిస్థితి వచ్చింది.

అందరి ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు జరిగిందని మంత్రి ప్రభాకర్ అన్నారు

ప్రభుత్వం రాగానే ఎన్నో హామీలు అమలు చేశామన్నారు,ప్రభుత్వం రాగానే 55 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తం , 2 లక్షల రైతు రుణమాఫీ అమలు చేశామని అలాగే ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ,200 యూనిట్ల ఉచిత విద్యుత్ 500 కి గ్యాస్ ఇలా ఎన్నో పథకాలు అమలు చేశాం ,ఒకటో తారీఖు జీతాలు వస్తున్నాయని మంత్రి ప్రభాకర్ పేర్కొంటూ

సంవత్సరం పూర్తి చేసుకొనున్నం

తెలంగాణ ఉద్యమాల్లో ప్రాణాలు అర్పించినారు,అనేక మంది కళాకారులు నిర్లక్ష్యానికి గురయ్యారు .

మాజీ ముఖ్యమంత్రి గారు ప్రతిపక్ష నాయకుడు కెసిఆర్,కిషన్ రెడ్డలను కలిసి తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కు రావాలని ఆహ్వానించామన్నారు.

తెలంగాణ ప్రయోజనాలకు సంబంధించి తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ,రాజకీయాలు వేరు తెలంగాణ అభివృద్ధి వేరు.ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం

తెలంగాణ బిల్లు పాస్ అయినా వేల డా,, బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ ఏర్పడింది,తెలంగాణ వాస్తవ చరిత్రను మరుగున పెట్టే ప్రయత్నం చేశారు .అసలు సిసలైన తెలంగాణ వాళ్ళకి ప్రాధాన్యత ఉండాలని మార్పులు చేర్పులు జరుగుతున్నాయని చెప్పారు

దీనిపై కూడా విమర్శలు చేస్తే వారి ఆకాంక్షలు తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకి అందరూ సహకరించాలని మంత్రి ప్రభాకర్ కోరారు.

## గోశాల ముసుగులో
# కోడెల అప్పగింత..!

**మొదటిపేజీ తరువాయి..**

దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సిఫారసుతో తెచ్చిన 60 కోడెల్లో ప్రస్తుతం 11 మాత్రమే ఉన్నాయి. మిగిలిన వాటి గురించి ఆరాతీయగా సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. సదరు గోశాల నిర్వాహకుడు వీటి రాజన్న కోడెల గురించి పొంతన లేని సమాధానాలు చెప్పడం అనుమానాలను పెంచుతోంది. గోశాల ముసుగులో గోవులను కబేళాలకు తరలిస్తున్నట్టు అతనిపై ఆరోపణలు వస్తున్నాయి.

గీసుకొండ మండలం మనుగొండకు చెందిన మాదాసి రాంబాబుకు వేములవాడ రాజన్న ఆలయానికి చెందిన 60 కోడెలను ఇచ్చారు. కానీ.. అతను చెప్పిన గోశాలలో ప్రస్తుతం 11 మాత్రమే ఉన్నాయి. మిగతా గోవులను విక్రయించినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఆయన గతేడాది ఫిబ్రవరి 1న తమ కుటుంబ సభ్యుల పేరుతో రాజేశ్వర సొసైటీని రిజిస్ట్రేషన్ చేయించినట్టు తెలుస్తోంది. గీసుకొండ మండలం గట్టుకిందిపల్లెలో డీబీఎం-38 సబ్ కెనాల్ పక్కన నాలుగు నెలల కిందట చిన్నపాక వేశారు. అందులోనే చిన్న గోశాల ఏర్పాటు చేశారు.్ల తర్వాత వేములవాడ ఆలయం నుంచి 60 కోడెలను తీసుకొచ్చారు. అందులో 49 కోడెలను అమ్ముకున్నారని.. విశ్వ హిందూ పరిషత్ బాధ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వరంగల్ జిల్లా గీసుకొండ మండలం అనంతారం గ్రామంలో.. మంద స్వామి, రాంబాబు కలిసి ఐదేళ్ల కిందట హనుమాన్ గోశాలను నిర్వహించారు. పలు ఆలయాల నుంచి గోవులను తీసుకొచ్చి సంరక్షణ పేరిట వీరు కబేళాలకు విక్రయించినట్టు ఆరోపణలు ఉన్నాయి. కబేళాలకు అమ్ముతుండగా తాము అడ్డుకుని పోలీసులకు పట్టిచ్చినట్లు బీజేపీ నేతలు చెబుతున్నారు. ఈ వ్యవహారం బయటకు రావడంతో.. హనుమాన్ గోశాలను మూసివేశారు. మళ్లీ కొత్తగా గట్టుకిందిపల్లెలో గోశాల ఏర్పాటు చేసి.. దీని ద్వారా దందా కొనసాగిస్తున్నారని తెలుస్తోంది. తాను వేములవాడ నుంచి 60 కోడెలను తీసుకొచ్చింది వాస్తవమేనని గోశాల నిర్వాహకుడు రాంబాబు చెబుతున్నారు. కానీ.. ప్రస్తుతం తన వద్ద 11 ఉన్నాయని అంటున్నారు. తాను తీసుకొచ్చిన వాటిల్లో 26 కోడెలను తిరిగి వేములవాడలోని గోశాలలో అప్పగించానని చెబుతున్నారు. మిగతా వాటిల్లో కొన్ని చనిపోగా.. మరికొన్ని తీసుకొస్తుండగానే పారిపోయినట్లు వింత సమాధానాలు చెప్పారు.ఈ వ్యవహారం వివాదాస్పదంగా మారడంతో.. పోలీసులు దృష్టి సారించారు. 49 కోడెలను అమ్మేసినట్లు పోలీసుల విచారణలో తేలినట్లు తెలిసింది. దీనిపై విచారణ చేస్తున్నామని, రాంబాబు ఒక్కరికే 60 కోడెలను ఎలా ఇచ్చారనే విషయమై వేములవాడ ఈవోకు లెటర్ రాశామని పోలీసులు చెబుతున్నారు. ఈవో నుంచి రిప్లై వచ్చాక.. దాన్నిబట్టి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అయితే.. ఈ వ్యవహారంలో మంత్రి సురేఖ సిఫారసు లెటర్ కీలకంగా మారింది. మంత్రి రాంబాబుకు లెటర్ ఎందుకు ఇచ్చారనే చర్చ జరుగుతోంది.

# సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**హైదరాబాద్,డిసెంబర్9(వెలుతురు న్యూస్):**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాయంత్రం హైదరాబాదులో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. సచివాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 20 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. వేదమంత్రాల సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ గేయ రచయిత అందెశ్రీని సీఎం సన్మానించారు. గుండుపూసలు, హారం, ముక్కుపుడక, ఆకుపచ్చ చీర, కడియాలు, మెట్టెలతో పాటు చాకలి ఐలమ్మ, సమ్మక్క-సారక్క పోరాట స్ఫూర్తితో తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించారు. వరి, జొన్న, సజ్జలు, మొక్కజొన్న కంకులు తెలంగాణ తల్లి చేతిలో పొందుపరిచారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. సచివాలయం, ట్యాంక్ బండ్ పరిసరాలు జనసముద్రంగా మారాయి. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ రోజు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే రోజు అని అన్నారు. సోనియా జన్మదినం రోజే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ప్రకటన వచ్చిందని గుర్తు చేశారు. ఇందిరమ్మ రాజ్యం తీసుకొచ్చేందుకు అంతా కలిసి పోరాడామని అన్నారు. కాంగ్రెస్ వచ్చాక తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ లభించిందన్నారు. డిసెంబర్ 9 తెలంగాణ ప్రజలకు ఇష్టమైన రోజని, కృష్ణా, గోదావరి నదులు హైదరాబాద్‌లో ప్రవహించినట్లు ఉందన్నారు. ఈరోజు తెలంగాణ తల్లిని ప్రతిష్ఠించుకోవడం మన అదృష్టమని, తెలంగాణ వారికి ఎన్నో అవమానాలు ఎదురయ్యాయని అన్నారు. గతంలో ఒక పార్టీ కేవలం తమ కుటుంబం కోసమే ఆలోచించిందన్నారు. గతంలో ఒక పార్టీ కేవలం తమ కుటుంబం కోసమే ఆలోచించిందని, మా పార్టీ మాత్రం ప్రజల కోసం ఆలోచిస్తుందన్నారు. యావత్ తెలంగాణ మొత్తం పండగ చేసుకునే పర్వదినం డిసెంబర్ 9గా అభివర్ణించారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలు చేపట్టి మొదటి ఏడాదిని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసుకుందని, తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయంలో ఏర్పాటు చేసుకోవడం మనందరికీ గర్వకారణమన్నారు. ఉమ్మడి రాష్ట్రం సమయంలో తెలంగాణ సంస్కృతిని అవహేళన చేశారని, నేడు మన సంస్కృతి సాంప్రదాయాలు చాటి చెప్పేలా తెలంగాణ తల్లిని ఏర్పాటు చేసుకున్నామన్నారు. గత పాలకులు కుటుంబం గురించి ఆలోచించారే కానీ యావత్ తెలంగాణ గర్వించేలా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించాలన్న ఆలోచనకు నోచుకోలేదంటూ బీఆర్ఎస్ లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. తాను తెలంగాణ తల్లిని చూసిన సమయంలో తన తల్లిని చూసిన భావన కలిగిందని, అదే భావన యావత్ తెలంగాణ కలిగే విధంగా తెలంగాణ తల్లిని రూపొందించినట్లు తెలిపారు. తెలంగాణ అంటేనే కవులు, కళాకారులకు పుట్టినిల్లని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తాము 'టీఎస్'ను 'టీజీ'గా మార్చామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఉద్యమం ఉవ్వెత్తున ఉన్న రోజుల్లో అందరూ 'టీజీ' అని రాసుకున్నారని గుర్తు



చేశారు. కానీ గత ప్రభుత్వం 'టీఎస్' అని తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసిందన్నారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ప్రతిచోట 'జయ జయహే తెలంగాణ' వినిపించేదని, కానీ రాష్ట్రం వచ్చాక ఆ గేయానికి గౌరవం దక్కలేదని విమర్శించారు. అందుకే తాము ఈ గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించామన్నారు. తెలంగాణ పదేళ్ల పాటు వివక్షకు గురైందన్నారు. ఎందరో కవులు, కళాకారులు ఉద్యమానికి ఊపిరిలూదారని, వారిని గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని తాము సంక్షేమం వైపు నడిపిస్తున్నామన్నారు.

తెలంగాణ రాష్ట్ర సాధన సమయంలో ఎందరో కవులు, కళాకారులు, రచయితలు వారి పాటలతో యావత్ తెలంగాణ యువతను చైతన్యపరిచి ఉద్యమం వైపు సాగించడంతోనే తెలంగాణ సాధ్యమైందని సీఎం అన్నారు. తెలంగాణ కోసం గొప్ప కవులు, కళాకారులు కృషి చేశారని, వారిని సన్మానించుకోవడం సత్కరించుకోవడం మన బాధ్యతగా సీఎం పేర్కొన్నారు.వారిలో గూడా అంజయ్య, గద్దరన్న, బండి యాదగిరి, గోరటి వెంకన్న, సుద్దాల అశోక్ తేజ, పాశం యాదగిరి, యాదగిరి రావులకు ఫ్యూచర్స్ సిటీలో 300 గజాల స్థలము, ప్రభుత్వం నుండి కోటి రూపాయల ఆర్థిక సాయం, తామర పత్రాన్ని కూడా అందజేస్తున్నట్లు సీఎం బహిరంగ సభ సాక్షిగా ప్రకటించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క్ మాట్లాడుతూ.. పదేళ్లలో బీఆర్ఎస్ అప్పులకుప్పగా మార్చిందని దుయ్యబట్టారు. ఇందిరమ్మ రాజ్యం తీసుకొచ్చేందుకు అంతా కలిసి పోరాడామని, కాంగ్రెస్ వచ్చిన తర్వాతే రాష్ట్ర ప్రజలకు ఎంతగానో స్వేచ్ఛ లభించిందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్ అందించామని, అలాగే రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిన ఘటన కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు.



బీఆర్ఎస్ చేసిన అప్పులకు రూ.64 వేలకోట్ల వడ్డీ చెల్లించామని, ఇకపై ప్రతిఏటా డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు భట్టి తెలిపారు. ఇప్పటివరకు ఎవరూ తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టలేదని, తొలిసారి తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేశామన్నారు. అనంతరం ప్రజాపాలన విజయోత్సవాల ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన డ్రోన్ షో ప్రజలను ఆకట్టుకుంది. ఈ డ్రోన్ షో ద్వారా ప్రభుత్వం ఏడాది కాలంలో ప్రవేశపెట్టిన పథకాలు ప్రతిబింబించేలా ఏర్పాటు చేయడం విశేషం. ప్రజా పాలన ముగింపు ఉత్సవాల సందర్భంగా ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాలన్నీ జనసంద్రంగా మారాయి. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు గట్టి భద్రతా చర్యలు చేపట్టారు.

# తెలుగు సబ్జెక్ట్ తప్పనిసరేం కాదు..!

**మొదటిపేజీ తరువాయి..**

ఒక సబ్జెక్టుగా చదవడంపై మినహాయింపునిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ రాష్ట్రంలో 2018-19 విద్యా సంవత్సరం నుంచి పదో తరగతి వరకు పాఠశాల విద్యార్థులు తెలుగును తప్పనిసరి సబ్జెక్టుగా చేస్తూ చట్టం చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ చట్టం సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ ఇతర బోర్డుల్లో 1 నుంచి 8వ తరగతి వరకు మాత్రమే అమలు చేస్తున్నారు. 9, 10 తరగతుల విద్యార్థులు చదవడం లేదు. కేవలం ఐదు సబ్జెక్టులే చదువుతున్నారు. భాషా సబ్జెక్టుల్లో ఆంగ్లం, హిందీ మాత్రమే వీరంతా అభ్యసిస్తున్నారు. ఇతర బోర్డుల్లో తెలుగు మాతృభాష కానివారు కూడా అధిక సంఖ్యలో ఉండటమే ఇందుకు కారణం. దీంతో ఆ సబ్జెక్టులో తప్పనిసరిగా పాస్ కావాలంటే ఇబ్బందులు వస్తాయని భావించిన విద్యాశాఖ 2024-25, 2025-26 విద్యా సంవత్సరాలకు అమలును మినహాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం స్వల్ప మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (క్లాట్) 2025 ఫలితాలు విడుదలైన సంగతి తెలిసిందే. పరీక్ష రాసిన అభ్యర్థులు అప్లికేషన్ లేదా అడ్మిట్ కార్డు నంబర్, పుట్టిన తేదీ వివరాలను నమోదు చేసి స్కోరు కార్డు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దేశ వ్యాప్తంగా 141 పరీక్ష కేంద్రాల్లో డిసెంబర్ 1వ తేదీన క్లాట్ పరీక్ష జరిగిన సంగతి తెలిసిందే. కౌన్సెలింగ్ ప్రక్రియకు సంబంధించిన వివరాలు డిసెంబర్ 9న అందుబాటులో రానున్నాయి. ఇందులో వచ్చిన ర్యాంకు ఆధారంగా నేషనల్ లా స్కూల్స్, యూనివర్సిటీల్లో యూజీ, పీజీ డిగ్రీ ప్రోగ్రాలలో (ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం) ప్రవేశాలు కల్పిస్తున్నాయి. దేశవ్యాప్తంగా 24 ప్రధాన లా యూనివర్సిటీలు ఇందులో పాల్గొంటున్నాయి. కాగా ఆలిండియా స్థాయిలో ఏటా కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (క్లాట్)ను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. దీనిలో మెరుగైన ర్యాంకులు సాధించిన విద్యార్థులు ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం కోర్సులు ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థల్లో చదివేందుకు అవకాశం ఉంటుంది.

# సిఎం రేవంత్ రెడ్డి జైపూర్ పర్యటన

- ఈనెల 11,12,13 తేదీల్లో సిఎం పర్యటన
- ఈ పర్యటన సిఎం వ్యక్తిగతం
- సమావేశాలు వాయిదా పడటం దేనికి సంకేతం అని ప్రశ్నించిన పలువురు నాయకులు



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 9:**
రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తన వ్యక్తిగత పర్యటన నిమిత్తం ఈనెల 11,12,13 తేదీల్లో రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్ కు బయలుదేరనున్నారు. అయితే ఆయన పర్యటన నేపథ్యంలో నే సమావేశాలు వాయిదా పడ్డాయ అనే ప్రచారం జరుగుతోంది, అయితే వాయిదా పడిన సమావేశాలను బిజినెస్ అడి కమిటీ సమావేశం లో చర్చించి మళ్లీ సమావేశాలను ఎప్పడు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించనుంది. కాగా తెలంగాణ రాష్ట్ర శాసన సభ , శాసనమండలి సమావేశాలు సోమ వారం ప్రారంభం అయ్యాయి,అదే సమయంలో ఈనెల 16 వరకు అసెంబ్లీ సమావేశాలను వాయిదా పడిన విషయం విధితమే

# హిమాయత్ నగర్‌లో ఘనంగా సోనియమ్మ జన్మదిన వేడుకలు

**వెలుతురు, హిమాయత్ నగర్, డిసెంబర్ 9:**
హిమాయత్ నగర్ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత సోనియా గాంధీ 78వ జన్మదినం సందర్భంగా మేల్కోటి పార్క్ విట్టల్ వాడి దగ్గర కేక్ కటింగ్ చేసి సఫాయి కార్మికులకు చీరలు పంపిణీ చేసిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సోనియా గాంధీ నిస్వార్ధంగా ఆలోచించి తెలంగాణ ప్రజల యొక్క పోరాటాన్ని గ్రహించి తెలంగాణ యొక్క ప్రజల ఆకాంక్షను గుర్తిస్తూ తెలంగాణని ఇవ్వడం జరిగిందని తెలిపారు,ఆవిడ ఇచ్చిన తెలంగాణను రేవంత్ రెడ్డి ప్రజా పాలన



ప్రజలే ఆలోచన ప్రజలే అక్క అభివృద్ధి తెలంగాణను అభివృద్ధి దిశలో నడిపించడానికి మన యువ నాయకుడు మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఒక సంవత్సరం తన పాలనలోని కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్య ప్రజల ప్రభుత్వమని సోనయమ్మ ఇచ్చిన తెలంగాణను అభివృద్ధి ఫలితాలను సామాన్యుడికి చేరవేసేలాగా కృషి చేస్తున్నారని మహాలక్ష్మి రామన్ గౌడ్ తెలిపారు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్స్ జి రామగుడు,జక్కీ, ఉమామహేశ్వర్, హుస్సేన్, మహేష్ కుమార్, సందీప్, దివ్య జస్వాల్, శారద, ప్రియ రాజ్, సంజీవరెడ్డి, పూర్ణచందర్, హితేష్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బతుకమ్మ ఉంటే బాగుండేది

**సీఎం రేవంత్ కీలక నిర్ణయాలు**

**విగ్రహం మార్పులు చేసేటప్పుడు అందరి ఒపీనియన్స్ తీసుకోవాల్సింది**

**బీజేఎల్పీ ఉప నేత పాయల్ శంకర్**

**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 09:** తెలంగాణ తల్లి తలపై బతుకమ్మ ఉంటే బాగుండేదని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక



సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలిపారు. అసెంబ్లీలో పాయల్ మాట్లాడుతూ తెలంగాణ తల్లి రూపంలో బతుకమ్మ ఉండాల్సిన అవసరం ఉంది. భవిష్యత్ లో ఇలాంటి పెద్ద నిర్ణయాలు మార్పులు చేసేటప్పుడు అందరి అభిప్రాయాలు తీసుకుంటే బాగుండేది. రాష్ట్రంలో 317 జీవో పై ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకోవాలి. గత ప్రభుత్వంలో చిన్నాభిన్నమైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసే విధంగా చర్యలు తీసుకోవాలి అని కోరారు.

# సంచార వైద్య ద్విచక్ర వాహనాలను ప్రారంభించిన కలెక్టర్:నారాయణరెడ్డి

**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, డిసెంబర్ 9:**
రంగారెడ్డి జిల్లాలోని ప్రతి పల్లె, పట్టణం లో ఉన్న జన సంచార ప్రాంతాలకు వెళ్లే పిల్లలు, గర్భిణులు స్త్రీ లకు నూరు శాతం వైద్య పరీక్షలు చేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్




నారాయణ రెడ్డి సూచించారు, సంచార టీకా ద్వి చక్రా వాహనాలను కలెక్టరేటులో కలెక్టర్ నారాయణ రెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి గ్రామంలో ప్రతి రోజు వైద్య సేవలు అందిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని సూచించారు,ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా ఉప డీ ఎం హెచ్ ఓ రాకేష్, జిల్లా ఎమ్యు నైజేషన్ అధికారి షీభా హయత్,డీపీఓ అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పంచాయతీ పురస్కార విజేతలకు డిసెంబర్ 11న న్యూఢిల్లీలో రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము సత్కారం

**హైదరాబాద్ వెలుతురు, డిసెంబర్ 09:**
ప్రతిష్టాత్మక జాతీయ పంచాయతీ అవార్డులను 2022-2023 సంవత్సరానికి అందుకోబోయేవారి వివరాలను పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. అట్టడుగుస్థాయిలో అన్ని వర్గాలవారికీ అందే, దీర్ఘకాలంపాటు నిలిచి ఉండే అభివృద్ధి ప్రక్రియకు ఊతాన్నిచ్చే దిశలో దేశంలోని పంచాయతీ రాజ్ సంస్థలు చేస్తున్న మార్గదర్శక కృషిని, ప్రావీణ్యాన్ని గుర్తించేందుకు ఈ పురస్కారాలు తోడ్పడుతాయి. ఈ నెల 11న న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించే జాతీయ పంచాయతీ పురస్కారాల ప్రదాన కార్యక్రమంలో రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము పాల్గొని అవార్డు విజేతలకు, స్వీకర్తలకు పురస్కారాలను అందజేయనున్నారు.

అట్టడుగు స్థాయిలో పాలన, సమాజ అభివృద్ధి రంగాల్లో విస్తృత శ్రేణిలో విజయాలను సాధించినవారిని వివిధ కేటగిరీల్లో మొత్తం 45 మందిని ఈ సంవత్సరం పురస్కార విజేతలుగా ఎంపిక చేశారు. ఈ కేటగిరీల్లో దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారం, నానాజీ దేశ్‌ముఖ్ సర్వోత్తమ్ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారం, గ్రామ్ ఊర్జా స్వరాజ్ విశేష్ పంచాయతీ పురస్కారం, కర్బన్ న్యూట్రల్ విశేష్ పంచాయత్ పురస్కారంలతోపాటు పంచాయత్ క్షమతా నిర్మాణ్ సర్వోత్తమ్ సంస్థాన్ పురస్కార్‌లు ఉన్నాయి. ఈ పురస్కారాలు పేదరికాన్ని తగ్గించడం, ఆరోగ్య సంరక్షణ, బాలల సంక్షేమం, నీరు తగినంత స్థాయిలో లభ్యమయ్యేటట్టు జాగ్రత్తచర్యలు తీసుకోవడం, పారిశుధ్య నిర్వహణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సామాజిక న్యాయం, మహిళలకు సాధికారిత కల్పన, వాతావరణ స్థిరత్వాన్ని పరిరక్షించడం వంటి కీలక రంగాలలో



సాధించిన విజయాలను గుర్తిస్తాయి.

ఈ సంవత్సరం పోటీలో 1.94 లక్షల గ్రామ పంచాయతీలు పాల్గొన్నాయి. అవార్డులను గెలుచుకొన్న 42 పంచాయతీలలో 42 శాతం పంచాయతీలకు మహిళలే నాయకత్వం వహిస్తున్నారు. ఎంపికకు సునిశిత ప్రక్రియను అనుసరించారు. బ్లాకు స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఏర్పాటుచేసిన 5 వివిధ కమిటీలు కొన్ని ప్రధాన రంగాలలో లోకలైజేషన్ ఆఫ్ సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ (ఎల్ఎస్‌డీజీ)కి అనుగుణంగా పంచాయతీలు కనబరచిన పనితీరును క్షుణ్ణంగా మదింపు చేశారు. పంచాయతీ రాజ్ సంస్థలలో (పీఆర్ఐస్), గ్రామీణ స్థానిక సంస్థలలో (ఆర్ఎల్‌బీ) పోటీ తత్వాన్ని ప్రోత్సహించడంతోపాటు పారదర్శకత్వాన్ని పెంచడానికి పంచాయతీ రాజ్ శాఖ కనబరుస్తున్న అచంచల నిబద్ధతను ఈ ప్రక్రియ ప్రముఖంగా చాటిచెబుతోంది.

అవార్డుల ప్రకటన ఘట్టం పూర్తికావడంతో, పంచాయతీ రాజ్ సంస్థల అభినందనీయ విజయాలను ఒక ఉత్సవంగా నిర్వహించడానికి రంగాన్ని సిద్ధం చేశారు. గ్రామీణ సమాజాలు చైతన్యంతోపాటు ఎలాంటి ప్రతికూల పరిస్థితులకైనా ఎదురొడ్డి నిలవగలిగేటట్లుగా వాటిని తీర్చిదిద్దడంలో పంచాయతీలు పోషించవలసిన పరివర్తనాత్మక పాత్రను ఈ పురస్కారాల ప్రకటన బలపరుస్తున్నది. ఈ పురస్కారాలను ఆయా సంస్థలు అమలుచేసిన అసాధారణ కార్యనిర్వహణకు ఒక గుర్తింపుగా ప్రదానం చేయడంతో పాటు, ఈ అత్యుత్తమ పద్ధతులను అనుసరించేటట్లుగా ఇతర పంచాయతీలకు ప్రేరణను అందించాలనే ఉద్దేశంతో కూడా ఇస్తున్నారు.

# చరిత్ర ఉన్నంతవరకు తెలంగాణ తల్లి ప్రజల హృదయాల్లో ఉంటుంది

**మొదటిపేజీతరువాయి..**
కంజాత వల్లి.. అన్న మహాకవి దాశరథి మాటలు నిత్య సత్యాలు తెలంగాణ జాతికి నిరంతర స్ఫూర్తి వ్యాఖ్యలు. ఈ భూ ప్రపంచంలోని ఏ జాతికైనా గుర్తింపు గౌరవం ఆ జాతి అస్తిత్వమే. అస్తిత్వానికి మూలం సంస్కృతి. ఆ సంస్కృతికి ప్రతిరూపమే తల్లి.

స్వరాష్ట్ర సుదీర్ఘ పోరాట ప్రస్థానంలో సకల జనులను, సబ్బండ వర్గాలను ఐక్యం చేసి నడిపించిన శక్తి స్వరూపిణి తెలంగాణ తల్లి. నాలుగు కోట్ల ప్రజల ఆలోచనను, ఆచరణను కార్యాచరణలన్నింటినీ ఒక చోటకు చేర్చి తెలంగాణ జాతి భావనకు జీవం పోసిన మాతృమూర్తి తెలంగాణ తల్లి. మనల్ని నిరంతరం చైతన్య పరిచే లక్ష్యసాధన వైపు నడిపించిన గొప్ప స్ఫూర్తి తెలంగాణ తల్లి అని ముఖ్య మంత్రి పేర్కొన్నారు,

అలాంటి తెలంగాణ తల్లి స్వరూపంపై పలు రూపాలు ఇప్పటికే జనబాహుళ్యంలో ఉన్నాయి. వాటిలో దేనికి ఇప్పటివరకు అధికారిక గుర్తింపు లేదు. అధికారికంగా మనం గౌరవించుకోలేదు. తెలంగాణ నేల స్వేచ్ఛ కోసం పిడికిళ్లు బిగించిన ఉత్తేజపు జ్వాల సకల జనులు ఒక్కటై గర్జించిన ఉద్వేగపు మాల అటువంటి అనేక ప్రజా పోరాటాలకు ఊపిరి పోసిన మాతృమూర్తిని గౌరవించుకునే లక్ష్యంతో నేడు ప్రజా ప్రభుత్వం తెలంగాణ తల్లిని రూపకల్పన చేసి రాష్ట్ర సచివాలయ ప్రాంగణంలో ఆవిష్కరణ చేసే ఉత్సవానికి శ్రీకారం చుట్టిందని సిఎం తెలిపారు,తెలంగాణ తల్లి అంటే ఒక భావన మాత్రమే కాదు. 4 కోట్ల బిడ్డల భావోద్వేగం. ఆ భావోద్వేగానికి నిండైన రూపం మన తెలంగాణ తల్లి. ప్రజల మనోఫలకాలపై నిలిచిన తెలంగాణ తల్లి రూపాన్ని నేడు సచివాలయం సాక్షిగా ఆవిష్కరించేందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధమైందని ఈ పవిత్ర శాసనసభ సాక్షిగా అందరికీ తెలియజేయడానికి సంతోషిస్తున్నానన్నారు,తెలంగాణ తల్లి రూపకల్పనలో మన సంప్రదాయాలు, సంస్కృతులు చారిత్రక నేపథ్యాలను పరిగణలోకి తీసుకొని ఒక నిండైన రూపాన్ని తీర్చిదిద్దడం జరిగిందని సిఎం తెలిపారు,మన సంస్కృతికి అద్దం పడుతూ ప్రశాంత వదనంతో సంప్రదాయ కట్టుబొట్టుతో మెడకు కంటె.. గుండు పూసల ఆహారంతో, చెవులకు బుట్ట కమ్మలతో, ముక్కు పుడకతో, బంగారు అంచు కలిగిన ఆకుపచ్చ చీరలో, చేతికి గాజులు, కాళ్లకు కడియాలు మెట్టలతో, చాకలి ఐలమ్మ, సమ్మక్క సారలమ్మ పోరాట స్ఫూర్తితో ఎంతో హుందాతో కూడిన ఆహార్యంతో మన తెలంగాణ తల్లి రూపొందించబడినదని ముఖ్య మంత్రి పేర్కొన్నారు,కుడి చేతితో జాతికి అభయాన్నిస్తూ ఎడమ చేతిలో తెలంగాణ మాగాణంలో పండే సంప్రదాయ పంటలైన వరి జొన్నలు, సజ్జలు, మొక్కజొన్న పంటలతో మన సంస్కృతి, సంప్రదాయానికి నిలువెత్తు రూపంగా తీర్చిదిద్దడం జరిగిందనీ సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు,తెలంగాణ తల్లి నిలుచున్న పీఠం మన చరిత్రకు దర్పణంగా రూపొందించాం. తెలంగాణ చిరునామానే ఉద్యమాలు పోరాటాలు, అమరుల ఆత్మ బలిదానాలు, దానికి సంకేతంగా పీఠంలో బిగించిన పిడికిళ్లను పొందుపరచడం జరిగిందని చెప్పారు,పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచంలోనే సమున్నతంగా నిలబెట్టాలన్న లక్ష్యాన్ని గుర్తు చేస్తూ చేతులన్నీ కలిపి పీఠాన్ని మోస్తున్న తీరు తెలంగాణ పునర్నిర్మాణ రీతిని తెలియజేస్తున్నాయని చెప్పారు,

తెలంగాణ తల్లి రూపకల్పనలో ఉపయోగించిన వర్ణాలకు కూడా ప్రత్యేకత ఉంది. గొప్ప తాత్వికత ఉంది. పీఠంలో, నీలి వర్ణం గోదావరి, కృష్ణమ్మలు తల్లీ నిన్ను తడపంగా... అన్న అందెశ్రీ గీతంలోని తెలంగాణ జలదృశ్యానికి ప్రతీకగా నిలుస్తుందని సీఎం పేర్కొన్నారు,అలాగే ఆకుపచ్చ వర్ణం పచ్చని మా నేలలో పసిడి సిరులు పండంగా.. అన్న తెలంగాణ సస్యశ్యామల వ్యవసాయ కీర్తికి సంకేతంగా కనిపిస్తుంది. ఎరుపు వర్ణం మార్పుకు ప్రగతికి చైతన్యానికి ప్రతీక. బంగారు వర్ణం శుభానికి ఐశ్వర్యానికి సమృద్ధికి నిదర్శనంగా నిలబడుతుంది" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు.

ప్రకటనను ముగిస్తూ...

"నాలుగు కోట్ల ప్రజలు ఏం కోరుకుంటున్నారో వాళ్ళ ఆలోచన ఏందో ఆ ఆలోచనలకు ప్రతిరూపమే ఈనాటి ప్రజా ప్రభుత్వం అందుకే ఈరోజు ఈ రాష్ట్రాన్ని పరిపాలించే సచివాలయం. సచివాలయం పరిపాలనకు గుండెకాయ. ఆ గుండెకాయ గుండెల్లోనే తెలంగాణ తల్లిని ఉంచాలి, ప్రతిష్ఠించాలి అని ప్రభుత్వం భావించి. ఈరోజు సాయంత్రం 06:05 నిమిషాలకు తెలంగాణ మాతృమూర్తిని తెలంగాణ తల్లిని మనం ఆవిష్కరించుకోబోతున్నాం" అనిముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్నారు,.

# విజయోత్సవాల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం

## - కాసం వెంకటేశ్వర్లు

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 9:**
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తోందని. ఏమీ చేశారని విజయోత్సవాలను చేస్తున్నారని కాసం వెంకటేశ్వర్లు విమర్శించారు.

బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు మాట్లడారు,రాష్ట్రంలో కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దుర్వినయోగం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన విజయోత్సవాలు జరుపుకుంటోంది.లేజర్ షోలు.. డ్రోన్ షోలు.. ఎయిర్ షోలు.. మ్యూజికల్ నైట్స్ ప్రోగ్రామ్ లు నిర్వహించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నదన్నారు,ప్రజలకు ఏ ఒరగబెట్టారనేది చెప్పకుండా.. ఇష్టానుసారంగా, వారికి తోచిన విధంగాఉత్సవాలుజరుపుకుంటున్నారని మండిపడ్డారు.

మసిపూసి మారడేకాయ చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదన్నారు,

ఖాళీ కుండనే లొల్లి ఎక్కువ చేస్తది. కాంగ్రెస్ పార్టీ తీరూ అంతే. కాంగ్రెస్ ప్రభుత్వం.. తెలంగాణ కీర్తిని దిగజార్చేలా తెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని మార్చి వక్రభాష్యాన్ని చెబుతోందని అన్నారు,

తల్లిని, దేవతను వేర్వేరుగా చూపించే ప్రయత్నం చేస్తున్నది.

తెలంగాణ తల్లి రూపాన్ని రూపొందించేటప్పుడు ప్రతిపక్ష నాయకులు, మేధావులు, వివిధ సంఘాలు, సామాజిక సంస్థలతో చర్చించే ప్రయత్నం కూడా చేయలేదని చెప్పారు,

తెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని మార్చి వక్రభాష్యాన్ని చెప్పడాన్ని బిజెపి వ్యతిరేకిస్తున్నదని కాసం విమర్శించారు,విగ్రహంలో బతుకమ్మను తీసేసి అభయహస్తం మాదిరి చేతిగుర్తును పెట్టుకోవడంపై ప్రజల నుంచి ఆగ్రహం వ్యక్తమవుతోందని వెంకటేశ్వర్లు విమర్శించారు,కాంగ్రెస్ పార్టీ పోయి.. ఇతర పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు రాహుల్ గాంధీ, రాజీవ్ గాంధీ, ఇందిరాగాంధీ పేర్లతో కూడిన ఎయిర్ పోర్టులను పేరు మారిస్తే ఊరుకుంటారా..? అని ప్రశ్నించారు,

సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా తెలంగాణ తల్లి



విగ్రహ ఆవిష్కరణ చేస్తున్నమంటున్నరు.

సోనియా గాంధీ జన్మదినానికి తెలంగాణ తల్లికి ఏం సంబంధం..? ఏమిటి అని ప్రశ్నించారు,వందలాది మంది విద్యార్థులతో పాటు అనేకమంది బలిదానాలకు సోనియా గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీయే కారణం.నాడు రేవంత్.. సోనియాగాంధీని బలిదేవత అని తిట్టారు.. ఈరోజు సీఎం పదవి ఇచ్చిందనే కారణంతో సోనియా గాంధీని దేవత అంటూ మాట్లాడుతున్నడు అని ఎద్దేవా చేశారు,రేవంత్ రెడ్డి.. ప్రతి పక్షంలో ఉన్నపుడు ఒకలా.. అధికారంలోకి వచ్చాక మరోలా మాట్లాడటం పట్ల తెలంగాణ సమాజం అసహ్యంచుకుంటోంది.

రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తీరును తెలంగాణ ప్రజలు ఛీత్కరించుకుంటున్నరు. కాంగ్రెస్ ప్రభుత్వం అప్పుల్లో కూరుకు పోయిన తెలంగాణను మరింత అప్పుల్లో ముంచుతోంది.

కాంగ్రెస్ ప్రభుత్వ సంవత్సర కాలం పాలనలో.. రాష్ట్ర ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడేలా చేసిన పయత్నాలేమీ లేవు. ఉత్పత్తిని పెంచే ప్రణాళికలేమీ చేయలేదు.ఇబ్బడిముబ్బడిగా ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నది.కేంద్ర ప్రభుత్వం లక్షన్నర కోట్లు ఇస్తే బిజెపి నాయకులకు సన్మానం చేస్తానని రేవంత్ రెడ్డి అంటున్నడు.

ఎన్నికలకు ముందు బిజెపితో చర్చించే కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రజలకు హామీలు ఇచ్చిన్రా..?

అనేక అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. ప్రజలకు ఏం చేయకుండానే, ప్రజాధనం దుర్వినియోగం చేస్తూ గగ్గోలు పెడుతోందన్నారు,పాత ప్రాజెక్టులనే ప్రారంభిస్తూ.. ప్రాజెక్టులు నిర్మించామని గొప్పలు చెప్పుకోవడం కాదు..!! అని అధికార వ్యామోహంతో ప్రజాసొమ్ముతో పెద్దపెద్ద హోర్డింగులతో, అడ్వర్టైజ్ మెంట్లతో ఇష్టానుసారంగా పబ్లిసిటీ చేసుకోవడం కాదు.. పాలనపై దృష్టిపెట్టి ప్రజల మనసు గెలుచుకోవాలని ఆయన సూచించారు,ప్రజాపాలన అంటే ప్రజలకు మంచి చేయడం.. ఆడంబరాలతో పబ్లిసిటీ చేసుకోవడం కాదన్నారు,తెలంగాణ ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేదు.. అందుకే హామీలు అమలు చేయలేకపోయమని స్వయాన మంత్రి శ్రీధర్ బాబే నిజాయితీగా ఒప్పుకున్నరని చెప్పారు,

ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి ప్రజాక్షేత్రంలో క్షమాపణ చెప్పాలని వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.

# ఆర్ఎంపిలు ఫస్ట్ ఎయిడ్ సేవలు మాత్రమే అందించాలి

**మెడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.టి. రఘునాథ్ స్వామి**



**మెడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వెలుతురు డిసెంబర్ 09:**
మెడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.టి. రఘునాథ్ స్వామి గారు మొదటి అంతస్తు, సిద్దార్థ వేదిక, DM&HO కార్యాలయం, ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కాంప్లెక్స్, మెడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రామీణ వైద్య ప్రాక్టిషనర్ల (ఆర్ ఏం పి) తో సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా, డా.టి. రఘునాథ్ స్వామి గారు మాట్లాడుతూ ఆర్ ఏం పిలు కేవలం ఫస్ట్ ఎయిడ్ సెంటర్ సేవలు మాత్రమే అందించాల్సిందిగా, యాంటీబయాటిక్ ఇంజెక్షన్లు, స్టెరాయిడ్లు మరియు నొప్పి నివారణ మందులు వంటివి ఇచ్చే అనుమతి లేదని స్పష్టం చేశారు. అలాగే, ఆర్ ఏం పిలు "డాక్టర్" ఉపసర్గను ఉపయోగించరాదు మరియు తమ క్లినిక్స్‌ను "ఫస్ట్ ఎయిడ్ క్లినిక్స్" అనే బోర్డులతో అమర్చాలని ఆదేశాలుఇచ్చారు.

డా. రఘునాథ్ స్వామి గారు నిబంధనలు ఉల్లంఘించిన ఆర్ ఏం పిల/నకిలీ వైద్యులుపై క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం మరియు పిసిపి ఎండిటి చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటారు అని హెచ్చరించారు. అంతేకాక, జాతీయ వైద్య కమిషన్ (ఎంఎంసీ) మరియు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ (టిజిఎంసి) నిర్వహించే తనిఖీల్లో పూర్తి సహకారం అందించాలని ఆదేశించారు. గైడెన్స్ పాటించకపోతే క్లినిక్స్ మూసివేత చర్యలు తీసుకోవడం జరుగు తుంది అని , ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతుంటే మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా



ఆరోగ్య వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఉపేక్షించబోదని మరియు అర్.ఎం.పిలపై అవసరం అయితే చట్ట రీత్యా కేసు నమోదు చేసి కఠినాతి కఠినంగా శిక్ష పడేలా చూస్తామని హెచ్చరించారు.

# సంపాదకీయం

## ఎంత మందిని కనాలో కూడా మీరే నిర్ణయిస్తారా?

ఏ దేశ చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం? నరజాతి చరిత్ర సమస్తం పరపీడన పరాయణ త్వం? నరజాతి చరిత్ర సమస్తం రణరక్త ప్రవాహసిక్తం' అన్నారు మహాకవి శ్రీశ్రీ. రక్తం ఏరులైపారు తున్నా, బాంబులకు శరీరాలు శకలాలుగా మారుతున్నా? ఆగని హక్కుల పోరాటం. కొండలు గుట్ట ల్లోని విలువైన ఖనిజాల కోసం హక్కుల హననం ఒకవైపు, మతం పేరుతో మైనార్టీల హక్కులపై నిరంతర దాడి మరోవైపు? యధేచ్ఛగా సాగిపోతోంది. గాజా నుంచి మణిపూర్ వరకూ సాగుతోన్న మారణహోమం మనకిదే గుర్తు చేస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా నేడు మానవ హక్కులపై దాడి జరుగుతోంది. జాతి, వర్ణ, లింగ, కుల, మత, రాజకీయ వివక్షలకు గురవుతూనే వున్నారు. యుద్ధం జరుగుతున్న ప్రతిచోటా మొదటి బాధితులు బాలలు, మహిళలే. ఎవరినీ చిత్ర హింసలకు గురిచేయరాదు. ఎవరినీ క్రూరమైన, అమానవీయమైన, అవమానకరమైన శిక్షకు గురిచేయరాదని ఐక్యరాజ్య సమితి రూపొందించిన మానవ హక్కుల పత్రం స్పష్టం చేస్తోంది. అందరి హక్కులు కాపాడతామని ఐరాస సభ్యదేశాలు సంకల్పం తీసుకున్నాయి. గాజాపై ఇజ్రాయిల్ సాగిస్తోన్న జాతి హననంపై ఐక్యరాజ్యసమితితో పాటు మానవహక్కుల సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నా? మానవ హక్కుల పరిరక్షకులుగా ఫోజు పెట్టే అమెరికా కానీ, ఇతర పశ్చిమ దేశాలు కానీ ప్లలెత్తు మాట అనడంలేదు. మరోవైపు, మణిపూర్ తగలబడుతోంటే భారత్‌లో ప్రజాస్వామ్యం విలసిల్లుతోందని గొప్పలు చెప్పుకుంటూ విదేశీ పర్యటనల్లో మునిగితేలుతున్నారు ప్రధాని నరేంద్రమోడీ. ప్రపంచంలోనే అతి పెద్ద జనాభా కలిగిన భారత్ ఇప్పటికే ఆహార అభద్రత, పర్యావరణం, నిరుద్యోగం, పిల్లల్లో రక్తహీనత వంటి అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతుంటే, ఇది చాలదన్నట్లు? ఇకనుంచి కొత్త జంటలు కనీసం ముగ్గురు పిల్లలను కనాలని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ పిలుపునిచ్చారు.. అస్సాంలో బీఫ్ తినడంపై నిషేధం విధించింది అక్కడి బిజెపి ప్రభుత్వం. వాస్తవానికి అక్కడ బీఫ్ తినడం నిషేధం కాదు. ఉత్తరప్రదేశ్‌లో ఒక హిందువు ఇంటిని ఓ ముస్లిం డాక్టర్ కొనుక్కున్నాడని నానాయాగీ చేసి, ఆ ఇంటిని తిరిగి ఇప్పించేశారు. దేశంలో ప్రతిరోజూ? ప్రతిచోటా హక్కుల ఉల్లంఘన సాగిపోతూనే వుంది. ప్రజలు ఏమి తినాలో, ఏమి ధరించాలో, ఏ యిల్లు కొనుగోలు చేయాలో? చివరకు ఎంతమంది బిడ్డలను కనాలో కూడా వారే నిర్ణయించేస్తూ? హక్కులను పాతరేస్తున్నారు. 'మన



పోరాటం డబ్బుకోసం కాదు, అధికారంకోసం కాదు? స్వేచ్ఛ, మానవత్వ పునరుద్ధరణలే మన లక్ష్యాలు' అంటారు అంబేద్కర్. సృష్టిలోని ప్రతి వ్యక్తికీ హక్కులుంటాయి. ఒక వ్యక్తి అభివృద్ధి సాధించాలంటే, ఆహారం, విద్య, వైద్యం, నైపుణ్యం, స్వేచ్ఛ వంటి సదుపాయాలతో పాటు ముఖ్యంగా జీవించే హక్కు ప్రతి ఒక్కరికీ వుంటుంది.

సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం వంటి మానవీయ విలువలను సమర్థించే ప్రజాస్వామ్య వ్యవస్థలో కనుమరుగవుతున్న ఈ హక్కుల కోసం పోరాటం చేయాల్సివస్తోంది. సమానత్వం, భావప్రకటన, వ్యక్తి స్వేచ్ఛ, మత స్వేచ్ఛ వంటివి రాజ్యాంగం ఈ దేశ పౌరులకు ప్రసాదించిన హక్కులు. ఒక వ్యక్తి హుందాగా, స్వేచ్ఛగా బతకడానికి అవి కనీసావసరం. ఇవి ప్రజాస్వామ్య వ్యవస్థలో అంతర్భాగం. అణచివేతలేని సమాజ నిర్మాణం కోసం నిరంతరం సాగించే కృషికి గుర్తుగా ప్రతి యేడాది డిసెంబర్ 10ని 'మానవహక్కుల దినోత్సవం'గా ప్రపంచమంతా పాటిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనల నుంచి, విధ్వంసం నుంచి కాపాడేందుకు అంతర్జాతీయ సమాజం మేల్కొనాలి. మానవ హక్కులను పరిరక్షించాలి.

### విశాఖ స్టీల్ ప్లాంట్‌పైనే

## ఎందుకీ కుట్రలు?

వైజాగ్ స్టీల్ ప్లాంట్ నుంచి వేల కోట్ల డివిడెండ్లు తీసుకున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పుడు నష్టాల నెపం మోపుతున్నాయి. దీన్ని నిజమే అనుకునే వారూ లేకపోలేదు. కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగంపై చేస్తోన్న కుట్రలు తెలియనవి కాదు. నాలుగేళ్ల క్రితం ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వైజాగ్ స్టీల్ ప్లాంట్ తీవ్ర నష్టాలతో సంక్షోభంలోకి వెళ్లిపోయిందని, దీన్ని భరించలేమని పేర్కొన్నారు. ప్రైవేటీకరణ చేస్తామని ప్రకటించారు. తమపై నష్టాల పేరిట వేసిన అపవాదును తొలగించుకునేందుకు, ప్లాంట్‌ను రక్షించుకునేందుకు నాటి నుంచీ ఉక్కు కార్మికులు అవిశ్రాంత పోరాటం చేస్తున్నారు. తొలి నుంచీ విశాఖ ఉక్కుపై మోడీ ప్రభుత్వం పాత వాదనలను ముందుకు తెస్తోంది, ఈ క్రమంలోనే రాష్ట్రానికి చెందిన కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ గతంలో మాట్లాడుతూ మిగతా సంస్థల కంటే ఇక్కడ అధిక సంఖ్యలో ఉద్యోగులు ఉన్నారని, నష్టాలను భరించడం కేంద్ర ప్రభుత్వానికి సాధ్యం కాదని, సెయిల్‌లో విలీనానికి సాంకేతిక సమస్యలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఆయన వ్యాఖ్యలపై రాష్ట్రం, కేంద్రంలో అధికారంలో భాగస్వామ్య పక్షాలు టిడిపిగానీ, జనసేనగానీ నోరు విప్పలేదు. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్లాంట్ పరిరక్షణకు తీసుకున్న చర్యలు శూన్యమేనని చెప్పాలి. పాలనా పగ్గాలు చేపట్టి ఆరు నెలలైనా 'ప్రైవేటీకరణ జరగదు' అనే మాటనే వ్లలె వేస్తున్నారు తప్ప, కేంద్రం నుంచి ఆ మాటను చెప్పించడం లేదు. టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, విశాఖపట్నం ఎంపి శ్రీభరత్ కూడా ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపేందుకు చేసిన ప్రయత్నాలేవీ లేవు. సలు విశాఖ ప్లాంట్లో నష్టాలు నిజమేనా? విశాఖ ఉక్కుపై ప్రభుత్వం పెట్టిన పెట్టుబడి ఎంత? ప్రభుత్వాలకు వివిధ రూపాల్లో ఎంత వెళ్లింది? పొందిన ఆదాయం ఎంత? లాభాలొచ్చినప్పుడు డివిడెండ్లు తీసుకుని, నష్టాలొచ్చినప్పుడు పెట్టుబడి ఎందుకు పెట్టడం లేదు? సహాయం ఎందుకు అందించడం లేదు? అన్న చర్చ కార్మికుల్లోనే కాదు సాధారణ ప్రజల్లోనూ జరుగుతోంది. ఉక్కు పరిశ్రమ ప్రారంభ సమయం 1980వ దశకంలో కేవలం రూ.4,890 కోట్లును మాత్రమే కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిగా సమకూర్చింది. 2024 వరకూ




కేంద్రానికి డివిడెండ్లు, పన్నుల రూపంలో వైజాగ్ ఉక్కు నుంచి రూ.40 వేల కోట్లు, రాష్ట్ర ప్రభుత్వానికి రూ.12 వేల కోట్లు వెళ్లాయి. తాజాగా జీతాలకు రూ.100 కోట్లు, ప్లాంట్‌లో విద్యుత్ ఛార్జీల ఖర్చు కింద రూ.80 కోట్లను సైతం కేంద్రం ఇవ్వడం లేదు. లాభాలొచ్చినప్పుడు ఆదాయాన్ని ఆర్జించిన కేంద్ర ప్రభుత్వం నష్టాల ప్రచారంతో రూ.లక్షల కోట్ల విలువైన ఉక్కు పరిశ్రమను అదానీ, అంబానీ, మిట్టల్ లేదా టాటా ఇలా ఎవరికో కట్టబెట్టేయాలన్న ఆలోచనతో ఉంది.బిజెపి చేస్తున్న ఈ కుట్రలను కార్మికవర్గం ప్రతిఘటిస్తోంది. ఇక, అప్పు, ఆస్తుల లెక్కలు తీస్తే.. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ రూ.20 వేల కోట్లు అప్పు పడిన మాట వాస్తవమే. ప్రారంభం నుంచి ఇప్పటివరకూ సొంత గనులను కేంద్రం ఇవ్వక పోవడంతో వేల కోట్ల రూపాయలు వెచ్చించి ప్రైవేట్ గనుల సంస్థల వద్ద ముడిసరుకు కొనాల్సి వస్తోంది. గనులు కేటాయించి పూర్తి సామర్థ్యంతో పరిశ్రమను నడిపితే అత్యంత సునాయాసంగా ఉత్పత్తి చేసి కార్మికులు ప్లాంట్‌ను లాభాల బాట పట్టిస్తారు. 2015 నాటికి 120 శాతం రికార్డు ఉత్పత్తి సాధించి రూ.12,963 కోట్లు లాభాన్ని కార్మికులు తెచ్చి చూపించారు. లక్షల కోట్ల రూపాయలను దేశంలోని కార్పొరేట్లకు రుణ మాఫీ చేసిన మోడీ సర్కారు ప్రభుత్వ ఉక్కు పరిశ్రమకు రుణ మాఫీ చేయకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పైపెచ్చు రూ.4 లక్షల కోట్ల విలువైన విశాఖ ఉక్కును కేవలం రూ.30 వేల కోట్లకే కట్టబెట్టే కుట్రలకు పాల్పడడం ఆంధ్రప్రదేశ్‌కు ద్రోహం తలపెట్టడమే.

చివరగా, విశాఖ సంగతి కాసేపు పక్కన పెడదాం, అసలు దేశంలో అప్పుల్లేని పరిశ్రమ ఉందా? ఎన్నో పరిశ్రమలు అప్పుల్లో ఉన్నాయి. కానీ విశాఖ ఉక్కుపైనే కుట్రలు కొనసాగు తున్నాయి. విశాఖ ప్లాంట్ రూ.20 వేల కోట్లయితే,. జిందాల్ అప్పు రూ.45 వేల కోట్లు, టాటా అప్పు రూ.83 వేల కోట్లుసెయిల్ అప్పు రూ.41 వేల కోట్లు. ఇప్పుడు చెప్పండి విశాఖ స్టీల్ పైనే ఎందుకీ కుట్ర.

# కుప్పకూలిన నిరంకుశత్వం

మొన్న అఫ్ఘానిస్థాన్, నిన్న శ్రీలంక, బంగ్లాదేశ్ ..ఇప్పుడు సిరియా. ప్రజాపోరాటాలకు భయపాలకులు పలాయనం చిత్తగించారు. దేశం విడిచి పరారయ్యారు. తాజాగా సిరియాలో దశాబ్దాల అసద్ పాలన అంతమైంది. డమాస్కస్ రెబెల్స్ హస్తగతమైంది. అధ్యక్షుడు బషర్ అల్-అసద్ కుటుంబంతో సహా రష్యా పారిపోయాడు. గత నెల 27 నుంచి క్రమంగా సిరియాలోని నగరాలు, గ్రామాలను ఆధీనంలోకి తెచ్చుకుంటున్న హయాత్ తహ్రీర్ అల్ షమ్ (హెచ్‌టీఎస్) నేతృత్వంలోని రెబెల్స్.. శనివారం కీలకమైన అలెప్పో, హమా, హోమ్స్, అల్-కమల్, డెయిర్ ఎజోర్ నగరాలతోపాటు.. ఉత్తర సిరియాను ఆక్రమించిన విషయం తెలిసిందే. ఆదివారం ఉదయం రాజధాని నగరాన్నిముట్టడించిన పూర్తిస్థాయిలో ఆధీనంలోకి తెచ్చుకుంది. దీంతో ప్రజలు వీధుల్లోకి వచ్చి సంబురాలు జరుపుకున్నారు. తరువాత రెబెల్స్ తమ విజయ ప్రకటన చేశారు. అసద్ పలాయనంతో.. తిరుగుబాటుదారులు సిరియా తమ వశమైందంటూ ఈ ప్రకటనలో పేర్కొన్నారు. 'నిరంకుశ పాలకుడు అసద్ దేశాన్ని వీడాడు. సిరియాకు విముక్తి లభించింది. సిరియా ఇప్పుడే స్వేచ్ఛావాయువులను పీల్చనుంది. సిరియాలో కొత్త శకం ప్రారంభమైంది. విదేశాల్లో తలదాచుకుంటున్న సిరియన్లు 'స్వేచ్ఛాయుత సిరియా'కు తిరిగి రావాలని కోరుతున్నాం'

అని సోషల్ మీడియాలో పిలుపునిచ్చారు. రెబల్స్ ఒకటి రెండు రోజులలో కొత్త ప్రభుత్వాన్ని ప్రకటించే అవకాశాలున్నట్లు సిరియా వార్తా సంస్థలు పేర్కొన్నాయి. అంతర్యుద్ధంతో సిరియా దెబ్బతిన్నదని, పునర్నిర్మాణానికి చాలా సమయం పడుతుందని వివరించాయి. పశ్చిమదేశాలు, అమెరికా సాయం లేనిదే అది సాధ్యం కాదని, ఒకవేళ కొత్త సర్కారు ఇస్లామిక్ అతివాద ధోరణులను ప్రదర్శిస్తే.. ఆ దేశాలు సహకరించే అవకాశాలు అంతంతమాత్రమేనని పేర్కొన్నాయి. సౌదీ అరేబియా, ఇతర అరబ్ దేశాలు ఒకవేళ సాయం చేసినా.. పరిమితంగానే ఉంటాయని ఆందోళన వ్యక్తం చేశాయి. తిరుగుబాటు నాయకుడు అబూ మహమ్మద్ అల్-గోలానీని ప్రభుత్వాధినేతగా ప్రకటించే అవకాశాలున్నట్లు తెలిపాయి. మరోవైపు.. తాము ఇంతకాలం ప్రభుత్వం చెప్పినట్లు వార్తలు రాశామని, అది తమ తప్పు కాదని సిరియా పత్రికలు, వార్తాసంస్థలు రెబెల్స్‌కు సందేశాన్ని పంపాయి. తాము ప్రజల పక్షాన ఉంటూ.. నవ సిరియా నిర్మాణానికి సహకరిస్తామని, గత సర్కారు హయాంలో వార్తలు రాసిన జర్నలిస్టులపై కక్షసాధింపు చర్యలు వద్దని విజ్ఞప్తి చేశాయి. అసద్ పాలన అత్యంత క్రూరంగా సాగిందని చెబుతారు. సొంత ప్రజలపైనే రసాయన, సిలిండర్ దాడులు దారుణాలకు మారుపేరు సాయ్‌డాన్‌యా జైలు అని మాజీ ఖైదీలు చెబుతుంటారు. ఇదిలావుంటే, అసద్ దేశాన్ని వీడి పారిపోయాడన్న వార్తతో.. ఆదివారం మధ్యాహ్నం ప్రజలు డమాస్కస్ వీధుల్లోకి వచ్చి సంబరాలు జరుపుకొన్నారు. దేవుడి కరుణతో నిరంకుశ పాలన నుంచి తమకు విముక్తి లభించిందని




చేయించిన అపఖ్యాతిని మూటగట్టుకున్నాడు. జైళ్లలో అమానుషంగా మరణ శిక్షలను విధించేవాడని అమ్నెస్టీ ఇంటర్నేషనల్ 2016లోనే ఆరోపించింది. అమ్నెస్టీ తమకు 2011-15 మధ్యకాలానికి సంబంధించిన అరాచకాల వివరాలే అందాయని, ఆ తర్వాత డేటా దొరకలేదని పేర్కొంది. ఈ మధ్యకాలంలోనే అధికారికంగా లక్ష మందికి మరణ శిక్షలు విధించినట్లు పేర్కొంది. అనధికారికంగా ఈ సంఖ్య 3 లక్షల దాకా ఉంటుందని అంచనా. ఒక్క సాయ్‌డాన్‌యా జైలులోనే.. అధికారికంగా 30 వేల మంది ఖైదీలు మరణశిక్షకు గురయ్యారు. ఈ పేర్కొన్నారు. అదే సమయంలో.. రాజధాని నగరంలో లూటీలు కూడా జరిగాయి. అధ్యక్ష భవనంలోకి చొరబడ్డ ప్రజలు..ద ొరికిన వస్తువును దొరికినట్లు దోచుకున్నారు. రక్షణ శాఖ ఆఫీసులో కూడా లూటీ జరిగినట్లు వార్తలొచ్చాయి. సిరియా సెంట్రల్ బ్యాంక్‌లో కరెన్సీ కట్టలున్న డబ్బాలను కూడా పౌరులు ఎత్తుకెళ్లడం కనిపించింది. తర్వాత తిరుగుబాటు దారులు డబ్బులకు కాపలాగా ఉన్నారు. మరోవైపు, సిరియా పరిణామాల నేపథ్యంలో ఇజ్రాయెల్ అప్రమత్తమైంది. ఇజ్రాయెల్-సిరియా సరిహద్దుల్లో తన సైన్యాన్ని మోహరించింది.

# త్వరలో ఇంటింటికి టి ఫైబర్

రాష్ట్రంలో ఇంటింటికి ఇంటర్‌నెట్ సేవలను తక్కువ ధరలకు అందించేందు ఉద్దేశించిన టి ఫైబర్ కనెక్టివిటీ త్వరలోనే అందుబాటులోకి రానుంది. రాష్ట్రంలో ఎంపిక చేసిన మూడు జిల్లాల్లోని ఒక్కో గ్రామంలో టి ఫైబర్ సేవలను మంత్రి శ్రీధర్ బాబు ఆదివారం హైదరాబాద్‌లో ప్రారంభించారు. ఈ సేవలను పరిగణలోకి తీసుకొని త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా టి ఫైబర్ సేవలను అందుబాటులోకి తేనున్నట్లు ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. ప్రజా పాలన, ప్రజా విజయోత్సవాల్లో భాగంగా రాష్ట్రంలో పెట్టుబడులకు సంబంధించి పలు సంస్థలతో మంత్రి సమక్షంలో ఎంఓయులు జరిగాయి. టి ఫైబర్ ద్వారా మొబైల్, కంప్యూటర్, టీవీ వినియోగించుకోవచ్చని మంత్రి చెప్పారు.

టి ఫైబర్ ద్వారా శ్రీరాంపూర్ వాసులతో మంత్రి మాట్లాడారు. పెద్దపల్లి జిల్లా అడవి శ్రీరాంపూర్, సంగారెడ్డి జిల్లా సంఘంపేట, నారాయణపేట్ జిల్లా మద్దూరు గ్రామాల్లో టీ ఫైబర్ నెట్ సర్వీసులు అందుబాటులో వచ్చాయన్నారు. టీ-ఫైబర్ కోసం కొన్ని ప్రాంతాల్లో అటవీ శాఖ అనుమతులు రావాల్సి ఉందని మంత్రి తెలిపారు. అభివృద్ధి కేవలం హైదరాబాద్ వరకు మాత్రమే పరిమితం కాదని ముఖ్యమంత్రి అన్నారని గుర్తుచేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని నైపుణ్యాన్ని కూడా బయటకు తీసుకువచ్చేలా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఉపాధి పెంచే ప్రతి పరిశ్రమ మాకు ముఖ్యమని మంత్రి తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా ఎక్కువ మందికి ఉపాధి క ల్పిస్తామన్నారు.

అందుకే కొత్త ఎంఎస్ఎంఈ పాలసీ తీసుకువచ్చామన్నారు. చిన్న మధ్య తరహా పరిశ్రమలకు గత పదేళ్లుగా దాదాపుగా 4 వేల కోట్లు ఇన్సెంటివ్స్ ఇవ్వలేదని మంత్రి తెలిపారు. దశల వారిగా ఇన్సెంటివ్స్ ఇస్తామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 12 ఎంఎస్ఎంఈ ఇండస్ట్రియల్ పార్క్స్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. ప్రోగ్రెసివ్ ఐడియాస్ ను ప్రభుత్వంతో పంచుకోవాలని పారిశ్రామిక వేత్తలను కోరారు. రాష్ట్రంలో ప్రగతిని ఆపాలని విష ప్రచారం




చేస్తున్నారని అన్నారు. రియల్ ఎస్టేట్ లో తెలంగాణ నంబర్ వన్ గా ఉందన్నారు. వచ్చే నాలుగేళ్ళలో ఇండస్ట్రీస్ లోను నంబర్ వన్ గా నిలుస్తామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

మరిన్ని సేవలతో తయారు చేసిన మీ సేవ మొబైల్ యాప్ ను మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. మొబైల్ లోనే మీ సేవ సర్వీసులు పొందేలా యాప్ రూపకల్పన చేశారు. మీ సేవలో మరో తొమ్మిది రకాల సర్వీసులను ప్రభుత్వం చేర్చినట్లు తెలిపారు. ముఖ్యంగా గ్యాప్ సర్టిఫికెట్, సిటిజన్ నేమ్ చేంజ్, లోకల్ సర్టిఫికెట్, మైనారిటీ సర్టిఫికేట్, క్రిమిలేయర్, నాన్ క్రిమిలేయర్ సీనియర్ సిటిజన్ మెంటెనెన్స్ వంటి తొమ్మిది రకాల అంశాలను కొత్తగా మీ సేవా మొబైల్ యాప్‌లో చేర్చి అందుబాటులోకి తెచ్చామన్నారు. ఇన్ని రోజులు ఫిజికల్ గా వెళ్లి తీసుకునే అంశాలను ఇక నుంచి మీ సేవ నుంచే పొందే అవకాశం కల్పించామన్నారు. మీ సేవలో కొత్త సర్వీసులు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. మరోవైపు రైతులకు రుణమాఫీ, బోనస్ కోసం మొబైల్ అప్లికేషన్ మంత్రి ప్రారంభించారు.

### పలు సంస్థల ఒప్పందాలు

రాష్ట్రంలో పెట్టుబడులకు సంబంధించి మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో పలు సంస్థలతో ఒప్పందాలు జరిగాయి. రూ. 7,592 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థల ప్రతినిధులు ఒప్పందాలు చేసుకున్నారు. లెన్స్ కార్ట్, ఆజాద్ ఇంజనీరింగ్, ప్రీమియర్ ఎనర్జీస్ తదితర సంస్థల ప్రతినిధులతో పరిశ్రమల శాఖ ఎంఓయు చేసుకుంది. మంత్రి సమక్షంలో ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. లెన్స్ స్కార్ట్ హైదరాబాద్‌లో ఉత్పత్తులను ప్రారంభించనుంది. సీతారాంపూర్‌లో సోలార్ ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటుకు ప్రీమియర్ ఎనర్జీ లిమిటెడ్ ఎంఓయూ కుదుర్చుకుంది.

డిఫెన్స్ రంగంలో పెట్టుబడులకు ప్రభుత్వంతో ఆజాద్ ఇంజనీరింగ్ లిమిటెడ్ ఒప్పందం చేసుకుంది. అనంతరం మంత్రి మాట్లాడుతూ అన్ని విభాగాల్లో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేసి అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లేలా పని చేస్తున్నామని తెలిపారు. జవాబు దారి తనంతో మేమేం చేశామో చెప్పామని, ఏడాదిగా మేమేం చేశాం..

వచ్చే నాలుగేళ్ళు ఏం చేయబోతున్నామో విజయోత్సవాల ద్వారా చెప్తున్నామన్నారు. యాప్ ద్వారా రైతులు త్వరంగా రుణాలను పొందేలా యాప్ తీసుకువచ్చామన్నారు. డ్రగ్స్ నియంత్రణకు విద్యార్థులకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించేలా మిత్రా యాప్ రూపొందించామని తెలిపారు.

# దేవాలయాల్లో రావిచెట్టు, వేప చెట్టు ఎందుకు ఉంటాయి

రావిచెట్టుకి అశ్వత్థవృక్షం అని.. బోధివృక్షం అని.. పేర్లు ఉన్నాయి, చాలా చోట్ల రావిచెట్టు,వేపచెట్టు ఉంటాయి,ఎక్కువ చోట్ల రావి,వేప చెట్లు కలిపి ఉంటాయి

రావిచెట్టు పురుషునిగాను, వేపచెట్టు స్త్రీగాను భావించి హిందువులు ఎక్కువగా పూజిస్తారు రావిచెట్టును విష్ణు స్వరూపంగా.. వేపచెట్టును లక్ష్మీ స్వరూపంగా భావించి ప్రదక్షిణలు చేస్తుంటారు.

ఇలా జంట వృక్షాలను పూజిస్తే దాంపత్య దోషములు ఉంటే అవి పరిస్కారం అయ్యి సంసారం అన్యోన్యంగా ఉంటుందని శాస్త్రాలు చెబుతున్నాయు అందువలన హిందువుల నమ్మకం.

రావిచెట్టు గురించి పద్మపురాణంలో వివరించి ఉంది. రావిచెట్టులోని అణువణువు నారాయణ స్వరూపమే అని ఆగమశాస్త్రాలు కూడా చెబుతున్నాయి. ఇదే విషయాన్ని స్కంద పురాణం కూడా చెబుతుంది

అందుకే శ్రీకృష్ణుని వటపత్రశాయి అని కూడా అంటారు.

పిల్లలు చిన్నప్పుడు పడుకోపెట్టడానికి జోలపాడేవారు. పాటలో వటపత్రశాయికి వరహాల లాలి అని పాడుతూ నిద్రపుచ్చేవారు. ఇప్పుడు తల్లులు అటువంటి పాటలు పాడటం లేదు. రామాయణం, భాగవతం కథలు చెప్పడం లేదు. పాత తరం పాత తరమే ఆరోజులు మళ్ళీ రావాలని కోరుకుందాం.

జ్యోతిష్య శాస్త్రంలో రావిచెట్టుకి ఒక ప్రత్యేకత ఉంది. శనిదోషం పోవాలంటే ప్రతిరోజు రావిచెట్టు నీడన నిలబడాలి. రావిచెట్టుకి నమస్కారం చేయాలి. రావిచెట్టుని హత్తుకోవాలి. ఈ విధంగా కొన్ని రోజులు చేస్తే శనిదోషం తొలుగుతుందని శాస్త్రం. రావిచెట్టు కొమ్మలతో యజ్ఞ యాగాల చేస్తారు. సన్యాసులు రావిచెట్టు కర్రను దండంగా చేసుకుంటారు. రావిచెట్టు నీడన కొంచం సేపు కూర్చుంటే బీపీ తగ్గుతుంది. రావిచెట్టు గాలి మంచి ఆలోచనలు కలిగిస్తుంది.



శుద్ధోధనుని కుమారుడైన సిద్దార్దుడు ఎన్నో సంవత్సరాలు ఎందరినో సేవించిన కలగని జ్ఞానోదయం రావిచెట్టు కింద విశ్రమించిన తరువాత మహాజ్ఞానోదయం కలిగి బుద్ధుడు అయ్యాడు. అందువల్లనే రావిచెట్టును బోధివృక్షం అంటారు.

బౌద్ధ మతస్థులకు రావిచెట్టు మహాపవిత్రమైనది. శ్రీకృష్ణుడు చివరిదశలో రావిచెట్టు క్రిందనే ప్రాణత్యాగం చేశాడు అని శాస్త్రాలలో కూడా ఉంది. రావిచెట్టు ఆడ మగ పువ్వులు కాయలు రెండు కాస్తాయి.

వేపచెట్టు కూడా ఎన్నో ఔషధ గుణాలు కలిగిన అద్భుతమైన చెట్టు,వేప చెట్టు ఆకులను ఎన్నో రోగాలకు మందుగా వాడుతున్నారు.వేప చెట్టు గాలికి అన్నో రోగాలను కలిగిం క్రిములు చచ్చిపోతాయి, వేపాలకులను నీటిలో వేసి మరిగించి తాగినా,స్నానం చేసినా అనేక రోగాలు పోతాయి.

అందుకే ఉగాది ముందురోజులలో పొంగుచూపినవారిని వేపాకులపై పడుకోబడతారు.

అమ్మవార్లకు వేపాకు బాగా ఇష్టం. అందుకే జాతర్ల సమయంలో వేపాకు ఎక్కువగా వాడతారు. వేప చెట్టు వంటి దివ్య ఔషద వృక్షం భూలోకంలో మరొకటి లేదు ఇంతకు ముందు ప్రతి ఇంటిదగ్గర వేప చెట్టు ఉండేది.

ఇప్పుడు ఎక్కడో ఒకటీ కనిపిస్తుంది. మన హిందూ సంప్రదాయాలలో ప్రతిఒకటి అద్భుతమే,ప్రతి ఒక్కటీ జీవనవిధానానికి సంబంధించినవే.



## ఆల్విన్ కాలనీలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు...

**కూకట్‌పల్లి డిసెంబర్ 9 వెలుతురు:** కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ లో సోమవారం ఘనంగా జరిగాయి. సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తన కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గుడ్ల శ్రీనివాస్, కె.నరసింహులు, ధనుంజయ్, నరసింహులు, రాజ్యలక్ష్మి, సౌందర్య, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ దేవత సోనియమ్మ

**- పాపిరెడ్డి నగర్ బస్తి మాజీ అధ్యక్షుడు చంద్రారెడ్డి**

**కూకట్‌పల్లి, డిసెంబర్ 9 వెలుతురు:**
తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రసాదించిన దేవత కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ అని కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి అన్నారు. సోమవారం సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని బస్తీలోని కార్యాలయంలో స్థానిక నేతలు, కాంగ్రెస్ కార్యకర్తలు, బస్తి వాసుల సమక్షంలో చంద్రారెడ్డి కేకులు కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోనియాగాంధీ



ఆదేశాలకు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలు పేద ప్రజలకు అర్హులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. రానున్న అనతి కాలంలోనే తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నంబర్ వన్ గా తయారు కాగలదని చంద్ర రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఆర్.భగవంతు రెడ్డి, పి.ధర్మారావు, కేవీ రాజు, ఎమ్. అనంత రాములు , వనం ఆంజనేయులు, ఎస్ యాదగిరి, గుజ్జల శ్రీనివాస్ రెడ్డి, జి. వసంత రెడ్డి, మొగుళ్ల కనుక రెడ్డి , సంపత్ రెడ్డి , పి శంకర్ రెడ్డి , ఐలయ్య.ల్, సత్యనారాయణ , జగన్, దాకూరి తిరుపతిరెడ్డి, గోపాల్, శ్రీనివాస్ రెడ్డి , అరవింద్, రాములు, లక్ష్మమ్మ, ప్రభావతి, మనమ్మ, సులోచన, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న తల్లి సోనియా గాంధీ...

**- టిపిసిసి కార్యదర్శి, కొ ఆప్షన్ సభ్యులు గాలి బాలాజీ..**

**కూకట్‌పల్లి, డిసెంబర్ 9 వెలుతురు:** ఏఐసీసీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ 77 వ జన్మదినం సందర్భంగా కె పి హెచ్ బి కాలనీ టెంపుల్ బస్ స్టాప్ లో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆమె జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ




కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాలనీ కాంగ్రెస్ ఫౌండర్ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నం రాజు, అందె శ్రీరామ్మూర్తి, టిపిసిసి కార్యదర్శి, కొ ఆప్షన్ సభ్యులు గాలి బాలాజీ లు హాజరై కేక్ కట్ చేసి సోనియాగాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గాలి బాలాజీ మాట్లాడుతూ సోనియా గాంధీ త్యాగశిలి, దిరవనీత ఆని ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో ఆమె తెగువ, ఇచ్చిన మాటకోసం ఎంత నష్టాన్ని అయినా భరించిన ధైర్యశాలి ఆని కొనియాడారు. ఆమె నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రామారావు, నళినికాంత్, రాజేష్ గౌడ్, పి అర్ నాయుడు, సాయి, మణికంఠ, వెంకటేశ్వర్లు, జీవన్, రైన్ ట్రీ పార్క్ కృష్ణ, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా ఐలాపురం రాజశేఖర్ ఎన్నిక...

**కూకట్‌పల్లి, డిసెంబర్ 9 వెలుతురు:**
సిపిఎం పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా బాలనగర్ మండల నుండి ఐలాపురం రాజశేఖర్ ఎన్నికయ్యారు.



ప్రగతి నగర్, బాచుపల్లి మండలంలోని ఈనెల 07,08న జరిగిన సిపిఎం పార్టీ జిల్లా మూడవ మహాసభలు లీలా సుందరయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. రెండు రోజులు జరిగిన జిల్లా మహాసభలలో 14 అంశాల పైన తీర్మానాలు ఆమోదం తెలిపారు. అనంతరం నూతన కార్యదర్శివర్గం జిల్లా కమిటీ ప్రతినిధులు ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శి వర్గం ఏడు మంది, జిల్లా కమిటీ సభ్యులు 18 మందితో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎన్నికను బాధ్యతగా తీసుకొని ,మరింత బాధ్యత పెరిగింది అని భవిస్తూ ప్రజా,కార్మిక పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. 14 అంశాలు ఆమోదం పొందిన తీర్మానాలపై పోరాటాల నిర్వహిస్తామని అన్నారు. శోభన బస్ స్టాప్ లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలు ఏర్పాటు చేయాలని, కెమికల్ నాళాలను అండర్ డ్రైనేజీ నాళాలుగా ఏర్పాటు చేయాలని జిల్లా మహాసభలలో తీర్మానాలు చేయడం జరిగిందన్నారు. ఈ తీర్మానాల పై సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం చేస్తామని అన్నారు.

# 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన తెలంగాణ దేవత సోనియా గాంధీ...

**- టిపిసిసి అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం..**

**కూకట్ పల్లి డిసెంబర్ 9 వెలుతురు:**
60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన త్యాగశీలి, తెలంగాణ దేవత సోనియా గాంధీ అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. సోమవారం ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు, తెలంగాణ రాష్ట్ర ప్రదాత, తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట డివిజన్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు ఆధ్వర్యంలో, బాలాజీ నగర్, జనతా నగర్ జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఎన్ఎస్ యు ఐ నాయకులు జిట్టా సునీల్ యాదవ్ ఆధ్వర్యంలో, ఓల్డ్ బోయిన్ పల్లి హస్మత్ పేట్ లోని అంబెడ్కర్ విగ్రహం వద్ద కంటెస్టెడ్ కార్పొరేటర్ దండుగుల యాదగిరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు, ప్రజాపాలన విజత్సవాలకు ముఖ్య అతిథులుగా మాజీ శాసన సభ్యులు మైనంపల్లి హన్మంత్ రావు, ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత గుప్తా, మేడ్చెల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం లు హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థిని, విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పండ్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజల కలను సాకారం చేస్తూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రసాదించి, నేటి తెలంగాణ అభివృద్ధి ప్రస్థానానికి కారణమైన సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



కెసిఆర్ వల్ల తెలంగాణ రాలేదని సోనియా గాంధీ త్యాగ ఫలితమే తెలంగాణ అని అన్నారు. పార్టీకి నష్టం జరిగినా.. 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన త్యాగశీలి, సోనియా గాంధీ అని, త్యాగానికి మారు పేరు ప్రేమ కోసం అన్ని వదిలి పెట్టుకున్న మహిళ, ఆమె త్యాగం, సేవలు మరిచిపోలేమని గుర్తు చేసారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజపుత్, సత్యనారాయణ గౌడ్, మల్లికార్జున్ యాదవ్, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, మహిళా డివిజన్ అధ్యక్షురాలు విజయ లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ తీరు ప్రతిపక్షాలను తిట్టడం ప్రజాస్వామ్యానికి తూట్లు పొడవడం.. రవి కుమార్ యాదవ్..

## సమస్యల పరిష్కారానికై డిప్యూటీ కమిషనర్‌కు వినతి...

**శేర్లింగంపల్లి డిసెంబర్ 9 వెలుతురు:**
కాంగ్రెస్ ప్రభుత్వ తీరు ప్రతిపక్షాలను తిట్టడం ప్రజాస్వామ్యానికి తూట్లు పొడవడం ప్రశ్నించిన వారిని అరెస్టులు చేయడం అభివృద్ధిని పక్కన పెట్టి మాయ మాటలతో కాలయాపన చేయడం కాంగ్రెస్ నైజం అని శేర్లింగంపల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ అన్నారు. కూకట్ పల్లి మూసాపేట్ జోనల్ పరిధిలోని కూకట్ పల్లి, వివేకానంద నగర్, ఆల్విన్ కాలనీ, హైదర్ నగర్ డివిజన్ లలోని పలు కాలనీలలో రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, మౌలిక సదుపాయాల కల్పనకై మూసాపేట్ లోని జి.హెచ్.ఏం. సి కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ కి పలు సమస్యలపై బీజేపీ కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు, ముఖ్య నాయకులతో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూకట్ పల్లి, వివేకానంద నగర్, ఆల్విన్ కాలనీ,హైదర్ నగర్ డివిజన్లలోని దాదాపు అన్ని కాలనీలు, బస్తీ లలో రోడ్లు ,డ్రైనేజీ వ్యవస్థ చాలా వరకు దెబ్బతిన్నాయని, కొన్ని ప్రదేశాలలో వీధి దీపాలు లేవన్నారు. సరిగ్గా పరిశుభ్రం చేయకపోవడం వలన దోమలు చేరి



వాటి వలన ప్రజలు ,చిన్న పిల్లలు అనారోగ్యం పాలవుతున్నారని స్థానిక నాయకులు తెలియజేయగా ఆయా సమస్యలను పరిష్కరించాలని డిప్యూటీ కమిషనర్‌ని కలిసి సమస్యలను వివరించి వినతి పత్రం అందజేసి సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే చర్యలు తీసుకునేలా చూడాలని కోరినట్లు తెలిపారు.

డిప్యూటీ కమిషనర్ సానుకూలంగా స్పందించి ప్రత్యేక చొరవ చూపించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మణి భూషణ్, రామరాజు, నరేందర్ రెడ్డి, కేశవ్, నర్సింగ్ రావు, భూపాల్ రెడ్డి, కుమార్ యాదవ్, వెంకటస్వామి రెడ్డి, అరుణ్ కుమార్ ,గోపాల్ రావు, బాలు యాదవ్,రాజిరెడ్డి , కృష్ణంరాజు ,ఎత్తరి రమేష్ రాయల్, రామ్ రెడ్డి ,నరేష్ ,సంపత్, స్రవంతి, లలిత రెడ్డి, దామోదర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బిడ్డలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న తల్లి సోనియా గాంధీ

## శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు..

**శేర్లింగంపల్లి డిసెంబర్ 9 వెలుతురు:** ఏఐసిసి అగ్ర నాయకురాలు తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం చందానగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సౌందర్య రాజన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోనియా గాంధీ జన్మదిన వేడుకల్లో ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ తో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ పాల్గొని సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

అనంతరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు జై సోనియమ్మ అంటూ నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం కాంగ్రెస్ పార్టీకి నష్టం జరిగినా.. 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన త్యాగశీలి సోనియా గాంధీ అని కొనియాడారు.

సోనియాగాంధీ జన్మదినం తెలంగాణ ప్రజలకు పండగ రోజు అని, ఆమె జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తూ, ప్రభుత్వ ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పిస్తూ, రైతన్నలను రుణ విముక్తులు చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు




సాగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మిరియాల రాఘవ రావు, జెరిపేటి రాంచందర్, రఘుపతి రెడ్డి, ఊరిటీ వెంకట్ రావు, వీరేందర్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, లింగంపల్లి డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ జహంగీర్, అల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షులు మరేలా శ్రీనివాస్, మైనారిటీ సెల్ చైర్మన్ మహమ్మద్ అజీముద్దీన్, నర్సింహ గౌడ్, శ్రీహరి గౌడ్, కార్తీక్ గౌడ్, రవి కుమార్ గౌడ్, చందనగర్ డివిజన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మధు, లింగంపల్లి డివిజన్ అధ్యక్షులు మహేందర్ కొడిచర్ల, హాఫీజ్పేట్ డివిజన్ అధ్యక్షులు జెరిపేటి రాజేష్, మహిళలు పార్వతి, తన్వీర్, జయ, శాంత, లలిత, ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో నిజమైన ప్రజా ప్రభుత్వం

## కాంగ్రెస్ ఎ. బ్లాక్ ఉపాధ్యక్షుడు ఎం.యుగంధర్ రెడ్డి...

**కూకట్‌పల్లి డిసెంబర్ 9 వెలుతురు:**
కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో నిజమైన ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ. బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. సోమవారం బాలానగర్ డివిజన్‌లోని రాజు కాలనిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో ఇంటింటికి సంక్షేమ పథకాల ప్రాముఖ్యతను వివరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నిజమైన సంబురాలు నేడు జరుగుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా తెలంగాణ ప్రజలు లబ్ధి పొందుతున్నారని అన్నారు. ముఖ్యంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ఆర్థికంగా ఎంతో చేయూతను ఇస్తుందన్నారు. ఉచిత కరెంటు ద్వారా నేడు అనేక మంది పేదలు ఆర్థిక భారం పడకుండా సంతోషంగా జీవిస్తున్నారని అన్నారు. సబ్సిడీ గ్యాస్ సిలిండర్ ప్రయోజనం వంటివి మహిళలకు ఒక వరం లాంటిదని అన్నారు. ఇవన్నీ సంక్షేమ పథకాలు ఏనాడు కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో లేవని, బిఆర్ఎస్ ప్రభుత్వం అమాయక ప్రజలను మోసం చేసిందని తీవ్రంగా విమర్శించారు. అనంతరం రాజు కాలనీ ప్రధాన రోడ్డులోని పీజేఆర్ విగ్రహం వద్ద కూకట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కొండకింది పుష్పారెడ్డితో కలిసి సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ ను కట్ చేశారు.ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్న, ఫిషర్ మెన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్ ముదిరాజ్, ఎస్సి సెల్ ఉపాధ్యక్షుడు మధు మోహన్, సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి, హేమంత్, జెల్ల శివ,గజానంద్ శేఖర్, రామ్మోహన్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



# చరిత్ర గతినే మార్చిన కెసిఆర్ ఆమరణ దీక్ష...

## - కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు..



**కూకట్‌పల్లి, డిసెంబర్ 9, వెలుతురు:** స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో కీలకమైన మలుపు తిప్పిన రోజు కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష నవంబర్ 29 తేదీన ప్రారంభించి 11 రోజుల ఆమరణ నిరాహార దీక్ష చేసి ఉద్యమాన్ని విజయ తీరాలకు మరల్చిన తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు స్వరాష్ట్ర ఉద్యమ చరిత్రగా నిలిచారని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు. సోమవారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతుల మీదుగా జరిగిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బిఆర్ఎస్ కార్యాలయం ప్రారంభోత్సవం, తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు సూచనల మేరకు వివేకానంద నగర్ డివిజన్ నాయకులతో కలిసి భారీగా తరలి వెళ్లి రోజా దేవి రంగారావు తెలంగాణ తల్లికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణకు నాంది పలికిన సఫలదీక్ష ఆత్మగౌరవ జ్యోతి వెలిగిన రోజు ఆత్మ విశ్వాసం ఆకాశాన్నంటిన రోజు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును డిమాండ్ చేస్తూ నవంబర్ 29న మహానాయకుడు కేసీఆర్ ప్రారంభించిన ఆమరణ నిరాహార దీక్ష యావత్ దేశాన్ని కుదిపేసి పదకొండు రోజుల దీక్ష ప్రచండ శక్తిలా మారి ఢిల్లీ పీఠాన్ని గడగడ వణికించిందనీ కేంద్రం దిగివచ్చి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నామని ప్రకటించేలా చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణకు పునాది వేసిన డిసెంబర్ 9ని విజయ్ దివస్ గా జరుపుకుందాం కేసీఆర్ మహోన్నత దీక్షా బలాన్ని అమరుల త్యాగ ఫలాన్ని సగర్వంగా స్మరించుకుందాం అని అన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : కార్పోరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**కూకట్‌పల్లి డిసెంబర్ 9 వెలుతురు:** అనారోగ్యానికి గురికుండా ఉండేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతతో తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. డివిజన్ పరిధిలోని ఎల్లమ్మచెరువు చెరువు పరిసర ప్రాంతాల ప్రజలు దోమల బెడద సమస్య ఎక్కువగా ఉందని కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా వెంటనే ఆయన ఎంటమాలజీ సిబ్బందితో కలిసి దోమల నివారణ కోసం ఎల్లమ్మ చెరువులోని తిమేపాస్ కెమికల్ ను డ్రోన్ యంత్రం సహాయంతో సోమవారం పిచికారి చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దోమల నివారణకు తిమేపాస్ కెమికల్ పిచ్చుకారి చేయడం వలన చెరువులో ఉన్న దోమ గుడ్లు, దోమలు (లార్వ దశలోనే) అరికట్టవచ్చు అన్నారు. కాబట్టి ప్రజలు కూడా తమవంతు బాధ్యత వహించి మన ఇంటి పరిసరాలు ఇంటి బయటలోపల ఎక్కువ రోజులు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. వారానికి ఒకసారైనా నీటి నిల్వలను తనిఖీ చేసుకోవాలన్నారు. నీటి నిల్వల పాత్రలపైన ఎల్లప్పుడూ మూతలు ఉంచాలని సూచించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అంటువ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ మీ ఇంటి దగ్గరికి వచ్చే ఎంటమాలజీ సిబ్బందికి సహకరించాలని అన్నారు. చెత్తను కూడా వీధుల్లో, కాలువల్లో, చెరువుల్లో వేయకుండా తడి, పొడి చెత్త వేరు చేసి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, వెంకట రెడ్డి, రాజు గౌడ్, నరసింహులు, ఎంటమాలజి సూపర్వైజర్ డి.నరసింహులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



**వెలుతురు న్యూస్, నూతనకల్, డిసెంబర్ 9:** నూతనకల్ మండల యువజన కాంగ్రెస్ అద్యక్షులు పసుల అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, PACS చైర్మన్ నాగం జయసుధ- సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 22 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అద్యక్షురాలుగా ఉండి,ప్రదానమంత్రి పదవిని సైతం త్యాగం చేసిన మహ వ్యక్తి, 60 ఏండ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష ను నెరవేర్చిన ధన్యురాలని, దానికి గుర్తుగా తెలంగాణ ప్రజలు దేశానికి ప్రధానిగా రాహుల్ గాంధీ ని చేసి వారి ఋణం తీర్చుకోవాలని కోరారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు కట్ట మల్లారెడ్డి, మెంచు చక్రయ్య, దరిపెల్లి వీరన్న, మరాఠి రామస్వామి,బద్దం వేంకట రెడ్డి,మహమూద్, విద్యాసాగర్, లావుడ్యా శ్రీధర్ గ్రామ శాఖ అద్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య, లింగాల రామచంద్రయ్య, బంటు క్రాంతి మండల కాంగ్రెస్ నాయకులు భూరెడ్డి సంజీవ రెడ్డి, లింగారెడ్డి, చంద్రారెడ్డి, బండపల్లి సాగర్,బంటు బద్రీ, నకెరకంటి వెంకన్న, అనంతుల శ్రీను,ఇమ్మిరెడ్డి లింగారెడ్డి,గాజుల వెంకటయ్య, నకెరకంటి మధు సోషల్ మీడియా కోఆర్డీనేటర్ బొల్క సైదులు యాదవ్ యువజన కాంగ్రెస్ నాయకులు ఇమ్మిరెడ్డి రాజబహుద్దూర్ రెడ్డి, బద్దం ప్రశాంత్,జటంగి గణేష్, కొంగల నరేష్, జలగం గౌతమ్,మరికంటి అశోక్,వీరబాబు,యాకస్వామి, వేల్పుల రఘు, ముడ్ మోహన్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



### సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా

# పుస్తకాలు పండ్లు, పంపిణీ..

**కూకట్‌పల్లి డిసెంబర్ 9 వెలుతురు:**
ఏఐసిసి అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని బాలాజీ నగర్ డివిజన్ జనతా నగర్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర జవహర్ బాల్ మంచ్ స్టేట్ కోఆర్డినేటర్ జిట్టా సునీల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ పాల్గొని విద్యార్థులతో కలిసి కేక్‌కట్ చేసి విద్యార్థులకు పుస్తకాలు, పండ్లు, కేక్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, గూడెపు నాగరాజు, గోపిశెట్టి రాఘవేంద్ర, గొట్టిముక్కుల వెంకటేశ్వరరావు, తుమ్ వేణు, కృష్ణ రాజ్ పుత్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జిట్టా రమ్యకృష్ణ, యూత్ కాంగ్రెస్ , ఎన్ ఎస్ యు ఐ నాయకులు జాంగిర్, శంకర్, రాహుల్ సింగ్ ,సుశీల్ యాదవ్, రవి, యశ్వంత్, ఇషు, లక్కీ, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

### రంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట

# సమగ్ర శిక్షణ ఉద్యోగుల ధర్నా

**రంగారెడ్డి జిల్లా, డిసెంబర్ 9,వెలుతురు:**
విద్యా శాఖలో పని చేస్తున్న సమగ్ర శిక్షణ ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే రాష్ట్ర ప్రభుత్వంలో ఉద్యోగులుగా నియమించాలని డిమాండ్ చేస్తూ సోమ వారం నాడు రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ వద్ద మహా ధర్నా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు, అలాగే తమను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం తమను ప్రభుత్వం వెంటనే ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ ఏ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



### సంస్థాన్ నారాయణపురం మండలానికి

# అంబులెన్స్(108) వాహనాన్ని కేటాయించండి

## బీసీ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్

**సంస్థాన్ నారాయణపూరం, వెలుతురు డిసెంబర్ 09:**
సంస్థాన్ నారాయణపూరం మండల కేంద్రంలో సోమవారం రోజున బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్ గారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సంస్థాన్ నారాయణ పూరం మండలానికి 108 అంబులెన్స్‌ను కేటాయించాలని కోరారు. నిత్యం ప్రమాదం జరుగుతూ సరైన సమయంలో వైద్యం దొరకక మృతి చెందడం జరుగుతుంది. అలాగే సంస్థాన్ నారాయణపూరం తండాలలో కనీసబస్సు సౌకర్యాలు లేవు అక్కడున్న గర్భిణీ స్త్రీలకు, ఇతరులకు ఏదైనా ప్రమాదం జరిగితే సరైన రవాణా సౌకర్యం కూడా లేవు. చౌటుప్పల్, నారాయణపూర్ మండలాల్లో ప్రమాదం ఒకేసారి జరిగితే అంబులెన్స్ నారాయణపురం మండలం రావడానికి మూడు గంటల పైగా పడుతుంది. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 213 నూతన 108 అంబులెన్స్‌ను ప్రారంభించడం జరిగింది.



అందులో నుండి సంస్థాన్ నారాయణ పురం మండలానికి ఒక 108 అంబులెన్స్ వాహనాన్ని కేటాయించే విధంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చొరవ తీసుకోవాలని బీసీ యువజన సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నామన్ని తెలుపారు.

### మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు

# అడిగితే అరెస్టులా..!

## తక్షణమే పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్..

## జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ

**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 09:**
తెలంగాణ రాష్ట్ర సర్పంచుల జేఏసీ పిలుపుమేరకు తాజా మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులను చెల్లించాలని అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతున్న సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణని, శేఖాపూర్ తాజా మాజీ సర్పంచ్ చిన్నారెడ్డని, మల్చేల్మా







తాండ సర్పంచ్ చందర్ చవాన్ ని, రాయిపల్లి "డి" తాజా మాజీ సర్పంచ్ విజయ్ ని, బూరిదిపాడు తాజా మాజీ సర్పంచ్ అబ్రహంని హైదరాబాద్ బయలుదేరకుండా ఇవాళ ఉదయం వాళ్ళ వాళ్ళ ఇంటిదగ్గర అరెస్టు చేసి జహీరాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించినారు. ఈ సందర్భంగా తట్టు నారాయణ మాట్లాడుతూ గ్రామ ప్రథమ పౌరులుగా సర్పంచులుగా ఐదు సంవత్సరాలు గ్రామ ప్రజలకు సేవ చేసి సొంత డబ్బులతో గ్రామ అభివృద్ధి పనులను చేసినారని, చేసిన పనుల డబ్బులను విడుదల చేయమని అడుగుతే చీటికిమాటికి ముందస్తు అరెస్టులు చేయడం గౌరవ సర్పంచులను అవమానించడమే అని ఇది మంచి పద్ధతి కాదని తక్షణమే పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



### తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణకు భారీగా

# తరలిన ఆల్విన్ కాలనీ డివిజన్ మహిళలు

**కూకట్‌పల్లి, డిసెంబర్ 9 వెలుతురు:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా విజయోత్సవ వేడుకల్లో భాగంగా సచివాలయంలో కొత్తగా ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అవిష్కరిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు ఆల్విన్ కాలనీ డివిజన్ నుండి డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం సుమారు ఎనిమిది వందల మంది మహిళా పొదుపు సంఘాల సభ్యులతో కలిసి కలిసి తరలి వెళ్లారు.

### రేపు ఆశా వర్కర్ల సమస్యలపై

# హెల్త్ డైరెక్టర్ ఆఫీస్ ముట్టడి

- కాంగ్రెస్ ఎన్నికల హామీలో భాగంగా 18 వేల వేతనం ఈ అసెంబ్లీ సమావేశాల్లో నిర్ణయించాలి
- బిఆర్ఎస్ నాయకులకు ఆశా వర్కర్ల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించే నైతిక హక్కు లేదు
- సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్

**చేవెళ్ళ వెలుతురు డిసెంబర్ 9:** ఆశ వర్కర్ల సమస్యలపై రేపు కోఠి లోని హెల్త్ డైరెక్టర్ ఆఫీసు ముట్టడి జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చేవెళ్ల నియోజకవర్గం లోని నాలుగు మండలాల ఆశా కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఇప్పుడు జరిగే శీతాకాల



అసెంబ్లీ సమావేశాలలో ఆశా కార్యకర్తలకు కాంగ్రెస్ నాయకులు ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన 18 వేల ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలి లేనిపక్షంలో అసెంబ్లీ ముట్టడిస్తాం. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆశా కార్యకర్తల సమస్యలపై ఆశా కార్యకర్తలు దాదాపు 25 రోజులు సమ్మె చేస్తే వారి సమస్యలపై స్పందించని బిఆర్ఎస్ నాయకులకు ఇప్పుడు వాళ్ల సమస్యలపై మాట్లాడే నైతిక హక్కు లేదని అన్నారు. ఆశా కార్యకర్తల సమస్యలను రాజకీయం చేయాలని బిఆర్ఎస్ నాయకులు చూస్తున్నారని మండిపడ్డారు.

### ఘనంగా కాంగ్రెస్ అగ్రనేత

# సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**పటాన్‌చెరు, వెలుతురు డిసెంబర్ 09:**
60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ గారి జన్మదిన వేడుకలను పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్



గారి నివాసంలో ఘనంగా నిర్వహించారు. కాట దంపతులు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఘనత సోనియా గాంధీ గారిది అని అన్నారు. ప్రతీ పేదోడికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. 4 కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ఘనత సోనియా గాంధీ గారిది అని గుర్తు చేసారు. రాష్ట్రంలో అన్ని వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

### రాచకొండలో తాగు, సాగు కోసం

# ప్రాజెక్ట్ నిర్మించాలి

**సంస్థాన్ నారాయణపూరం. వెలుతురు డిసెంబర్ 09:**
రాచకొండ రెవెన్యూ పరిధిలో సుమారు 32 వేల ఎకరాల విస్తీర్ణంలో వ్యవసాయం సాగు భూములు ఉన్నాయి. సుమారు రాచకొండ ప్రాంతంలో 30కి పైగా గిరిజన తండాలు



ఉన్నాయి. తండాలలోని గిరిజనుల కుటుంబాలు వ్యవసాయ పైనే వారి జీవనాన్ని కొనసాగిస్తున్నారు. పక్కనే ఇబ్రహీం పట్నం నియోజకవర్గ లోని ఇబ్రహీం పట్నం, మంచాలా మండలాలు, మునుగోడు నియోజకవర్గలోని సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్, గట్టుప్పల్,మర్రిగూడెం మండలాలు రైతులు వర్షాధారం పైనే ఆధారపడి సాగు చేస్తున్నారు. వర్షాలు లేక రైతు కుటుంబాలు పట్టణ ప్రాంతాల్లో అడ్డ కూలీలుగా మారుతున్నారు. రాచకొండ ప్రాంతంలో 6 టి.ఎం.సి.ల సాగు,త్రాగు నీటి ప్రాజెక్ట్ ను నిర్మాచి రైతు కుటుంబాలకు పరిష్కారం చూపాలని కోరుతూ సంస్థాన్ నారాయణపురం మండల తాహసీల్దార్ కార్యాలయంలో అఖిల పక్షం నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు వలిగొండ యాదయ్య,సూరపల్లి శివాజీ,చిలివేరు అంజయ్య, ఉప్పరగోని నగేష్, పాలాగోని భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కూతురి వివాహానికి పుస్తె మెట్టెలు అందజేసిన కాట శ్రీనివాస్ గౌడ్

**అమీన్‌పూర్, వెలుతురు డిసెంబర్ 09:** అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని జవహర్ నగర్ కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త శ్రీశైలం కూతురు వివాహానికి తనవంతు సహాయంగా పుస్తెమెట్టెలు అందజేసిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్

## మహాత్మా జ్యోతిబాపూలే విదేశీ విద్యా నిధి పథకం నిధులు విడుదల చేయాలి

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాసిన బీసీ నేత లింగంగౌడ్



**హైదరాబాద్, వెలుతురు, డిసెంబర్ 09:** వెనుకబడిన కులాల విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఉద్దేశించి ప్రవేశపెట్టిన మహాత్మ జ్యోతిబాపూలే ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకానికి నిధులు విడుదల చేయకపోవడంతో విదేశాల్లో విద్యను అభ్యసిస్తున్న బీసీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే నిధులు విడుదల చేసి ఆదుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి లేఖ రాసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం అమలవుతుందన్న ఆశతో విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు చేసి మరీ విదేశాల్లో తమ పిల్లలను వివిధ కోర్సుల్లో విదేశీ విద్యాలయాల్లో చేర్పించారని రెండు సంవత్సరాలుగా ఈ పథకాన్ని పట్టించుకునే నాథుడే కరువయ్యారు. బీసీ సంక్షేమ శాఖ ఒక అనాథ శాఖగా మారింది అని లింగంగౌడ్ ధ్వజమెత్తారు. బీసీ సంక్షేమ శాఖ నిర్లక్ష్య ధోరణితో విదేశాలకు వెళ్లిన విద్యార్థుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని ముఖ్యమంత్రి వెంటనే జోక్యం చేసుకొని నిధులు విడుదల చేయాలని ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి కి రాసిన లేఖలో పేర్కొన్నారు.

## మండల అదనపు విద్యాధికారికి సన్మానం

**వెలుతురు న్యూస్ సూర్యాపేట డిసెంబర్ 9:** ఇటీవల సూర్యాపేట మండల అదనపు విద్యాధికారి గా బాధ్యతలు చేపట్టిన శేషగాని శ్రీనివాస్ గౌడ్ ను కవి గాయకుడు, భవిష్య విద్యాసంస్థల ఎకానమిక్ డీన్ కొంపెల్లి దశరథ సోమవారం ఆయన కార్యాలయం లో



మర్యాదపూర్వకంగా కలిసి బోకే,శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా పనిచేసి ఎంతోమంది విద్యార్థులలో వెలుగులు నింపి ఆదర్శ ఉపాధ్యాయుడిగా నిలవడమే కాకుండా ప్రధానోపాధ్యాయుడిగా, గొప్ప పరిపాలన దక్షకుడు గా పదవికి వన్నె తెచ్చి నేడు మండల అదనపు విద్యాధికారి గా బాధ్యతలు చేపట్టడం సంతోషకరమన్నారు. తన తండ్రి, తాత శేషగాని లింగయ్య సైతం ఉపాధ్యాయ వృత్తిలో ఉండి ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. అదనపు విద్యాధికారి శేషగాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నాపై అభిమానంతో హైదరాబాదు నుంచి ప్రత్యేకంగా వచ్చి సన్మానించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నోబుల్ హైస్కూల్ కరస్పాండెంట్, భవిష్య విద్యాసంస్థల జిల్లా బాధ్యులు నామాల గురుమూర్తి, తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం (ట్రస్మ) పట్టణ అధ్యక్షులు శేషగాని నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

**వెలుతురు న్యూస్, సూర్యాపేట డిసెంబర్ 9:** సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో డీఆర్డీఏ ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యంగుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. దివ్యాంగుల దినోత్సవంలో ముఖ్యఅతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ పి రాంబాబు పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగులు అయినప్పటికీ కూడా వారు ప్రతిభలో ముందంజలో ఉన్నారని






కొనియాడారు. దివ్యాంగులు తమ పట్టుదలతో వివిధ రంగాల్లో ముందుకు వెళ్తున్నారని, దివ్యాంగులు శరీర లోపమే కానీ మానసికంగా, స్థిరమైన ఆరోగ్యం కలిగి ఉంటారని అదనపు కలెక్టర్ తెలిపారు. దివ్యాంగులైన కానీ వారు పనిచేసిన తీరు ను ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రశంసించారు . గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 100 రోజుల పని దినాలలో వంద రోజులు పూర్తిచేసిన దివ్యాంగులకు ప్రపంచ దివ్యంగుల దినోత్సవ సందర్భంగా సన్మానించారు. ఈ సందర్భంగా పని కల్పించిన ఏపీఓలకు, టి ఏ లకు, ఎఫ్ఏ లకు, ఈసీలకు సన్మానం ,ప్రశంసా పత్రాలు అదనపు కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పీ డీ వీవి అప్పారావు, డిప్యూటీ సీఈవో శిరీష, డిపిఓ నారాయణరెడ్డి, డిడబ్ల్యూఓ నరసింహారావు, అడిషనల్ డిఆర్డిఓ సెల్ఫ్ రామ్ సురేష్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సరస్వతి, డిపిఎంలు, ఎన్ఆర్జిఎస్ సిబ్బంది, పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లా కేంద్రంలో మానవ హక్కుల వేదిక

# 10వ రాష్ట్ర మహాసభల కరపత్రం ఆవిష్కరణ

**సూర్యాపేట డిసెంబర్ 9,వెలుతురు న్యూస్:** డిసెంబర్ 14 15వ తేదీల్లో అనంతపురంలో జరిగే ఉభయ తెలుగు రాష్ట్రాల మానవ హక్కుల వేదిక 10వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానవ హక్కుల వేదిక ఉమ్మడి జిల్లా అద్యక్షులు అక్కేనపల్లి వీరాస్వామి మాట్లాడుతూ "ప్రతి మనిషికీ ఒకే విలువ" అని బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన పిలుపుని సంస్థ మూడవ మహాసభలోనే అంతర్లీనం చేసుకుందన్నారు. బుద్ధుడి నుండి అంబేద్కర్ వరకు మానవహక్కుల దేశీయ మూలాలు వెతుక్కుంటూ, దేశ విదేశాలలో జరిగే హక్కుల ఉల్లంఘనలను ప్రశ్నించడం, వాటి గురించి పోరాడడం మానవ హక్కుల ఉద్యమ కర్తవ్యం అన్నారు. ఆ కర్తవ్యాన్ని ఈ మహాసభలలో పునరుద్ఘాటిస్తామన్నారు.

ఈ మహా సభల్లో వక్తలు ప్రధానంగా కుల గణన ఎందుకు అవసరం,బస్తర్ లో మానవ హక్కుల ఉల్లంఘనలు, ఎన్ ఈ పి 2020: కాషాయికరణ, కార్పొరేటీకరణ అంశాలపై సామాజిక విశ్లేషకుడు ఎస్.ఎన్. సాహు, మాజీ రాష్ట్రపతి కె.ఆర్. నారాయణ



ఓఎస్డి మాలిని సుబ్రహ్మణ్యం, స్వతంత్ర విలేఖరి కొప్పర్తి వెంకట రమణమూర్తి, చరిత్ర విశ్రాంత అధ్యాపకులు ప్రసంగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు చింతమల్ల గురువయ్య, బిఎంఎస్ రాష్ట్ర ఉపాధ్య క్షులు మాండ్ర మల్లయ్య యాదవ్, న్యాయవాదులు దరావత్ వీరేష్, బి.గోపి, కె.చంద్రకాంత్, బి.వేణు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోపాటు శారీర దృఢత్వానికి క్రీడలు ఎంతో అవసరం

### - డా.పెండెం కృష్ణ కుమార్

**చింతలచెరువు వెలుతురు డిసెంబర్ 09:** గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ విభిన్న పాత్రాభినయ కళాకారులు, 350 విభిన్న పాత్రదారులు, రచయిత, సమాజ సేవకులు, పర్యావరణవేత్త డా.పెండెం కృష్ణకుమార్ చింతల చెరువులోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు విచ్చేసి అవసరమైన ఆట వస్తువులు క్రికెట్ బ్యాట్, బాల్, రింగ్ బాల్స్ స్కిప్పింగ్ రోప్స్, మల్టిపుల్ గేమ్స్, చెస్ బోర్డ్ ఇతర ఆట వస్తుబవులు వాటర్ క్యాన్, మెడికల్ కిట్, పెద్ద గోడ గడియారం, వరల్డ్ మ్యాప్ ఇండియా మ్యాప్ తెలంగాణ మ్యాప్ లు మరియు అందరికి 15 కేజీల బరువు మోయగల రీయుజబుల్, వాషబుల్ క్లాత్ సంచులు అందచేశారు.

ఈ సందర్భంగా కృష్ణ కుమార్ మాట్లాడుతూ పాఠశాలలో



విద్యార్థిని, విద్యార్థులు వారి మానసికోల్లాసానికి విజ్ఞానం వికసించడానికి చదువు, విజ్ఞానముతో పాటు క్రీడలు శారీరక దృఢత్వంనకు, ఆరోగ్యముగా ఉండడానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని కాబట్టి ప్రతి ఒక్కరు విదిగా విద్యార్థిని విద్యార్థులు ఆటలు ఆడటం అలవర్చుకోవాలని మంచి జ్ఞానాన్ని సంపాదించి దేశభక్తిని పెంచుకొని భవిష్యత్తులో గ్రామానికి, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తేవాలని అన్నారు.

ఈ సందర్భంగా హెడ్మాస్టర్ ఆర్.సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత మన భారత దేశ రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది మురము గారిచే ప్రశంసలు పొంది రాష్ట్రపతి ఆహ్వానం మేరకు ఢిల్లీలో రాష్ట్రపతి భవన్ నందు 40 నిమిషాలు ప్రత్యేకంగా సమావేశం జరిపిన ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గిన్నిస్ బుక్‌లోకి నాలుగు సార్లు పొంది, ఎన్నో ప్రభుత్వ పాఠశాలలో సేవలందిస్తూ పర్యావరణము కొరకు 40,000 క్లాత్ బ్యాగులు తన సొంత నిధులతో ఇప్పటివరకు ఎన్నో సేవలు అందించి అన్ని తన సొంత నిధులతో చేయటం ఎంతో గొప్ప విషయమని కృష్ణకుమార్ ని అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపక బృందం ఆర్ రజిని, ఎండి మేహనజ్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బొజ్జ కోటమ్మ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**రామన్నపేట వెలుతురు న్యూస్ డిసెంబర్ 9:** రామన్నపేట మండలంలోని నీర్నిముల గ్రామానికి చెందిన టిఆర్ఎస్ మండల మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి బొజ్జ కోటమ్మ గారి భర్త బొజ్జ శ్రవణ్ కుమార్ అనారోగ్యంతో మరణించగా విషయం తెలిసిన వెంటనే మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఇంటికి వెళ్లి కుటుంబాన్ని కలిసి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పడం జరిగింది. అలాగే ఆ కుటుంబానికి ఏ ఆపద వచ్చినా తాను ఆదుకుంటానని, తెలియజేయడం జరిగింది. అలాగే టిఆర్ఎస్ మండల నాయకులు గ్రామ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి తమ వంతుగా ఆర్థిక సహాయం ఆ కుటుంబానికి 1.10.000 ఒక లక్ష పదివేల రూపాయలు




అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం. మాజీ ఎంపీపీ నీల దయాకర్. మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్. మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి. మాజీ ఎంపీటీసీలు గొరిగే నరసింహ. ఎండి అమీర్. నాయకులు ఎస్.కె చాంద్. గ్రామ శాఖ అధ్యక్షుడు బొల్లం సతీష్ నాయకులు ఆవుల నరేందర్, జాడ సంతోష్, మిర్యాల మల్లేశం, లవణం రాము, బొడ్డు అల్లయ్య ,ఆవుల శ్రీధర్, ఎండి అజాజ్, వల్లే లింగారెడ్డి, చిప్పలపల్లి రవి, బాసాని రాజు, ఎండి మోసాబ్, వల్లే శేఖర్ రెడ్డి, ఎండి అంజద్ ,కుక్కు సాయి, తరుణ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ ఇచ్చిన దేవత సోనియాగాంధీ

**వెలుతురు న్యూస్, సూర్యాపేట, డిసెంబర్ 9ర:** ప్రత్యేక తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీ అని కాంగ్రెస్ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు అన్నారు.సోమవారం సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అఖిలభారత కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షురాలు, తెలంగాణ రాష్ట్ర ప్రదాత సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి భారీ కేక్ కటింగ్ చేసి, మిఠాయిలు పంపిణీ చేసిన అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వర రావు మాట్లాడారు. తెలంగాణ సమాజం సోనియా గాంధీ ని ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని, నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల చిరకాల కోరిక తీర్చి, తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు భావితరాలకు తెలిపే విధంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం అయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన ఉత్సవాలను ఒక పండుగ లాగా జరుపుకుంటుంటే, బిఆర్ఎస్ నాయకులకు కంటగింపుగా ఉందని అన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ కి కృతజ్ఞతలు తెలపకపోగా అసెంబ్లీ నుండి పారిపోయిన ప్రతిపక్షం తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఉత్సవాల్లో చివరి రోజు సెక్రెటేరియట్ లో తల్లి ని ప్రతిబింబించే ఆహార్యంతో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తుంటే ఓర్వలేక పోతున్నారని



బిఆర్ఎస్ నాయకులను దుయ్యబట్టారు. అసెంబ్లీకి హాజరై టిఆర్ఎస్ పక్షం నాయకులు నిర్మాణాత్మక సలహాలు ఇవ్వాలని కోరారు. అభివృద్ధి కి అడ్డుపడితే చరిత్ర హీనులుగా మారిపోతారు అని అన్నారు. ఎవరు అడ్డుపడినా రాష్ట్ర అభివృద్ధి కి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని చకిలం రాజేశ్వర రావు అన్నారు. బిఆర్ఎస్ నాయకులు చెప్పే మాయమాటలు నమ్మవద్దని తెలంగాణ ప్రజలను ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్,జిల్లా యువజన అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, పోలగాని బాలు గౌడ్, చంచల శ్రీనివాస్,కరుణాకర్ రెడ్డి,గండూరి రమేష్, సాయి నేత, నరేందర్ నాయుడు, రావుల రాంబాబు, పందిరి మల్లేష్,ఆలేటి మాణిక్యం, కరీం, తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన సూర్యాపేట జిల్లా హెూం గార్డ్స్ ఆఫీసర్స్

**వెలుతురు న్యూస్, సూర్యాపేట డిసెంబర్ 9:** హెూంగార్డ్స్ తమకు గౌరవ వేతనం, ఇతర సదుపాయాలు పెంచినందుకు గాను కృతజ్ఞతగా సూర్యాపేట జిల్లా హెూమ్ గార్డ్స్ ఈరోజు ఇందిరమ్మ కాలనీ నందు ముఖ్యమంత్రి శ్రీ.ఎ.రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలభిషేకం చేశారు.

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి హెూంగార్డ్ జీతాలను పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని హెూంగార్డ్స్ చాలా సంతోషాన్ని వ్యక్తం చేస్తూ వారి వారి కార్యాలయాలలో పాలాభిషేకాలు చేశారు.

హెూంగార్డ్స్ పట్ల ఆత్మీయతను చాటుతూ, రాష్ట్ర ప్రభుత్వం కొన్ని కీలక నిర్ణయాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

హెూంగార్డుల దినభత్యం రూ. 921 నుండి రూ. 1000కి పెంపు.

వీక్లీ పరేడ్ అలవెన్స్ నెలకు రూ. 100 నుండి రూ. 200కి పెంపు.

విధుల నిర్వహణలో సహజమరణం పొందినా లేదా ప్రమాదవశాత్తు మరణం కలిగిన హెూం గార్డ్స్ కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేయడం.

ఇవేకాకుండా, ఆరోగ్యశ్రీ హెల్త్ స్కీమ్ ను హెూం గార్డ్స్ కు వర్తింపచేసే విషయాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

ఇవన్ని కూడ జనవరి నెల 2025 నుండి అమలు లోనికి వస్తాయి.

## టీయూడబ్ల్యూజే (ఐజేయు) కరీంనగర్ జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా టీవీ 9 సీనియర్ కరస్పాండెంట్ గాండ్ల సంపత్ ఏకగ్రీవంగా ఎన్నిక

**కరీంనగర్, వెలుతురు డిసెంబర్ 09:**
తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు) కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులుగా టీవీ9 సీనియర్ కరస్పాండెంట్ గాండ్ల సంపత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టీయూడబ్ల్యూజే ఎన్నికలలో భాగంగా జిల్లా వైస్ ప్రెసిడెంట్ కోసం కేవలం ఒకే ఒక్క నామినేషన్ దాఖలు కావడంతో సంపత్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఎన్నికల బాధ్యులు తనపై గౌరవం ఉంచి , ఏకగ్రీవం కోసం అందించిన సహాయ సహకారాలకు , అండగా నిలిచిన తోటి జర్నలిస్టులందరికీ సంపత్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. టీయూడబ్ల్యూజే జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన సంపత్‌ను పలువురు జర్నలిస్టులతో పాటు, మిత్రులు అభినందించారు. వైస్ ప్రెసిడెంట్ గా తన సారథ్యంలో జర్నలిస్టు సమస్య ల పరిష్కారం కోసం కృషి చేస్తానని సంపత్ తెలిపారు.





గాంధీ విగ్రహం నుండి రైల్వే స్టేషన్ మార్గంలో
## స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయండి..

- ప్రజావాణిలో సోమిడి వేణు ప్రసాద్ వినతి..

**కరీంనగర్ వెలుతురు డిసెంబర్ 09:** కరీంనగర్ స్మార్ట్ సిటీ పరిధిలోని గాంధీ విగ్రహం నుండి రైల్వే స్టేషన్ వరకు నూతనంగా నిర్మించిన రోడ్డు మార్గంలో స్పీడ్ బ్రేకర్లు, వైట్ లైనర్స్ ఏర్పాటు చేయాలని కోరుతూ బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు సోమిడి వేణు ప్రసాద్ ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఇక్కడి ప్రాంతంలో కొత్తగా నిర్మించిన రహదారిలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇప్పటివరకు దాదాపు ఆరుగురు మృత్యువాత పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ రహదారిలో అనేక పాఠశాలలు ఉన్నాయి, రహదారి మీదుగా పాఠశాలలకు వెళ్లే విద్యార్థిని విద్యార్థులకు అతివేగంగా వచ్చే వాహనాల వల్ల ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందన్నారు. ప్రధానంగా ఇక్కడి రహదారిలో పాఠశాలలున్న ప్రాంతంలోని రహదారిపై స్పీడ్ బ్రేకర్లు, వైట్ లైన్స్ ఏర్పాటు చేసి, ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా అధికారులను కోరారు.

ఆర్జీ వన్ ఏరియా నవంబర్ మాసంలో
## 114 శాతం సాధించిన బొగ్గు ఉత్పత్తి

**గోదావరిఖని, డిసెంబర్ 9(వెలుతురు):** ఆర్జీ వన్ ఏరియా నవంబర్ మాసంలో 114 శాతం ఉత్పత్తిని సాధించామని ఆర్జీ వన్ ఎస్ ఓ టూ జీయం గోపాల్ సింగ్ తెలిపారు. ఈ మేరకు ఆర్జీ వన్ జీయం కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆర్జీ వన్ డి జి



ఎం పర్సనల్ కిరణ్ బాబు తో కలిసి వన్ ఎస్ ఓ టూ జీయం మాట్లాడుతూ వార్షిక లక్ష్యంలో ఇప్పటివరకు 90 శాతం ఉత్పత్తిని సాధించి, టార్గెట్ కు కొంత వెనుకబడి ఉన్నామని తెలిపారు. మిగిలిన 115 రోజుల్లో టార్గెట్ ను ఛేదించే దిశగా అన్ని విభాగాల అధికారులు,ఉద్యోగుల సమిష్టి కృషితో లక్ష్య సాధన దిశగా అడుగులు వేస్తామని వెల్లడించారు. లక్ష్యసాధన దిశగా అన్ని విభాగాల అధికారులను,ఉద్యోగులను సమాయత్తం చేసే దిశగా ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని తెలిపారు. ఈ విలేఖరుల సమావేశంలో ఏజీఎం, ఐ ఈ డి, ఇంజనీరులు, ఏఐటీయూసీ ఆర్జీ వన్ కార్యదర్శి ఆరెల్లి పోషం,అధికారులు ధనలక్ష్మి బాయ్, భీమా, హనుమంత్ రావు,రాజన్న, పాల్గొన్నారు.

డబల్ బెడ్ రూమ్ ప్లాట్ నంబర్ అలాంటి చేసిన
## ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు

**గోదావరిఖని, డిసెంబర్ 9(వెలుతురు):** డబల్ బెడ్ రూమ్ ల ప్లాట్ నంబర్ అలాట్ చేసిన ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్లో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో లబ్ధిదారులు మాట్లాడుతూ తినడానికి తిండిలేని తమను కనుకరించి డబుల్ బెడ్ రూమ్లు కేటాయించిన తెలంగాణ ప్రభుత్వానికి, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్కు ధన్యవాదాలు తెలిపారు.





ఈ విలేఖరుల సమావేశంలో డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు బత్తుల రవీందర్,మద్దెల దేవేందర్, ఎమ్.సుజాత,వంగ అంజయ్య,రేష్మ, యూసుఫ్,సాంబశివ రావు, మహేందర్,ముత్యాల రమేష్,గుళ్ళ శారద, లక్ష్మీనారాయణ, శ్రీకాంత్, లింగయ్య,దిశెట్టి శ్రీనివాస్, పద్మ, టి.అనిత, సాహెరా బేగం, పాల్గొన్నారు. అనంతరం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ లబ్ధిదారులు గోదావరిఖని చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. డబుల్ బెడ్ రూమ్ ల కేటాయింపు పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ నినాదాలు చేశారు. టపాసులు కాల్చుతూ సంబరాలను చేసుకున్నారు.

# ప్రజల ఆత్మగౌరవం దెబ్బతీసేలా తెలంగాణ తల్లి విగ్రహం

- విద్య వైద్యాన్ని ప్రభుత్వం ఉచితంగా అందించాలి.

తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ సామాజిక ఉద్యమకారులు పంతంగి వీరస్వామి గౌడ్.



**వెలుతురు న్యూస్ సూర్యాపేట డిసెంబర్ 9:** తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం దెబ్బతీసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో ఏర్పాటుచేసిన తెలంగాణ తల్లి విగ్రహం నమూనా ఉందని తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సామాజిక తెలంగాణ ఉద్యమకారుడు, సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు, సావిత్రిబాయి పూలే జాతీయ విశిష్ట సేవా అవార్డు గ్రహీత పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా గత ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందిస్తే అందుకు భిన్నంగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల మనోభావాలకు విరుద్ధంగా తెలంగాణ తల్లి విగ్రహరూపు రేఖలను మార్చడం సరికాదన్నారు. ప్రస్తుతం ఏర్పాటు చేసిన విగ్రహం సాధారణ మహిళ వలే ఉందన్నారు. తెలంగాణ తల్లి అంటే దేవత మూర్తి రూపం ఉట్టిపడేలా ఉండాలని అన్నారు. ఈ విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరాలోచించాలని కోరారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, రైతులకు రుణమాఫీ, ప్రజలకు కావలసిన అన్ని సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్య, వైద్యాన్ని కూడా ప్రజలకు ఉచితంగా అందించాలని ప్రభుత్వాన్ని పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మేనిఫెస్టో లో చెప్పినట్లు తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజములు ఇస్తానని ఇంతవరకు అది అమలు చేయలేదని, తెలంగాణ రాష్ట్రం కోసం తన ప్రాణాలను సైతం ప్రణంగా పెట్టిన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించకపోవడం బాధాకరమని పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. వారికి పెన్షన్ మంజూరు చేయాలని, కుటుంబాలు రోడ్డున పడకుండా ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతులు పెంచడంతోపాటు వైద్యానికి అవసరమయ్యే యంత్రాలను అందుబాటులోకి తెచ్చి ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పలు గురుకుల పాఠశాలలో భోజనం నాణ్యత లేకపోవడం మూలంగా ఫుడ్ పాయిజన్ కావడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం స్పందించి నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అందించే మధ్యాహ్న భోజనం నాణ్యత లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్, రియల్ ఎస్టేట్ జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషోర్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి పాల సైదులు, జిల్లా కార్యదర్శి మందాడి గోవర్ధన్ గౌడ్, అయిత గాని మల్లయ్య గౌడ్, ఆకుల మారయ్య గౌడ్, ఖమ్మంపాటి అంజయ్య గౌడ్, రాపర్తి జానయ్య, పెగ పురం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 23న అంగరంగ వైభవంగా సింగరేణి ఆవిర్భావ వేడుకలు

**గోదావరిఖని, డిసెంబర్ 9(వెలుతురు):** సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఈనెల 23 తేదిన రామగుండం ఏరియా-1 లోని స్థానిక జవహర్ లాల్ నెహ్రూ క్రీడా మైదానం నందు సింగరేణి దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవముగా నిర్వహించబడును. ఈ సందర్భముగా ఈ క్రింద పేర్కొన్న కార్యక్రమములు నిర్వహించ బడును. గృహ శోభ పోటీలు, ఈనెల 19 తేదిన పర్యావరణ సహిత పచ్చదనంతో ఆహ్లాదకరమైన గృహములు అనగా కంపెనీ క్వార్టర్స్ మాత్రమే పోటీలు నిర్వహించబడును. పోటీలలో పాల్గొను ఆసక్తి గల ఉద్యోగులు తమ పేరు, క్వార్టర్ నెం,సెల్ ఫోన్ నెం తదితర వివరములను ఆర్జీ-1 జీయం కార్యాలయం లోని సింగరేణి సేవా సమితి కార్యాలయం నందు నమోదు చేసుకొనగలరు. దీపాలంకరణ పోటీలు, 20 తేదీన మహిళలకు యువతులకు సాయంత్రం 4.00 గంటలకు ఆర్.సి.ఓ.ఏ క్లబ్ నందు దీపాలంకరణ పోటీలు నిర్వహించబడును. ఆటల పోటీలు 21వతేదీన మధ్యాహ్నం 3.00 ఆటల పోటీలు మహిళలకు మాత్రమే సింగరేణిలో పని చేయుచున్న ఉద్యోగులకు, గృహిణులకు, వారి పిల్లలకు, యువతులకు, సింగరేణి ప్రభావిత, పరిసర ప్రాంత మహిళలకు వివిధ ఆటల పోటీలు స్థానిక జీయం కాలనీ గ్రౌండ్ నందు 3.00 గంటల నుండి నిర్వహించబడును. 23వ తేదిన,సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భముగా జవహర్ లాల్ నెహ్రూ క్రీడా మైదానం నందు ఉదయం 9.00 గంటలకు జెండా ఆవిష్కరణ, వివిధ డిపార్ట్ మెంట్స్ స్టాల్స్, సింగరేణి సేవా సభ్యులచే ఏర్పాటు చేసిన తెలంగాణ రుచుల తిను బండారముల స్టాల్స్ ప్రారంభించబడును. సాయంత్రం 6.30 ని నుండి సింగరేణి దినోత్సవ వేడుకలు అత్యంత వైభవముగా పలు సాంస్కృతిక కార్యక్రమములతో పాటు ఉత్తమ ఉద్యోగులకు సన్మానం, ఉత్తమ సేవా సభ్యులకు జ్ఞాపికలు, పలు పోటీలలో పాల్గొన్న విజేతలకు బహుమతుల ప్రదానం అందజేయబడును. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని సింగరేణి ఉద్యోగులు, యూనియన్ ప్రతినిధులు, అధికారులు, సింగరేణి ప్రభావిత ప్రాంత మరియు పారిశ్రామిక ప్రాంత ప్రజలు ఈ కుటుంబ సభ్యులతో హాజరయి సంస్థకు సంబంధించిన తెలంగాణ వంటకాలను రుచి చూసి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని సింగరేణి అధికారులు కోరారు.

# దళిత విద్యార్థులకు అందని ద్రాక్షలా వ్యవసాయ విద్య

నారపాక అశోక్, భారతీయ జనతా పార్టీ యువ నాయకులు జగిత్యాల జిల్లా





**జగిత్యాల జిల్లా వెలుతురు డిసెంబర్ 09:** జగిత్యాల జిల్లాలోని కోరుట్లలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న వ్యవసాయ కళాశాలలో ప్రవేశాల కోసం నోటిఫికేషన్ ఇప్పించాలని గౌరవ జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత గారికి ప్రజావాణిలో వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కొడిమ్యాల మండల పార్టీ కార్యదర్శి పొనుగంటి రమణారావుతో కలిసి నారపాక అశోక్ మాట్లాడుతూ 2023సంవత్సరంలో గత ప్రభుత్వం జగిత్యాల జిల్లాకు తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ కళాశాల మంజూరు చేసి వెంటనే ప్రవేశాలకు నోటిఫికేషన్ ఇచ్చి 2023 డిసెంబర్ నెలలో కోరుట్ల పట్టణంలోని అల్లమయ్య గుట్ట ఎస్సీ హాస్టల్ బిల్డింగ్లో ప్రారంభించి, బీఎస్సీ అగ్రికల్చర్ మొదటి సంవత్సరం తరగతులను నిర్వహిస్తున్నారని, నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఅవగాహన లోపంతో గురుకులాలను అంధకారంలోకి నెట్టివేస్తూ షెడ్యూల్ కులాల విద్యార్థులకు ఉన్నత విద్యను అందని ద్రాక్షగా మారుస్తున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. 2024 – 2025 విద్యా సంవత్సరానికు సంబంధించి అర్థ సంవత్సరం పూర్తి అవుతున్నా కూడా ఇప్పటివరకు అడ్మిషన్ల కోసం నోటిఫికేషన్ ఇవ్వడం లేదని దీని ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని షెడ్యూల్ కులాలకు చెందిన విద్యార్థినిలందరికీ ఉన్నత విద్యను దూరం చేసినట్లు అవుతుందన్నారు.ప్రవేశాల ప్రకటన ఆలస్యం చేయడం నిమ్నజాతి వర్గాలను అణచివేయాలనే రెడ్డి కుల, అగ్రవర్ణాల కుట్రలో భాగమే అని దళిత సమాజం భావించక తప్పదని, గత ప్రభుత్వం అధికారం కోల్పోయి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి, ప్రభుత్వం ఏర్పడి నేటికీ సంవత్సరం పూర్తి అవుతున్నా కూడా ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖకు ఇప్పటివరకు మంత్రి లేకపోవడం ఈ శాఖను రేవంత్ రెడ్డి తన దగ్గర పెట్టుకొని కావాలనే గురుకుల వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నాడని ఆరోపించారు. వెంటనే మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ జరిపి ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ కు మంత్రిని నియమించాలని గురుకులాల పైన శ్రద్ధ వహించి సంపూర్ణ సమాచారం తెప్పించుకొని సౌకర్యాలను మెరుగుపర్చాలని డిమాండ్ చేశారు. 2024 – 2025 విద్యా సంవత్సరమునకు సంబంధించి ఇప్పటికే ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు మహాత్మా జ్యోతిబాపూలే వ్యవసాయ కళాశాల కరీంనగర్ వంటి కాలేజీలలో అడ్మిషన్ ప్రక్రియ పూర్తి అయిపోయిందని తక్షణమే ప్రభుత్వం స్పందించి జగిత్యాల జిల్లాలో తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలో నడుస్తున్న వ్యవసాయ కళాశాలకు ప్రవేశాల ప్రకటన విడుదల చేసి విద్యార్థుల బంగారు భవిష్యత్ కి పునాదులు వేయాలని లేకపోతే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవికి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రవేశాలకు ఇప్పటికే చాలా ఆలస్యం జరిగిందని ప్రభుత్వ అసమర్ధతతో మరింత ఆలస్యం జరిగితే జరిగే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ప్రభుత్వాన్ని నారపాక అశోక్ హెచ్చరించారు.

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**గోదావరిఖని, డిసెంబర్ 9(వెలుతురు):** కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో సోమవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు, ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ కొలిపాక సుజాత, నాయకులు దిటి బాలరాజు, గట్ల రమేష్, హాజరై సోనియా గాంధీ జన్మదిన కేకును వారి చేతుల మీద కట్ చేసి జన్మదిన వేడుకల్లో ఘనంగా నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ..... నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ తెలంగాణకు దేవత అని కొనియాడారు. తెలంగాణ సాధన కోసం జరుగుతున్న పోరాటంలో అనేక మంది త్యాగాలు, ప్రాణ త్యాగాలు గమనించి, చలించిపోయి, తెలంగాణ రాష్ట్రం ఇస్తానని ప్రకటించి, ఇచ్చిన మాట ప్రకారం ప్రత్యేక రాష్ట్రాన్ని సోనియా గాంధీ ఇచ్చి మాట నిలబెట్టుకున్న దేవత అని తెలిపారు. ఆమెకు ప్రధాన మంత్రి పదవి అవకాశం వచ్చినా పదవి త్యాగం చేసి ప్రధాన మంత్రిగా మన్మోహన్ సింగ్ కు అవకాశం ఇచ్చి గొప్ప నేత్రి సోనియా గాంధీ అని అన్నారు.గత సంవత్సరం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీ పథకాల హామీ నెరవేర్చడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, దాని అనుబంధ సంఘాల నాయకులు ఎండి ముస్తఫా, సుతారి లక్ష్మన్ బాబు, నాయిని ఓదెలు, కొప్పుల శంకర్, బొమ్మక రాజేష్, రాచకొండ కోటేష్, తాళ్లపల్లి యుగేందర్, సాంబ మూర్తి, దూళికట్ల సతీష్, కొటమ్ సతీష్, ఆడెపు రవి, సన్నీ, గడ్డం శేఖర్, పంజా శ్రీనివాస్, బొంతల లచ్చన్న, మీసాల సతీష్, రాజి రెడ్డి, భూషణ్, ఇంద్ర ఓదెలు, కుంట సది, పరుపాక శంకర్, మద్దెల శ్రీనివాస్, చొప్పరి శ్రీనివాస్, రాము, తిరుపతి రెడ్డి, బెండెమ్ రాజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గడ్డం సతీష్, అరిఫ్, రామ స్వామి, అశోక్ లతోపాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఉత్తమ పురస్కారాలు అందుకున్న ఉద్యోగులను అభినందించిన జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ టీ.రఘునాథ స్వామి

**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వెలుతురు డిసెంబర్ 09:** రాష్ట్ర టి.బి. శిక్షణ మరియు ప్రదర్శన కేంద్రం, ఎర్రగడ్డ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ కార్యక్రమాధికారి పురస్కారాన్ని అందుకున్న డాక్టర్ శ్రీదేవి, జిల్లా కార్యక్రమాధికారి – NTEP మరియు NVBDCP, గారిని జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ టీ. రఘునాథ స్వామి గారు అభినందిస్తూ సన్మానించారు. ఈ సందర్భంగా, సిద్దార్థ వేదిక, ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కాంప్లెక్స్, అంతాయిపల్లిలోని మొదటి అంతస్తు సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, "ఇది మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ విభాగానికి గర్వకారణమైన క్షణం" అని తెలిపారు. "మా జిల్లా అన్ని అంశాల్లో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలవాలని ఆశిస్తున్నాను. అన్ని కార్యక్రమాధికారులు మరియు సిబ్బంది ఇలాంటి పురస్కారాలను తీసుకురావడానికి కృషి చేయాలి" అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పద్మావతి (జిల్లా కార్యక్రమాధికారి – టి.డి. మినీ హెచ్లు), డాక్టర్ సరస్వతి (జిల్లా టీకా కార్యక్రమాధికారి), డాక్టర్ చంద్రికల (జిల్లా కార్యక్రమాధికారి – PCPNDT), డాక్టర్ కౌశిక్ (జిల్లా కార్యక్రమాధికారి – ఎన్సీడీ), డాక్టర్ వెంకట్ నరేశ్ (సహాయ కార్యక్రమాధికారి), శ్రీమతి మంజుల రెడ్డి (జిల్లా కార్యక్రమాధికారి – NHM) అందరూ ఉద్యోగులు పాల్గొని డాక్టర్ శ్రీదేవి గారిని అభినందించారు.

## మరింత ఆలస్యం కానున్న
# టీజీపీఎస్సీ గ్రూప్ 3 ఫలితాలు
### అభ్యర్థులకు తప్పని సుదీర్ఘ నిరీక్షణ

హైదరాబాద్,డిసెంబర్9(వెలుతురు న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్స్ పరీక్షల ఫలితాలు, పోస్టుల భర్తీ ప్రక్రియను అవరోహణ క్రమం నిర్వహించాలని టీజీపీఎస్సీ బోర్డు నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే తొలుత గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు అక్టోబరు 21 నుంచి 27 వరకూ జరిపారు. ఆ తర్వాత గ్రూప్–3 పరీక్షలు నవంబరు 17, 18 తేదీల్లో జరిగాయి. గ్రూప్ 2 పరీక్షలు డిసెంబర్ 15, 16 తేదీల్లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పరీక్షల మాదిరిగాకాకుండా ఫలితాలను మాత్రం రివర్స్ విధానంలో విడుదల చేసేందుకు కమిషన్ సిద్ధం అవుతుంది. అంటే తొలుత గ్రూప్ 1 ఫలితాలు విడుదల చేసి, అందులోని పోస్టులన్నీ భర్తీ చేశాక.. గ్రూప్ 2 ఫలితాలు విడుదల చేసి.. ఆ పోస్టులు కూడా పూర్తిగా భర్తీ చేపట్టాలని భావిస్తుంది. ఆ తర్వాతే గ్రూప్ 3 ఫలితాలు విడుదల చేయాలని నిర్ణయించింది. బ్యాక్‌లాక్‌లకు చెక్ పెట్టేందుకే ఈ విధానాన్ని అనుసరించనున్నట్లు టీజీపీఎస్సీ చెబుతుంది. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో రీలింక్విష్‌మెంట్ విధానం అమల్లో లేనందున, మెరిట్ ఉన్న నిరుద్యోగ అభ్యర్థులు అవకాశాలు కోల్పోకూడదన్న ఉద్దేశంతో ఈ విధానాన్ని అమలు చేసేందుకు సిద్ధమవుతుంది. దీనిలో భాగంగానే ఉన్నత కేటగిరీ పోస్టుల తరువాత కింది కేటగిరీ పోస్టుల భర్తీ చేపట్టాలని. తద్వారా బ్యాక్‌లాగ్‌ను నివారించవచ్చని కమిషన్ భావిస్తోంది.ఇప్పటికే గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల మూల్యాంకన ప్రక్రియ ప్రారంభమైంది. ఫిబ్రవరిలోగా వీటి ఫలితాలు ప్రకటించాలని, అనంతరం ధ్రువీకరణ పత్రాల పరిశీలన పూర్తిచేసి, తుది ఫలితాలు ప్రకటించేందుకు ఏర్పాట్లు చేస్తుంది. మార్చి నాటికి గ్రూప్ 1 నియామక ప్రక్రియ ముగించి, వెనువెంటనే గ్రూప్ 2 ఫలితాలు ప్రకటించాలని భావిస్తుంది. ఆ తర్వాతే గ్రూప్ 3 ఫలితాలు రానున్నాయి. గ్రూప్ 3లో 1388 పోస్టుల భర్తీ కోసం మూల్యాంకన ప్రక్రియ త్వరలో ప్రారంభం కానుంది. మొత్తంగా వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి గ్రూప్స్ 1, 2, 3 పోస్టుల నియామకాలన్నీ పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# విగ్రహంపై కావాలనే కొందరు రాజకీయం
### పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్

హైదరాబాద్,డిసెంబర్9(వెలుతురు న్యూస్): తెలంగాణ తల్లి విగ్రహాన్ని కావాలనే కొందరు రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్. తెలంగాణ తల్లి విగ్రహం.. అచ్చం తెలంగాణ ఆడపడుచు, తల్లి మాదిరిగా ఉందన్నారు. నిజమైన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా ఉందన్నారు. దయచేసి దీన్ని రాజకీయం చేయవద్దని సూచన చేశారు. రూపుదిద్దుకున్న తెలంగాణ విగ్రహం శాశ్వతంగా ఉండేలా అవసరమైతే చట్టం తేవాలని ప్రభుత్వానికి



విజ్ఞప్తి చేశారు. మరోవైపు తెలంగాణకు సోమవారం (డిసెంబర్ 9) ప్రత్యేకమైన రోజుగా వర్ణించారు టీపీసీసీ చీఫ్. ఒకటి పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదినం రోజు, 2009 డిసెంబర్ 9న తెలంగాణ ప్రక్రియ ప్రారంభించిన రోజుగా ఇదేనని గుర్తు చేశారు. తెలంగాణలో ఇవాళ చరిత్రాత్మకమైన రోజుగా వర్ణించారు. రాష్ట్ర ప్రజల తరపున సోనియాగాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాసనమండలి ఆవరణంలో మీడియాతో మాట్లాడారాయన. ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహానికి మద్దతు తెలుపుతున్నామని తెలిపారు. వాస్తవాలు ప్రతిబింబించే విధంగా విగ్రహాలు రూపకల్పన చేయడం బాగుందన్నారు. తెలంగాణ ప్రజల జీవన విధానాన్ని ప్రతిబింబించే విధంగా విగ్రహం ఉంది. ముమ్మాటికీ తెలంగాణ సంస్కృతికి దర్పణం పడుతుందన్నారు. బీజేపీ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తల్లి శిల్పి, తెలంగాణ ప్రకృతి, సంప్రదాయాలను ప్రతిబింబించారన్నారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ఈ రూపం మార్చకూడదు, అలా చేస్తే ప్రాముఖ్యత కోల్పోతుందన్నారు. టీఎస్ కంటే టీజీ బాగుందని వెల్లడించారు.మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహంలో హస్తం ఆశీర్వదిస్తుందనే భావించాలన్నారు. సోనియాగాంధీ బర్త్ డే నాడు తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించాలని అప్పట్లో పార్లమెంట్‌లో కోరామని గుర్తు చేశారు.

# రేవంత్ దుశ్చర్యకు తెలంగాణ కన్నీళ్లు
### స్వలాభం కోసం తెలంగాణ తల్లి రూపురేఖల్ని మార్చడం బాధాకరం
### ఉద్యమతల్లిని కాంగ్రెస్ తల్లిగా మార్చారు : ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, డిసెంబర్9 (వెలుతురు న్యూస్): తెలంగాణ తల్లి రూపురేఖల్ని మార్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించడం దురదృష్టకరమన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ దుశ్చర్యకు తెలంగాణ తల్లి కన్నీళ్లు పెడుతుందని తెలిపారు. ఉద్యమ తల్లిని నేడు కాంగ్రెస్ తల్లిగా మార్చారని విమర్శించారు. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని రహదారిలో ఏర్పాటు చేసి.. తెలంగాణ తల్లి అని చెబుతున్న విగ్రహాన్ని చెరసాలలో ఏర్పాటు చేస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ తల్లిని తాము తిరస్కరిస్తున్నామని వెల్లడించారు. కోట్లాది మంది తెలంగాణ బిడ్డల్లో స్ఫూర్తి నింపిన తెలంగాణ తల్లి రూపురేఖలను మార్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బతుకమ్మతో



పువ్వులను పూజించే సంస్కృతి తెలంగాణలో తప్ప ప్రపంచంలో మరెక్కడా లేదని తెలిపారు. తెలంగాణ తల్లి నుంచి బతుకమ్మను దూరం చేశారని మండిపడ్డారు. బతుకమ్మను మాయం చేయడం దురదృష్టకరమని చెప్పారు. బతుకును ఆగం చేశారని, బతుకమ్మను మాయం చేశారని ధ్వజమెత్తారు. తెలంగాణ తల్లికి నివాళులు అర్పించాలి అనుకుంటే గన్ పార్క్ దగ్గర ముక్కు నెలకు రాయాలన్నారు. ఉద్యమకారులపై తుపాకీ ఎక్కు పెట్టినందుకు తెలంగాణ తల్లికి నివాళులర్పించే హక్కు సీఎం రేవంత్ రెడ్డికి లేదని చెప్పారు.

# అదానీతో సీఎం రేవంత్‌రెడ్డి చీకటి ఒప్పందాలు
### రాహుల్ అదానీతో వ్యతిరేకిస్తే.. రేవంత్ అదానీతో జట్టు
### మేము అక్రమాలను బయటపెడతామనే అడ్డుకుంటున్నారు : మాజీ మంత్రి హరీశ్‌రావు



హైదరాబాద్, డిసెంబర్9 (వెలుతురు న్యూస్): అదానీ దొంగ అని, అవినీతి చేసిందని రాహుల్ గాంధీ తిడితే, రేవంత్ రెడ్డి ఇక్కడ చీకటి ఒప్పందాలు చేసుకుంటున్నాడని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. శాసనసభలోకి వెళ్లకుండా ప్రతిపక్ష నాయకులను అడ్డుకొని అరెస్టులు చేయడం పట్ల హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు. అదానీతో వేలకోట్ల రూపాయలు ఒప్పందాలు చేసుకుంటడు. ఇదెక్కడి న్యాయమన్నారు. వివిధ మార్గాల్లో ప్రతిపక్షాలు నిరసనలు తెలుపుతుంటే అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. అక్రమ సంబంధాలు, చీకటి ఒప్పందాలు బయట పడుతాయని ప్రతిపక్షాన్ని సభలోకి రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు.సభ ఏకపక్షంగా జరిపే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అదానీతో చీకటి ఒప్పందం బయటపడిందని, మేము ప్రశ్నిస్తామని భయపడుతున్నరు అని హరీశ్‌రావు తెలిపారు. మమ్మల్ని సభలోకి రాకుండా ఎందుకు ఆపుతున్నావు రేవంత్ రెడ్డి, పార్లమెంట్‌లో రాహుల్, ప్రియాంకలు అదానీ, మోడీ బాయి బాయి అనే స్లోగన్స్ తో టీషర్ట్స్ వేసుకున్నరు. మేము ఇక్కడ అదే విధంగా మీ చీకటి ఒప్పందాన్ని ప్రశ్నిస్తే తప్పేంటి..? నువ్వు తప్పు చేసినవు కాబట్టే మేం ప్రశ్నిస్తామని మీరు భయపడుతున్నారని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.





# రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో 52 ఫిర్యాదులు
### - తక్షణమే పరిష్కారం చేయాలని కలెక్టర్ ఆదేశం

వెలుతురు, రంగారెడ్డి జిల్లా, డిసెంబర్ 9: ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డిసంబంధిత అధికారులను ఆదేశించారు.

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చినప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, డీఆర్ఓ సంగీతతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు ప్రతి సోమవారంనిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (52) ఫిర్యాదులు వచ్చాయని, వాటినివెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలనిసూచించారు.

రెవెన్యూ శాఖ - 45 , ఇతర శాఖలకు -07, మొత్తం 52 దరఖస్తులు అందాయి.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు,మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.అనంతరం జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి శాఖల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫైల్స్ పెండింగ్ పెట్టకుండా నిబంధనల ప్రకారం పనుల చేయాలని అన్నారు. పెండింగు పనులను ముందుగా పరిష్కరించాలని, కింది స్థాయిలో శాఖ పని తీరును పరిశీలించి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేసి పనులు పెండింగులో లేకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు.

# తెలంగాణలో పౌరసేవలు మరింత సులభతరం
### సరికొత్త మొబైల్ యాప్ ను అందుబాటులోకి
### యాప్ ద్వారా పౌరులకు సేవలను మరింత చేరువ

హైదరాబాద్,డిసెంబర్9(వెలుతురు న్యూస్):

తెలంగాణ ప్రజలు ఇంటి నుంచే పౌరసేవలు పొందేందుకు వీలుగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందుకోసం ప్రత్యేకంగా మీసేవ యాప్‌ను ఐటీశాఖ సిద్ధం చేసింది. ఈ యాప్ ద్వారా దాదాపు 150 రకాల పౌర సేవలను పొందవచ్చు. హైదరాబాద్ మెట్రో స్టేషన్లు, షాపింగ్ మాల్స్, కలెక్టరేట్లు వంటి రద్దీ ప్రాంతాల్లో ఇంటరాక్టివ్ కియోస్క్ ద్వారా కూడా ప్రజలు పౌర సేవలు పొందవచ్చు. డిజిటల్ చెల్లింపులు, అప్లికేషన్లు, సర్టిఫికెట్‌లు ప్రింట్ తీసుకునే అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తోంది. మీసేవలో తెలంగాణ ప్రభుత్వం కొత్త సర్వీసులను చేర్చింది. దివ్యాంగుల గుర్తింపు కార్డులు, వృద్ధుల సంక్షేమ కేసుల పర్యవేక్షణ, సదరం సర్టిఫికెట్ల జారీ, టూరిజం హోటల్స్, ప్యాకేజీల బుకింగ్, పర్మిట్ల రెన్యూవల్, కొత్తవి జారీ చేయటం, వాల్టా చట్టం కింద చెట్ల తొలగింపు, తరలించేందుకు అనుమతులకు సంబంధించిన సర్వీసులను మీసేవలో చేర్చింది. ఈ నిర్ణయంతో ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే బాధ తప్పింది.

గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్‌నెట్ విప్లవానికి రేవంత్




ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రూ.300కే ఇంటర్‌నెట్ కనెక్షన్ అందుబాటులోకి తీసుకు రానుంది. లక్షల ఇళ్లకు దశలవారీగా ప్రభుత్వం ఇంటర్ నెట్ సౌకర్యం కల్పించనుంది. ఈ కనెక్షన్ తీసుకుంటే వర్చువల్ నెట్‌వర్క్‌తో పాటు.. టెలిఫోన్, తెలుగు ఓటీటీలను ప్రజలు చూడటానికి వీలుంటుంది. మొదటి దశలో నారాయణపేట, సంగారెడ్డి, పెద్దపల్లి జిల్లాల్లోని 2,096 పంచాయతీల్లో దీన్ని అమలు చేయనున్నారు. ఈ కనెక్షన్ తీసుకుంటే ప్రతి ఇంట్లో ఉన్న టీవీనే కంప్యూటర్‌గా మారుతుందని అధికారులు చెబుతున్నారు. 20 ఎంబీపీఎస్ స్పీడ్‌తో కనెక్షన్ ఇస్తారని చెబుతున్నారు. ఈ కనెక్షన్ ద్వారా చెల్లింపులు కూడా చేయవచ్చని.. గ్రామంలోని అన్ని కార్యాలయాలకు, స్కూళ్లకు కూడా కనెక్షన్ ఇవ్వనున్నట్లు అధికారులు వివరిస్తున్నారు. టీవీనే కంప్యూటర్‌గా మారుతుంది కాబట్టి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే అవకాశముంది.

ఈ కనెక్షన్ తీసుకునేవారితో హైదరాబాద్ నుంచే ముఖ్యమంత్రి నేరుగా మాట్లాడే వీలు కలుగుతుందని.. అధికారులు చెబుతున్నారు. ప్రతి గ్రామంలోనూ జంక్షన్లు, ఇతర చోట్ల కూడా అత్యాధునిక సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి.. ఫైబర్ నెట్‌తో అనుసంధానం చేయబోతున్నారు. ఇవి ప్రతి పోలీస్ స్టేషన్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానమవుతాయని అధికారులు వివరిస్తున్నారు.

# తెలంగాణ ప్రజల ఆకాంక్షలే మాకు ముఖ్యం

- ఎక్కడైనా తల్లికి కిరీటం ఉంటుందా
- తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీ
- సోనియా గాంధీ లేకుంటే మరో జన్మలో కూడా తెలంగాణ వచ్చేది కాదు : మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- విగ్రహ ఏర్పాటు, రూపకల్పనపై అసెంబ్లీలో మంత్రుల వివరణ

హైదరాబాద్,డిసెంబర్9(వెలుతురు న్యూస్): తెలంగాన తల్లి రూపం, విగ్రహ ఏర్పాటుపై సిఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనపై అసెంబ్లీలో వాడీవేడీ చర్చ సాగింది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రులు అన్నారు. సోనియా గాంధీ లేకుంటే మరో జన్మలో కూడా తెలంగాణ వచ్చేది కాదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ..ఇది తెలంగాణ రాష్ట్ర ప్రకటన రోజు.. నాలుగు కోట్ల ప్రజల కోరిక తీరిన రోజు అని అభివర్ణించారు. ఈ విషయాన్ని సభలో ప్రతిపక్ష నేత గతంలో స్వయంగా ప్రకటించారని గుర్తుచేశారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ రోజున ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు. గత పదేళ్లలో నీళ్లు, నిధులు, నియామకాలు ఏమీ రాలేదని చెప్పారు. అమ్మలాంటి తెలంగాణ తల్లిని ఆవిష్కరించుకుంటున్న ఈరోజు.. సభకు వచ్చి శుభాకాంక్షలు చెప్పేది పోయి.. బయట నిరసనలు చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. వారికి తెలంగాణపై ప్రేమ లేదని, సొంత ఎజెండాతో పనిచేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ తల్లి అంటే దేవతలా కాదు– మన ఇంట్లో అమ్మలా ఉండాలని తెలిపారు. తెలంగాణ తల్లి రూపంపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్ కు లేదని మంత్రి కోమటి రెడ్డి అన్నారు. తెలంగాణ రాదనుకున్న సమయంలో నాలుగుకోట్ల మంది ప్రజల ఆకాంక్ష నెరవేర్చి తల్లి సోనియా గాంధీ అన్నారు. తెలంగాణ ఇచ్చిన దేవతకు శుభాకాంక్షలు తెలిపారు. ఈరోజు చరిత్రలో నిలిచి పోయిన రోజు అన్నారు. మా ముద్దు బిడ్డ శ్రీకాంతాచారి ఎల్బీనగర్ చౌరస్తాలో కాల్చుకుని జై తెలంగాణ అనే నినాదంతో నాలుగు రోజులు మృత్యువుతో పోరాటం చేసి మృతి చెందాడని అసెంబ్లీలో గుర్తు చేసుకున్నారు. ఇవాళ చరిత్రలో నిలిచిపోయే రోజు.. మన ఆస్తిత్వనికి ప్రతికలైన వ్యవసాయం చేసుకునే తల్లిని ఇవ్వాల తెలంగాణ తల్లి రూపంలో గౌరవించుకునే సందర్భం అని మంత్రి అన్నారు. నాకు తెలంగాణ అంటే ఎక్కడ లేని అభిమానం అందుకే 11 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేశా అన్నారు. 3 సంవత్సరాలు మంత్రి పదవిని అనుభవించే అవకాశం ఉన్న రాజీనామా చేసిన తర్వాత మళ్ళీ అటు వైపు చూడలే అన్నారు. మిలియన్ మార్చ్‌లో రబ్బర్ బులెట్స్ తగిలినా వెనక్కి తగ్గలేదన్నారు. ఇన్ని చేసిన తర్వాత కూడా రాష్ట్రాన్ని అప్పులపాలు చేయడమే కాదు.. మన తల్లిలాంటి తల్లి లేకుండా కిరీటాలతో, వజ్ర వైడుర్యాలతో ఉన్న తల్లిని తీస్తారా అని కామెంట్స్ బాధాకరం అన్నారు. తెలంగాణ తల్లి అంటే చాకలి ఐలమ్మ లాగో, మన పల్లెటూరి తల్లిలాగో ఉంటుందని భావిస్తే.. ఇదేంటి ఇలా ఉందని పించిందన్నారు. మన పోరాటాలు, ఉద్యమాలు, శ్రమజీవులకు ప్రతీకలైన వ్యవసాయం చేసుకునే మన తల్లిలాగ ఉండాలని ఇవ్వాల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నూతన తెలంగాణ తల్లిని ఆవిష్కరించిందని తెలిపారు. తెలంగాణ అంటే ఆత్మగౌరవం, స్వేచ్ఛా, చైతన్యం.. కానీ, గత పదేండ్లలో జరిగిన సంఘటనలు మనకు మాయని మచ్చల్లా వెంటాడుతున్నయన్నారు. అందుకే, ఇప్పుడు తెలంగాణ అస్థిత్వాన్ని సరైన స్థానంలో నిలబెట్టాల్సిన



అవసరం ఏర్పడిందని తెలిపారు. ఈ క్రమంలోనే మన అస్థిత్వానికి ప్రతీకలు, నిజాయితీకి నిలువుటద్దాలు, కష్టానికి ప్రతిరూపాలైన వ్యవసాయం చేసుకునే స్త్రీమూర్తిని.. పోలిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించామన్నారు. తెలంగాణ తల్లి నమూన విడుదల చేయగానే.. తలపై కిరీటం లేదు, మెడలో నెలకెస్ లేదు, వంటికి పట్టుచీర లేదు.. తెలంగాణ అస్థిత్వాన్ని ఆగం చేస్తున్నరని కొందరు కామెంట్స్ చేస్తున్నారని మండిపడ్డారు. మన తల్లికి కిరటం లేదు.. మన తల్లికి మెడలో నెక్లేస్ లేదు.. అచ్చ తెలంగాణ మహిళను పోలి ఉంటే ఆస్తిత్వం దెబ్బతిందా? అని ప్రశ్నించారు. కిరీటం లేదని అమ్మను అమ్మ కాదంటమా? ఇదెక్కడి వాదన అని అసెంబ్లీలో కోమటి రెడ్డి మండిపడ్డారు. మంత్రిగా.. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాయకునిగా.. నేను వాళ్లకు ఒక మాట చెప్పదల్చుకున్న అన్నారు. రాజకీయ ఎదుగుదల కోసం తెలంగాణ పేరు తొలగించుకునే అవకాశవాద పార్టీ కాదు కాంగ్రెస్ అన్నారు. రాజకీయాల కోసం తెలంగాణను తీసేసి బీఆర్ఎస్ అని పెట్టుకున్నవాళ్లకి తెలంగాణ గురించి మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. ఈ రాష్ట్రంలో పార్టీ పేరుకు ముందు తెలంగాణ అని రాసుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని తెలిపారు. ఇకపోతే తెలంగాణ రావడానికి కారణం సోనియా గాంధీ అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. తెలంగాణ చిహ్నంలో మార్పు జరగలేదన్నారు. తెలంగాణ గీతాన్ని రూపొందించి అధికారికంగా ఉపయోగిస్తున్నట్లు వివరించారు. గతంలో ఉన్న విగ్రహాలు పార్టీకి సంబంధించినవని చెప్పారు. తెలంగాణ తల్లి విగ్రహం ప్రభుత్వపరంగా లేదని పేర్కొన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయంలో ఏర్పాటు చేస్తున్నామని..

రాష్ట్ర ప్రజల భావోద్వేగాలకు అనుగుణంగా రూపకల్పన చేసినట్లు చెప్పారు. ఇటీవల వరదలు వస్తే కేంద్రం కేవలం రూ.400 కోట్లు



ఇచ్చిందని విమర్శించారు. కేంద్రం నుంచి నిధుల సాధనకు అందరం కృషి చేయాలని పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. సొంత అజెండాతో తెలంగాణ తల్లి విగ్రహం చుట్టూ రాజకీయాలు చేస్తున్నారని మంత్రి సీతక్క విమర్శించారు. తమ ప్రభుత్వం రూపొందించిన విగ్రహంలో రాష్ట్ర ప్రజల అస్తిత్వం, ఆత్మగౌరవం, పోరాటం, శ్రమైక జీవనరూపం, ఆశీర్వాదం కలగలిసిన నిండైన రూపముందని చెప్పారు. శాసనసభలో సీతక్క మాట్లాడారు. 'తెలంగాణ తల్లి విగ్రహాన్ని మారుస్తున్నామంటూ భారాస, భాజపా నేతలు మాపై విమర్శలు చేస్తున్నారు. గత పదేళ్లలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎక్కడైనా అధికారికంగా ఆవిష్కరించారా? కేటీఆర్ సోదరికి దేవతా విగ్రహ రూపాన్ని ఇస్తే ఎలా ఉంటుందో అలా పెట్టుకొని దాన్ని రాష్ట్ర ప్రజలపై రుద్దారు. నేడు మేం తెలంగాణ బిడ్డల అస్తిత్వానికి అనుగుణంగా ఉండేలా విగ్రహాన్ని రూపొందించాం. గుండెల నిండా పాడుకునే 'జయజయహే తెలంగాణ' పాటను రాష్ట్ర గీతంగా ఏర్పాటుచేయాలనే ఆలోచన గత పాలకులకు రాలేదు. నేడు మేం చేస్తుంటే అడ్డుకుంటున్నారు. ఉద్యమ సమయంలో టీజీ అని.. అధికారంలోకి వచ్చాక టీఎస్ అని మార్చారు. అప్పుడు భాజపా మాట్లాడలేదు. పార్టీ పేరులో తెలంగాణ పదాన్ని తొలగించారు. ఇప్పుడు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పెట్టిన విగ్రహాన్ని చూస్తుంటే మా అక్కాచెల్లెళ్లను చూసినట్లే ఉంది. తెలంగాణ మహిళలు మట్టి బిడ్డలు.. ఆ శ్రామిక తత్వానికి ప్రతిరూపంగా రూపొందించాం' అని సీతక్క అన్నారు.

# టంగ్‌స్టన్ మైనింగ్‌కు వ్యతిరేకంగా తమిళనాడు అసెంబ్లీ తీర్మానం

మధురై, డిసెంబర్9(వెలుతురు న్యూస్): తమిళనాడు రాష్ట్రంలోని మధురై నగరంలో టంగ్‌స్టన్ మైనింగ్‌కు వ్యతిరేకంగా ఆ రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేసింది. వాటర్ రిసోర్స్ మినిస్టర్ దురై మురుగన్ ఈ తీర్మానాన్ని అసెంబ్లీ ప్రవేశపెట్టారు. కేంద్ర సర్కారును ఈ తీర్మానం తీవ్రంగా విమర్శించింది. తమిళనాడు అభ్యంతరాలను లెక్కచేయకుండా కేంద్రం మధురైలో టంగ్‌స్టన్ మైనింగ్‌కు అనుమతులు ఇచ్చిందని మండిపడింది.అసెంబ్లీలో తీర్మానానికి ఆమోదం లభించడానికి ముందు దీనిపై తీవ్ర వాదోపవాదాలు జరిగాయి. చివరకు ఆ తీర్మానానికి సభ ఆమోదం లభించింది. కేంద్ర ప్రభుత్వం మధురై నగరంలోని టంగ్‌స్టన్ గనులను తవ్వడానికి వేదాంత గ్రూప్‌కు అనుమతి ఇచ్చింది. దీనిపై అక్కడి ఆరిట్టపట్టి వాసులు ఆందోళనకు దిగారు. మైనింగ్‌ను అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. దాంతో రాష్ట్ర సర్కారు మైనింగ్‌కు వ్యతిరేకంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపింది.

## బాక్స్‌లో నిద్రపోవచ్చు!

బస్‌స్టాండ్, రైల్వే స్టేషన్, విమానాశ్రయాల్లో లాంజ్‌ల్లో విశ్రాంతి తీసుకోవడం సర్వసాధారణమే. అమెరికాలోని వాషింగ్టన్ డూల్స్ ఎయిర్‌పోర్టులో విశ్రాంతి తీసుకోవడానికి ఓ



ప్రదేశం ఉంది. కానీ దాన్ని లాంజ్ అనకూడదు. దాని పేరు 'స్లీప్‌బాక్స్'. ఎందుకంటే సాధారణ లాంజ్‌ల తరహాలో ఉండదు. పేరుకు తగ్గట్టే చిన్న పెట్టెల తరహాలో ఉంటుంది ఒక్కరే నిద్రపోవడానికి జాగా ఉంటుంది. కానీ అందులో ఎంటర్‌టైన్‌మెంట్‌కీ ఏ ఢోకా ఉండదు. వైఫై, టీవీ ఉంటాయి. ఫ్లయిట్ మారాల్సి వచ్చినప్పుడు దీన్ని అద్దెకు తీసుకుంటే విశ్రాంతితో పాటు వినోదం కూడా లభిస్తుంది. టీవీ, వైఫైలతో కోరుకున్నంత సేపు ఉండవచ్చు. కంపాక్ట్ రూమ్స్‌కు గంటకు 25 డాలర్లు(రూ.1800), స్టాండర్డ్ గదుల కోసం గంటకు 35 డాలర్లు (దాదాపు రూ.2500) చెల్లించాల్సి ఉంటుంది.

## ఇలా చేద్దాం ఆదా!

అమెరికన్ డాలర్‌కూ, భారతీయ రూపాయికీ మధ్య వ్యత్యాసం రోజురోజుకూ పెరిగిపోతోంది. కానీ, దీని ప్రభావం విదేశీ పర్యటనలకు వెళ్ళాలనుకుంటున్న భారతీయుల మీద పెద్దగా కనిపించకపోవడం విశేషమే. ఇంకా తమ విదేశీ యాత్రల కోసం పూర్తి ప్రణాళిక వేసుకోని వారికోసం కాక్స్ అండ్ కింగ్స్ ట్రావెల్ ఆపరేటింగ్ సంస్థ రిలేషన్‌షిప్స్ హెడ్ కరణ్ ఆనంద్ అందిస్తున్న టిప్స్:

**గ్రూపే బెస్ట్:** అంతర్జాతీయ పర్యాటక గమ్యాలకు బుకింగ్ చేసుకుంటున్నప్పుడు, గ్రూప్ టూర్లను ఎంపిక చేసుకోండి. దీనివల్ల మీ ట్రిప్ ఖర్చు బాగా తగ్గుతుంది. వ్యక్తిగత టూర్లకీ వీటికీ తేడా ఏమిటంటే, గ్రూప్ టూర్లలో... వసతి, రవాణా, బ్రేక్‌ఫాస్ట్, టూర్ మేనేజర్, వివిధ ప్రదేశాలకు ప్రత్యేకంగా చేరుకొనే సదుపాయం... ఇలా మీకు ఎన్నో సౌకర్యాలు కలిసి ఉంటాయి. అన్ని సౌకర్యాలూ కలిసి ఉన్న గ్రూప్ టూర్ల వల్ల మీకు ఆదా అయ్యే మొత్తాలను భోజనాలకూ, షాపింగ్‌కూ, ఖాళీ సమయాల్లో ఇతర కార్యకలాపాలకూ ఖర్చు పెట్టుకోవచ్చు.

**ముందే చెల్లించండి:** విదేశీ ప్రయాణ ఖర్చుల్ని తగ్గించుకోవాలంటే, ముందుగానే బుకింగ్స్ చేసుకోవాలి. చెల్లింపులు కూడా ముందే జరిపెయ్యాలి. చాలామంది ముందు బుకింగ్ చేసుకొని తరువాత చెల్లించవచ్చని భావిస్తూ ఉంటారు. ఈలోపల విదేశీ మారకద్రవ్యంలో వచ్చిన తేడా కారణంగా వసతి, భోజనాలు, సైట్ సీయింగ్, టికెట్ బుకింగ్ లాంటి వాటిపై అదనపు మొత్తాలు చెల్లించాల్సి రావచ్చు. ప్యాకేజీకి అయ్యే మొత్తాన్ని ముందే చెల్లించడం వల్ల తరువాత ధరల్లో మార్పులు వచ్చినా వాటి ప్రభావం ఉండదు.

**గో ఇన్‌డైరెక్ట్:** ఏ గమ్యానికైనా నేరుగా చేరుకొనే విమానాల ఛార్జీలు అదే మార్గంలో నడిచే ఇన్‌డైరెక్ట్ విమానాల కన్నా సాధారణంగా ఎక్కువగా ఉంటాయి. ఉదాహరణకు, హైదరాబాద్ నుంచి నేరుగా లండన్‌కు విమానంలో వెళ్ళడానికి బదులు, దుబాయ్ మీదుగా లండన్ వెళ్తే, మొత్తం ఛార్జీల్లో 10 నుంచి 15 శాతం ఆదా అవుతుంది.



ఓ సాహసయాత్రే...

# సలేశ్వరం పయనం!

**ఆ పురాతన ఆలయాన్ని చేరుకోవాలంటే.. గుండెల్లో కాస్తంత ధైర్యం నింపుకోవాలి. సాధారణంగా గుడి అంటే నిత్యం పూజలు, నైవేద్యాలు సహజం. కానీ, ఆ ఆలయం కేవలం ఏడాదిలో ఐదు రోజులు మాత్రమే తెరచి ఉంటుంది. ఆ తలుపులు తెరుచుకోవాలంటే మళ్ళీ ఏడాది వేచిచూడాల్సిందే. అక్కడికి చేరుకోవడం ఆషామాషీ వ్యవహారం కాదు. అడుగడుగునా పొంచి ఉన్న ప్రమాదాలతో ఓ సాహసయాత్రను తలపిస్తుంది. ఆ ప్రదేశానికి వెళ్ళాలంటే ఆసక్తి ఒక్కటే చాలదు, గుండె ధైర్యం కూడా పుష్కలంగా ఉండాలి. ప్రకృతి రమణీయతను సంతరించుకున్న సలేశ్వరం సాహసయాత్ర విశేషాలే ఈ వారం టూరిజం..!**

సలేశ్వరం శ్రీశైలం దగ్గరలోని ప్రకృతి రమణీయతతో అలరారుతున్న ఓ యాత్రా స్థలం. చారిత్రక ప్రాముఖ్యత, ఆధ్యాత్మిక చింతన కలబోసిన ప్రదేశం. శ్రీశైలం అడవులలోని ఆదిమవాసి యాత్రా స్థలంగా ఇది పేరుగాంచింది. ఇక్కడ ఏడాదికోసారి బృహత్తరమైన జాతర జరుగుతుంది. ఈ జాతర ఉగాది వెళ్ళిన తర్వాత మొదలవుతుంది. చివరిగా సలేశ్వరం గుట్ట వరకే వాహనాలు వెళ్తాయి. అక్కడి నుంచి నడుచుకుంటూ వెళ్లాల్సిందే. సలేశ్వరం ఆలయాన్ని చేరుకోవాలంటే దాదాపు ఆరు కిలోమీటర్లు గుట్టలు, లోయలలో నడవాలి. మధ్యలో మోకాళ్ళ పర్వతం అనే గుట్ట వస్తుంది. దానిని ఎక్కడం చాలా కష్టం. గుట్టల మధ్యలో అందమైన జలపాతాలు, గుహలు కనువిందు చేస్తాయి. దట్టమైన అటవీప్రాంతం కావటంతో ఎక్కువ మంది కాస్తంత భయంతోనే ఈ ప్రాంతానికి వస్తారు. అయితే, కొండకోనల అందాలు ఆ భయాన్ని ప టా పం చ లు చేస్తాయి.

### వింత అనుభవాల పరిచయం!

కాలినడకన వెళ్లే దారిలో ముందుగా గుహలో ఉన్న పురాతన లింగాకారం కనిపిస్తుంది. ఇక్కడ సంవత్సరంలో నాలుగు రోజులు మాత్రమే లోపలకు అనుమతి ఉంటుంది. ఇక్కడే స్వచ్ఛమైన నీటి సవ్వడులతో పరవళ్లుతొక్కే జలపాతాలు దర్శనమిస్తాయి. చల్లటి వాతావరణం, చుట్టూ పచ్చదనంతో నిండిన అటవీ ప్రాంతాన్ని చూస్తే జీవితంలో మర్చిపోలేని ఓ మధురానుభూతిని మనసులో దాచుకోవచ్చు. సలేశ్వర ఆలయాన్ని ఆరవ శతాబ్దిలో నిర్మించినట్టు చరిత్రకారులు చెబుతున్నారు. ఎంతో చరిత్ర కలిగిన ఈ ప్రాంతంలో వేసే ప్రతి అడుగూ ఎన్నో వింత అనుభవాలను పరిచయం చేస్తుంది. గుండం చేరిన తర్వాత అక్కడి దృశ్యం చాలా అందంగా కనిపిస్తుంది. తల పైకెత్తి ఆకాశం వైపు చూస్తే, చుట్టూ ఎత్తయిన కొండలు, దట్టమైన అడవి. గుండంలోని నీరు చల్లగా, స్వచ్ఛంగా ఉంటాయి. అనేక వనమూలికలతో కలిసిన ఆ నీరు ఆరోగ్యానికి చాలా మంచిదని ప్రజల విశ్వాసం. గుండం ఒడ్డు పైన తూర్పు ముఖంగా రెండు గుహలు ఒకదానిపై ఒకటి ఉంటాయి. పై గుహనే ముందు చేరుకోవచ్చు. ఆ గుహలోనే ఓ లింగాకారపు రాతిప్రతిమ ఉంటుంది. స్థానిక చెంచులే పూజారులుగా వ్యవహరిస్తారు. కింద గుహలోనూ అదే ప్రతిమ ఉంటుంది. ఆలయం ముందుభాగంలో వీరభద్రుడు, గంగమ్మలుగా చెప్పుకునే పురాతన రాతి విగ్రహాలు కనువిందు చేస్తాయి. సలేశ్వరం జాతర ఏడాదికోసారి వేసవిలో ఐదు రోజులు జరుగుతుంది. అక్కడికి వచ్చే ఔత్సాహికులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా కొంత మంది దాతలు ఉచిత భోజన, వసతులు ఏర్పాటు చేస్తుంటారు. 17వ శతాబ్దం చివరిలో ఛత్రపతి శివాజీ సలేశ్వర క్షేత్రంలో ఆశ్రమం పొందినట్లు చరిత్ర చెబుతుంది.







### హర్రర్ సినిమా గుర్తుకొస్తుంది!

అక్కడి నుంచి కొంత దూరం వెళితే రోడ్డుకు ఎడమ పక్కన నిజాం కాలపు శిధిలావస్థలో ఉన్న భవనాలు కనిపిస్తాయి. నిజాం రాజు అక్కడి ప్రకృతి అందాలకు ముగ్ధుడై, వందేళ్ళకు పూర్వమే అక్కడ వేసవి విడిది నిర్మించుకున్నాడట! అందుకే ఆ ప్రదేశాన్ని పరహాబాద్ అంటారు. అంటే, అందమైన ప్రదేశం అని అర్థం. దట్టమైన అడవిలో ఈ పురాతన భవన సముదాయాలను చూస్తే ఎవ్వరికైనా హర్రర్ సినిమా గుర్తుకొస్తుంది. ఈ ప్రాంతంలో పులులు ఎక్కువగా సంచరిస్తుండడంతో 1973లో కేంద్రప్రభుత్వం టైగర్ ప్రాజెక్టును ఇక్కడ ఏర్పాటుచేసింది. మన దేశంలో ఉన్న అతిపెద్ద పులుల సంరక్షణా కేంద్రాలలో ఇదొకటి. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ నిర్వహణలోని టైగర్ సఫారీ ద్వారా నల్లమల అడవిలో స్వేచ్ఛగా తిరగాడే జంతువుల్నీ పర్యాటకులు వీక్షించవచ్చు. ఈ జోన్ నుంచి మన్నూరు, బలనేరు మండలం దావాగు, లింగాల నుంచి సలేశ్వరానికి మూడు నడకదారులున్నాయి.

### సలేశ్వరం చేరుకోవడానికి మార్గాలు

1. హైదరాబాద్ వైపు నుండి సలేశ్వరం వచ్చే భక్తులు నేరుగా శ్రీశైలం బస్సు ఎక్కి ఫర్హాబాద్ చౌరస్తా దగ్గర దిగితే సరిపోతుంది. అక్కడ నుండి బస్సులు. ఆటోల రాంపూర్ చెంచు పెంట వరకు ప్రయాణించవచ్చు.
2. తెలంగాణ వైపు నుండి వచ్చే భక్తులకు అచ్చంపేట, నాగర్ కర్నూలు బస్ డిపోల నుండి సలేశ్వరంకు నేరుగా బస్సులు అందుబాటులో ఉంటాయి.
3. శ్రీశైలం వైపు నుంచి వచ్చే భక్తులు హైదరాబాద్ బస్సు ఎక్కి ఫర్హాబాద్ చౌరస్తా దగ్గర దిగి సలేశ్వరం చేరుకోవచ్చు.
4. మరో మార్గం లింగాల మండలం అప్పాయిపల్లి మీద గా ఉంది. ట్రాక్టర్ల ద్వారా గిరిజ గుండాల వరకు అతి కష్టంమీద చేరుకొని అక్కడ నుంచి ఎనిమిది కిలోమీటర్లు కాలినడకన ప్రయాణం చేస్తే సలేశ్వరం చేరుకోవచ్చు.

### ఇలా వెళ్లాలి?

శ్రీశైలం వెళ్లే దారిలో మన్ననూర్ అనే ఊరు వస్తుంది. అక్కడి నుంచి 1012 కిలోమీటర్ల దూరం వెళితే రోడ్డు పక్కగా సలేశ్వరం బోర్డు కనిపిస్తుంది. ఆ బోర్డులో చూపించే మార్గం గుండా పది కిలోమీటర్లు వెళ్తే సలేశ్వరం లోయ వస్తుంది. అక్కడే వాహనాలను ఆపాల్సి ఉంటుంది. లోయలో ఐదు కిలోమీటర్లు నడిస్తే ఆకాశగంగను తలపించే జలపాతం, గుహలు కనిపిస్తాయి. అదే సలేశ్వర క్షేత్రం. అలాగే, నిజాం విడిది ప్రదేశం నుంచి ఎడమవైపు 22 కిలోమీటర్ల దూరం వెళ్లిన తర్వాత సలేశ్వరం బేస్ క్యాంపు వస్తుంది. అక్కడ వాహనాలను పార్కింగ్ చేసుకోవచ్చు. అక్కడి నుంచి సలేశ్వరం అనే జలపాతం చేరుకోడానికి రెండు కిలోమీటర్ల దూరం నడవాల్సి ఉంటుంది.

## ఆధునిక సౌకర్యాలు ఆకట్టుకునే ప్యాకేజీలు

అందుబాటులో ఉన్న వనరులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ తెలంగాణ పర్యాటకశాఖ దినదిన ప్రవర్ధమానంగా వెలుగొందుతోంది. టూరిస్టులకు సకల సౌకర్యాలు కల్పించి సంస్థ అభివృద్ధికి పాటుపడేందుకు అధికారులు, సిబ్బంది పూర్తి స్థాయిలో కృషిచేస్తున్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సహకారంతో ఆయా ప్రాంతాల్లోని పర్యాటక ప్రదేశాలను సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ఒకసారి వస్తే.. మళ్లీ మళ్లీ రావాలనే విధంగా పర్యాటకుల సేవలో తరిస్తున్నారు. శాఖాపరంగా ఆయా ప్రాంతాలను సందర్శించేందుకు వచ్చే టూరిస్టులకు మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు సంస్థ చేపట్టే కార్యక్రమాలపై విస్తృతంగా ప్రచారం చేపడుతున్నారు. హాస్పిటాలిటీ సౌకర్యంతోపాటు రవాణా, తదితర అంశాలపై దృష్టి సారించి ఎప్పటికప్పుడు ముందుకుసాగుతూ ప్రగతి పథంలో దూసుకెళ్తున్నారు.

### పర్యాటకుల సేవలో..

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో 36 హరిత హోటళ్లు, 8 ప్రాంతాల్లో రోడ్డు పక్కన సౌకర్యాలు కల్పిస్తుండడంతోపాటు 41 టూరిస్టు బస్సులు, 85 పడవలతో బోటింగ్, 3 ప్రాంతాల్లో లేజర్ షోలు నిర్వహిస్తోంది. మొత్తం 41 ఏసీ ఓల్వో బస్సులు, నాన్ హైటెక్ బస్సులు, ఏసీ హైటెక్ బస్సులు, మినీ బస్సుల్లో టూరిస్టులను ఆయా ప్రాంతాలకు తీసుకెళ్లి వస్తున్నారు.

### ఏసీ ఓల్వో బస్సులు

పర్యాటకులకు మెరుగైన సేవలందించడంలో భాగంగా కొన్ని నెలల క్రితం 2 ఏసీ ఓల్వో కొత్త బస్సులను కొనుగోలు చేశారు. వీటిని గతేడాది జూన్ నుంచి హైదరాబాద్ షిరిడీ, హైదరాబాద్ నుంచి తిరుపతి వెళ్లే ప్యాకేజీలకు వినియోగిస్తున్నారు. 15 సీట్ల పరిమితి కలిగిన ఏసీ మినీ బస్సును నవంబర్‌లో కొనుగోలు చేసి నిర్ణీత సంఖ్య కలిగిన పర్యాటకులకు ఎంగేజ్ చేస్తూ నడిపిస్తున్నారు. తెలంగాణలోని ఆయా ప్రాంతాల్లోని పర్యాటక ప్రదేశాలతోపాటు శబరిమల లాంటి దైవ సన్నిధానాలకు వెళ్లేందుకు ఆసక్తి కలిగిన భక్తులకు ముందుస్తు బుకింగ్ మేరకు తగిన ధరలతో అందిస్తున్నారు.

### ప్యాకేజీలు

గతంలో ఉన్న వాటికి భిన్నంగా సరికొత్త ప్యాకేజీలను ప్రారంభించి పర్యాటకులు, భక్తులను ఆయా ప్రాంతాలు, దర్శనీయ స్థలాలకు తీసుకెళుతున్నారు. ప్రధానంగా కొన్ని నెలలుగా హైదరాబాద్‌తెలంగాణ టెంపుల్‌టూర్, హైదరాబాద్‌ఊటీకూర్గ్ ప్యాకేజీ, హైదరాబాద్‌కాళేశ్వరం ఇరిగేషన్ స్పెషల్ ప్యాకేజీ, హైదరాబాద్ లక్నవరంబొగత వాటర్‌ఫాల్స్, వరంగల్‌లక్నవరంబొగత వాటర్‌ఫాల్స్, హైదరాబాద్‌కుంతల వాటర్‌ఫాల్స్, హైదరాబాద్‌నాగార్జున సాగర్ శ్రీశైలం హైదరాబాద్(రోడ్ కమ్ రివర్)ప్యాకేజీలను ప్రారంభించి విజయవంతంగా కొనసాగిస్తున్నారు.

### ప్రతిష్టాత్మకంగా థాయిలాండ్ ప్యాకేజీ

తెలంగాణ పర్యాటకుల కోసం రాష్ట్ర టూరిజం శాఖ గతేడాది థాయిలాండ్ ప్యాకేజీ ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. ఇందులో 7 దేశాల యాత్రతో టూర్ నిర్వహించారు. టూరిజంశాఖకు సంబంధించిన ఏసీ మినీ బస్సులో తెలంగాణ థాయిలాండ్ యాత్రను చేపట్టారు. యాత్ర డైరెక్టర్ జయభారతి ఆధ్వర్యంలో గతేడాది ఫిబ్రవరి 11 నుంచి మార్చి 8వ తేదీ వరకు(సుమారు 25 రోజులు) తెలంగాణలోని వివిధ ప్రాంతాలకు చెందిన పర్యాటకులు థాయిలాండ్‌కు వెళ్లి వచ్చారు. ఇండియా, బంగ్లాదేశ్, మయన్మార్, థాయిలాండ్, లావోస్, వియత్నాం, కాంబోడియా దేశాలను సందర్శించారు.

### టూరిజం ప్రమోషన్లు

రాష్ట్రంతోపాటు దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఆయా ప్రభుత్వాల ఆధ్వర్యంలో కొనసాగిన టూరిజం ప్రమోషన్లకు ఇక్కడి అధికారులు తెలంగాణలోని పర్యాటక ప్రాంతాలు, వాటి విశిష్టత, రవాణామార్గాలు, సంస్కృతి సంప్రదాయాలను వివరించారు. మొత్తం 67 ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాల్లో అధికారులు పాల్గొన్నారు.

### ప్రత్యేక కార్యక్రమాలు

రాష్ట్రంలోని పలు జలాశయాల్లో వాటర్ స్పోర్ట్స్ బోట్లు, మెకనైజ్డ్, పాంటూన్, డీలక్స్, స్పీడ్, జెట్ స్ట్రీమ్ బోట్ల ద్వారా పర్యాటకులను ఆకట్టుకుంటున్నారు. గోల్కొండ కోట, వరంగల్ కోట, కరీంనగర్‌లోని ఎలగందల్ కోట వద్ద లేజర్, లైటింగ్‌షోలు నిర్వహిస్తున్నారు.




వీటితోపాటు జయశంకర్ భూపాలపల్లి జిల్లా అడవుల్లో ఎకో టూరిజం, బతుకమ్మ, బోనాల పండుగ విశిష్టతను తెలియజేసే విధంగా ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారు.

### కొనసాగుతున్న ప్రాజెక్టులు

సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో రూ. 15.97 కోట్లతో మల్టీ పర్పస్ ఆడిటోరియాన్ని నిర్మిస్తున్నారు. కరీంనగర్ ఎల్ఎండీ వద్ద రూ. 15.17 కోట్లతో థీమ్‌పార్కు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కిన్నెరసాని వద్ద రూ.10.77 కోట్లతో వన్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని అభివృద్ధి చేశారు. వీటితోపాటు కొత్తగూడెంలో రూ.12.36 కోట్లతో నిర్ణీత రేట్లతో కూడిన హోటల్‌ను నిర్మిస్తున్నారు. రూ.3.26 కోట్లతో రామప్పలో ధ్యాన కేంద్రాన్ని, రూ.7.20 కోట్లతో నాగార్జునసాగర్ వద్ద పర్యాటకులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారు.

### హైదరాబాద్‌లో చేపడుతున్న పనులు

కేంద్ర ప్రభుత్వ పథకమైన స్వదేశ్ దర్శన్ కింద భాగ్యనగరంలోని పలు పర్యాటక, చారిత్రక ప్రదేశాలను అభివృద్ధి చేశారు. రూ. 99.42కోట్లతో కుతుబ్‌షాహీ హెరిటేజ్ పార్కు, పైగా సమాధి, హయత్ బక్షి మసీదు, రేమండ్స్ సమాఽధులను అభివృద్ధి చేస్తున్నారు.

### పర్యాటకుల సంఖ్య పెరిగింది

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత స్వదేశీ, విదేశీ పర్యాటకులు ఆయా ప్రాంతాల్లోని చారిత్రక ప్రదేశాలు, ఆలయాలను సందర్శించేందుకు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. టూరిజంశాఖ అందుబాటులో ఉంచిన బస్సుల్లో సెలవులు, పండుగ రోజుల్లో కుటుంబసభ్యులతో కలిసి రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలకు వెళ్తున్నారు. హైదరాబాద్‌కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు డిమాండ్ పెరిగింది. షిరిడీ, తిరుపతి విమాన ప్యాకేజీ, తెలంగాణ టెంపుల్ టూర్‌కు విశేష ఆదరణ లభిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపడుతున్నాం. ఎకో టూరిజానికి చాలా మంది ఆకర్షితులవుతున్నారు.

## ప్రతిపక్షాల గొంతునొక్కుతున్న సీఎం రేవంత్

### సీఎం ప్రసంగంలో తెలంగాణ వీరుల ప్రస్తావడం లేకపోవడం బాధాకరం : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

హైదరాబాద్, డిసెంబర్9 (వెలుతురు న్యూస్): ప్రతిపక్షాలను బంధించి, వారి గొంతు నొక్కి అసెంబ్లీలో ఏకపక్షంగా చరిత్రలో డిసెంబర్ తొమ్మిదో తారీఖు నిలిచి పోతుందని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగంలో కేసీఆర్ వీరోచిత పోరాట ప్రస్తావనే లేకపోవడం, సంకుచిత మనస్తత్వానికి అద్దం పడు తున్నది. మీరు ఈరోజు ఆంధ్ర పాలకుల స్క్రిప్ట్‌ను తప్పుల్లేకుండా చదివిండని ఎవరికైనా ఇట్టే తెలిసిపోతుంది అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. సూటిగా చెప్పండి.. నవంబర్ 29న కేసీఆర్ ప్రాణత్యాగానికి సిద్ధం కాకపోతే డిసెంబర్ 9న నాటి కేంద్ర ప్రభుత్వం ప్రకటన చేస్తుండెనా? మీ ప్రసంగంలో ఈ రోజైనా చివర్లో 'జై తెలంగాణ' అనే ధైర్యం, దమ్ము లేని మీరు సోమవారం సాయంత్రం మళ్లీ అందరినీ తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు రండి అంటున్నరు! ఏ ముఖం పెట్టుకోని రావాలె తెలంగాణ ప్రజలు? మీకు అదానీ-అమ్దానీలే ముఖ్యం. తెలంగాణ సంస్కృతి ముఖ్యం కాదు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజమెత్తారు.




## ఆశాకార్యకర్తల ఆందోళనలో పోలీసుల అత్యుత్సాహం

హైదరాబాద్, డిసెంబర్9 (వెలుతురు న్యూస్): కోఠి డీఎం ఈ కార్యాలయం వద్ద పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. ఆందోళన చేస్తున్న ఆశా వర్కర్లపై పోలీసులు చేయి చేసుకున్నారు. ఎగిరెగిరి ఓ ఆశా వర్కర్‌ను మహిళా పోలీసులు కొట్టారు. బాధిత ఆశా వర్కర్ ఆ దెబ్బలకు తాళలేక తల్లడిల్లి



పోయింది. ఆమెను పోలీసులు అసభ్యకర పదజాలంతో దూషించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీ ప్రకారం రూ.18000 ఫిక్స్‌డ్ జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కోఠి డీఎంఈ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో పోలీసులు వారిని అరెస్టు చేసేందుకు యత్నించారు. దీంతో ఆశా వర్కర్లకు పోలీసుల మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసు జులుం నశించాలంటూ పెద్ద ఎత్తున ఆశావర్కర్లు నినాదాలు చేశారు. ఇక ఆశావర్కర్లకు మద్దతు నిలిచిన బీఆర్ఎస్ కార్యకర్తలను కూడా పోలీసులు అరెస్టు చేశారు.

## రెండో జాబితాను విడుదల చేసిన ఆప్‌పార్టీ

న్యూఢిల్లీ, డిసెంబర్9 (వెలుతురు న్యూస్): వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆమ్ ఆద్మీ పార్టీ దూకుడుగా వ్యవహరిస్తోంది. ఇప్పటికే 11 మందితో తొలి జాబితాను రిలీజ్ చేసిన అధికార ఆప్.. తాజాగా 20 మంది అభ్యర్థులతో రెండో జాబితాను కూడా విడుదల చేసింది. ఇక ఈ లిస్ట్‌లో మాజీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా పేరు ఉంది. ఆయన ఈసారి పట్పర్‌గంజ్ అసెంబ్లీ స్థానం నుంచి కాకుండా.. జంగ్‌పురా నుంచి బరిలోకి దిగనున్నారు. ఇక ఇటీవలే ఆప్‌లో చేరిన




ఉపాధ్యాయుడు అవధ్ ఓఝాకు పట్పర్‌గంజ్ స్థానాన్ని కేటాయించారు. ఢిల్లీ అసెంబ్లీలో మొత్తం 70 స్థానాలు ఉన్నాయి. 2020లో జరిగిన ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ 70 స్థానాల్లో 62 స్థానాలను గెలుచుకున్న విషయం తెలిసిందే.

## మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా బీజేపీ ఎమ్మెల్యే రాహుల్ నర్వేకర్

ముంబై, డిసెంబర్9 (వెలుతురు న్యూస్): మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా బీజేపీ ఎమ్మెల్యే రాహుల్ నర్వేకర్ ఎన్నికయ్యారు. వరుసగా రెండోసారి ఆయన ఆ పదవికి ఎన్నికయ్యారు. స్పీకర్ పదవి కోసం ఆయన ఆదివారం నామినేషన్ దాఖలు చేశారు. సీఎం దేవేంద్ర ఫడ్నవీస్, డిప్యూటీలు అజిత్ పవార్, ఏకనాథ్ షిండే, ఇతర బీజేపీ



నేతలు ఆయనకు సపోర్టు ఇచ్చారు. స్పీకర్ పోస్టు కోసం మహా వికాశ్ అగాధీ కూటమి నామినేషన్ దరఖాస్తు చేయలేదు. ప్రతిపక్ష నేత ఎన్నిక అంశంలో స్పీకర్ నర్వేకర్ పాత్రపై అందరి దృష్టి ఉన్నది. అసెంబ్లీలో ప్రస్తుతం ప్రతిపక్ష పార్టీకి 10 శాతం కన్నా తక్కువ సీట్లు ఉన్నాయి. దీంతో ప్రతిపక్ష నేత హోదాను ఇస్తారా లేదా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. జూలై 2022లో తొలిసారి నర్వేకర్ స్పీకర్‌గా నియమితుడయ్యారు. శివసేన ఎమ్మెల్యేలు అనర్హత పిటీషన్లు దాఖలు చేసిన సమయంలో ఆయన కీలక పాత్ర పోషించారు. తాజాగా ముగిసిన మహా అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమికి 288 సీట్లలో 230 సీట్లు దక్కాయి. మహా వికాశ్ అగాధికి 46 సీట్లు వచ్చాయి.

## తెలంగాణ తల్లిపై రాజకీయం తగదు

### ఎందరో పోరాటాల పలితమే ప్రత్యేక రాష్ట్రం
### అసెంబ్లీలో ఎమ్మెల్యే కూనంనేని వెల్లడి

హైదరాబాద్,డిసెంబర్9(వెలుతురు న్యూస్): తెలంగాణ ఏర్పాటు కోసం ఎందరో కొట్లాడారని, ప్రాణత్యాగాలు చేశారని, ఒక్క కుటుంబమే అంతా చేసిందని చెపపుకోవడం దుర్మార్గమని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గత ప్రభుత్వం హయాంలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై అసలు చర్చించ లేదన్నారు. ఏ పార్టీని కూడా విశ్వాసంలోకి తీసుకోలేదన్నారు. తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై శాసనసభలో ఆయన మాట్లాడారు.

భారాస కోరుకున్నట్లు తెలంగాణ తల్లి రూపం ఉండదన్నారు. కవులు, కళాకారులు, మేధావుల సలహాలు, సూచనల మేరకు రూపొందించినట్లు చెప్పారు. తెలంగాణ తల్లి విగ్రహ రూపకల్పనపై ఎమ్మెల్యేల అభిప్రాయం తీసుకుని ఉంటే బాగుండేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఒక్కొక్కరూ ఒక్కో పాత్ర పోషించారని చెప్పారు. రాజకీయ కోణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని వివాదం చేస్తే చరిత్ర క్షమించదని వ్యాఖ్యానిం



చారు. 'తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో రాజకీయాలకు అతీతంగా అందరూ పాల్గొనాలి.

ఈ అంశంపై ఏకాభిప్రాయంతో ఉన్నామని చాటి చెప్పాల్సిన అవసరం ఉంది. తెరాసను భారాసగా మార్చుకోవచ్చు.. తెలంగాణ తల్లి విగ్రహాన్ని అధికారికంగా రూపకల్పన చేస్తే తప్పు జరిగినట్లా తెలంగాణ తల్లి విగ్రహం కన్నతల్లిలా ఉండాలనేదే ఉద్దేశం' అని కూనంనేని సాంబశివరావు అన్నారు. సభలో భారాస సభ్యులు ఉంటే బాగుండేదని కూనంనేని అన్నారు.

## పార్లమెంటులో కొనసాగిన వాయిదాల పర్వం

### - మణిపూర్ హింసపై చర్చకు రాహుల్ పట్టు

న్యూఢిల్లీ,డిసెంబర్9(వెలుతురు న్యూస్): పార్లమెంట్ ఉభయ సభల్లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమైన నాటి నుంచి దాదాపుగా ఇదే పరిస్థితి. అయితే సోమవారం ఉదయం 11.00



గంటలకు పార్లమెంట్ ఎప్పటిలాగా ప్రారంభమైంది. కానీ మణిపూర్‌లో అశాంతి, శంభులో హింసాత్మక సంఘటనలు చోటు చేసుకున్న నేపథ్యంలో వాటిపై చర్చ జరగాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అధ్యక్షతన విపక్షాలు పట్టుబట్టాయి. ఈ నేపథ్యంలో సభ ప్రారంభమైన కొన్ని నిమిషాల్లోనే వాయిదా పడింది. మధ్యాహ్నం 12.00 గంటల వరకు సభను వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. ఇక ఈ శీతాకాల సమావేశాలు మరికొద్ది రోజుల్లో.. ముగియనున్నాయి. దీంతో ఈ సమావేశాల్లో ముఖ్యంగా మూడు కీలక బిల్లులు... రైల్వే (అమాండమెంట్) బిల్లు 2024, డిజాస్టర్ మేనేజ్‌మెంట్(అమాండమెంట్) బిల్లు 2024, బ్యాంకింగ్ లాస్ (అమాండమెంట్) బిల్లు 2024 బిల్లులను ఈ రోజు ఆమోదం పొందే అవకాశాలున్నట్లు తెలుస్తుంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు.. నవంబర్ 25వ తేదీన ప్రారంభమైనాయి. నాటి నుంచి నేటి వరకు మణిపూర్ లో అశాంతి, శంభులో హింసతోపాటు పలు సమస్యలపై సభలో చర్చించాలని ప్రతిపక్ష పార్టీలు పట్టుబడుతోన్నాయి. అందుకు సభలో సమయం కేటాయించక పోవడంతో.. ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. నిరసనకు దిగాయి. ఈ నేపథ్యంలో సభ సజావుగా సాగడం లేదు. మరోవైపు విపక్షాల తీరును బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి తీవ్రంగా తప్పు పడుతోంది. ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు, ప్రజాస్వామ్యానికి తీవ్ర విఘాతం కలిగించేందుకు లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ భాగమయ్యారని బీజేపీ మండిపడ్డింది.

## దేశంలో కలకలం రేపుతున్న బాంబు బెదిరింపులు

న్యూఢిల్లీ, డిసెంబర్9 (వెలుతురు న్యూస్): దేశంలో వరుస బాంబు బెదిరింపులు కలకలం రేపుతున్నాయి. ఇవాళ ఉదయం దేశ రాజధాని ఢిల్లీలోని ఏకంగా 44 పాఠశాలలకు ఇలాంటి బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా మహారాష్ట్రలోని ఓ హోటల్‌కు ఈ తరహా బెదిరింపులే వచ్చాయి. నాగ్‌పూర్‌లోని గణేష్‌పేట్ కాలనీ ప్రాంతంలో గల హోటల్ ద్వారకామాయికి బాంబు బెదిరింపులు వచ్చాయి. ఆగంతకులు ఈ మెయిల్ ద్వారా బెదిరింపులకు పాల్పడ్డారు. అప్రమత్తమైన హోటల్ యాజమాన్యం వెంటనే పోలీసులకు వెల్లడించారు. కాగా, సోమవారం ఉదయం ఢిల్లీలోని 44 పాఠశాలలకు ఇలాంటి బెదిరింపులే వచ్చిన విషయం తెలిసిందే. ఆర్కే పురంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్, పశ్చిమ్ విహార్‌లోని జీడీ గోయెంకా స్కూల్ సహా మొత్తం 44 పాఠశాలలకు ఈ మెయిల్స్ ద్వారా బెదిరింపులు వచ్చాయి. ఆయా పాఠశాలల ఆవరణలో బాంబులు అమర్చినట్లు ఆగంతకులు బెదిరింపులకు పాల్పడ్డారు. వాటిని పేల్చకుండా ఉండాలంటే 30 వేల డాలర్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ సాయంతో ఆయా పాఠశాలల్లో తనిఖీలు




సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో ఘటనాస్థలికి చేరుకొని తనిఖీలు చేపట్టారు. అందులోని సిబ్బందిని బయటకు పంపించారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి అనుమానాస్పద వస్తువులూ, పేలుడు పదార్థాలూ లభించలేదని నాగ్‌పూర్ పోలీస్ డీసీపీ రాహుల్ మక్నికర్ తెలిపారు. ఈ ఘటనపై విచారణ చేపట్టినట్లు చేపట్టారు.

ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలు, అను మానాస్పద వస్తువులూ కనిపించలేదని పోలీసులు తెలిపారు. కాగా, ఆదివారం అర్ధరాత్రి సమయంలో ఈ బెదిరింపులు వచ్చినట్లు గుర్తించారు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## బ్లాక్ లీడర్‌ను ఏకాభిప్రాయంతో ఎన్నుకుంటాం..

### - తేజస్వీయాదవ్

పాట్నా, డిసెంబర్9 (వెలుతురు న్యూస్): ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' బ్లాక్ లీడర్‌ను ఏకాభిప్రాయం ద్వారా ఎన్నుకుంటామని ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ తెలిపారు. టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీతో సహా కూటమికి చెందిన ఏ సీనియర్ నాయకుడైనా నాయకత్వం వహించడం పట్ల తనకు ఎలాంటి అభ్యంతరం లేదని అన్నారు. పలు రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయాన్ని చవిచూసింది.

ఈ నేపథ్యంలో 'ఇండియా' బ్లాక్ కూటమికి కాంగ్రెస్ నాయకత్వంపై పలు ప్రాంతీయ పార్టీలు అసంతృప్తి వ్యక్తం చేశాయి. కూటమిని లీడ్ చేసేందుకు కొత్త సారథి కావాలని ఆశిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తేజస్వీ యాదవ్ మీడియాతో మాట్లాడారు. 'కూటమికి మమతా బెనర్జీ నాయకత్వం వహించడంలో మాకు ఎలాంటి సమస్య లేదు. కానీ బీజేపీ వ్యతిరేక కూటమిలో చాలా మంది సీనియర్ రాజకీయ నాయకులున్నారన్నది గుర్తించుకోవాలి. కూటమి నేతను ఎన్నుకోవడంపై కలిసి కూర్చుని సమిష్టి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది. అయితే అన్ని పార్టీల ఏకాభిప్రాయం ద్వారానే ఇది జరుగుతుంది' అని అన్నారు. మరోవైపు 'ఇండియా' కూటమికి నేతృత్వం వహించడంపై టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ ఆసక్తి చూపారు. బెంగాల్ సీఎం పదవిని నిర్వహిస్తూనే 'ఇండియా' బ్లాక్ బాధ్యతలను కూడా చేపట్టగలనని అన్నారు. ఎన్సీపీ (ఎస్పీ) చీఫ్ శరద్ పవార్



కూడా దీనికి మద్దతిచ్చారు. మమతా బెనర్జీ సమర్థురాలని, 'ఇండియా' బ్లాక్‌కు నేతృత్వం వహించే హక్కు ఆమెకు ఉందని అన్నారు.

## కొచ్చికి వెళ్తున్న విమానం... చెన్నైలో ల్యాండింగ్

న్యూఢిల్లీ, డిసెంబర్9 (వెలుతురు న్యూస్): 100 మంది ప్రయాణికులతో కేరళలోని కొచ్చి బయల్దేరిన ఓ ప్రైవేట్ విమానంలో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో విమానాన్ని చెన్నైలో అత్యవసరంగా ల్యాండ్ చేయాల్సి వచ్చింది. ప్రయాణికులు, సిబ్బంది సహా మొత్తం 117 మందితో ఓ ప్రైవేట్ విమానం సోమవారం చెన్నై



నుంచి కొచ్చి బయల్దేరింది. విమానం టేకాఫ్ అయిన కాసేపటికే సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో అప్రమత్తమైన పైలట్ ముందు జాగ్రత్త చర్యగా విమానాన్ని తిరిగి చెన్నైకి మళ్లించారు. అక్కడ సేఫ్‌గా ల్యాండ్ చేశారు. అందులోని ప్రయాణికులు, సిబ్బంది సేఫ్‌గానే ఉన్నట్లు అధికారులు తాజాగా వెల్లడించారు.

## బాంబులు పేలడంతో ముగ్గురు మృతి

కోల్‌కతా,డిసెంబర్9 (వెలుతురు న్యూస్): ఒక ఇంట్లో పేలుడు సంభవించింది. పేలుడు ధాటికి ఇంటి పైకప్పు కూలిపోయింది. ఈ సంఘటనలో ముగ్గురు మరణించారు. పలువురు గాయపడ్డారు. ఆ ఇంట్లో బాంబులు తయారు చేస్తుండగా ఈ పేలుడు జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. పశ్చిమ బెంగాల్‌లోని ముర్షిదాబాద్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఆదివారం రాత్రి ఖయర్తాలా ప్రాంతంలోని ఒక ఇంట్లో దేశీయ బాంబులు పేలాయి. పేలుడు ధాటికి ఇంటి పైకప్పు కూలిపోయింది. రాత్రి వేళ పేలుడు శబ్దం విని స్థానికులు భయాందోళన చెందారు. కాగా, ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ పేలుడులో ముగ్గురు మరణించగా పలువురు గాయపడినట్లు తెలిపారు. మృతులను మామున్ మొల్లా, సకీరుల్ సర్కార్, ముస్తాకిన్ షేక్‌గా గుర్తించినట్లు చెప్పారు. మామున్ మొల్లా ఇంట్లో దేశీయ బాంబులు తయారు చేస్తున్నట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బాంబులు పేలడంతో ముగ్గురు వ్యక్తులు మరణించినట్లు భావిస్తున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డుపై వెళ్తున్న కారులో మంటలు..

### జోగేశ్వరీ బ్రిడ్జిపై ఈ ఘటన

న్యూఢిల్లీ, డిసెంబర్9 (వెలుతురు న్యూస్): ఈ మధ్య కాలంలో రోడ్లపై పరుగులు పెడుతుండగానే వాహనాల్లో మంటలు చెలరేగుతున్న ఘటనలు పెరిగిపోతున్నాయి. బస్సులు, కార్లు, బైకులు అన్న తేడా లేకుండా అన్ని



రకాల వాహనాలు ఇలాంటి అగ్ని ప్రమాదాల్లో చిక్కుకున్నాయి. కొన్ని ఘటనల్లో భారీగా ప్రాణ నష్టం కూడా జరిగింది. మెజారిటీ ఘటనల్లో మాత్రం ప్రాణ నష్టం తప్పింది. తాజాగా అలాంటిదే మరో ఘటన చోటుచేసుకుంది. రోడ్డుపై రయ్యుమని దూసుకెళ్తున్న కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ప్రమాదాన్ని గమనించిన డ్రైవర్ వెంటనే కారును ఆపేసి బయటికి పరుగులు తీశాడు. ఆ తర్వాత మంటలు మరింత చెలరేగడంతో కారు పూర్తిగా కాలి బూడిదైంది. ఆ ప్రాంతంలో దట్టంగా పొగలు కమ్ముకున్నాయి. మహారాష్ట్ర రాజధాని ముంబైలోని జోగేశ్వరీ బ్రిడ్జిపై ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదానికి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు చెప్పారు.

## నీతా ముఖేశ్ అంబానీకి.. సీఎన్బీసీ-టీవీ18 అవార్డు

ముంబై, డిసెంబర్9 (వెలుతురు న్యూస్): రిలయన్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్‌పర్సన్ నీతా ముఖేశ్ అంబానీకి.. సీఎన్బీసీ-టీవీ18 అవార్డు దక్కింది. ఇండియా బిజినెస్ లీడర్ అవార్డులను శనివారం ముంబైలో అందజేశారు. ఔట్ స్టాండింగ్ కాంట్రిబ్యూషన్ టు బ్రాండ్ ఇండియా అవార్డును




నీతా అంబానీ గెలుచుకున్నారు. కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ చేతుల మీదుగా ఆమె అవార్డును స్వీకరించారు.

ఈ విషయాన్ని రిలయన్స్ ఇండస్ట్రీ సంస్థ తన ట్విట్టర్‌లో పోస్టు చేసింది.నీతా అంబానీ ఓ విజినరీ వ్యక్తి అని, ఆమె దాతృత్వానికి ప్రతీక అని, కళాపోషకురాలు అని, లక్షలాది మందికి ఆమె దిక్సూచి లాంటి వ్యక్తి అని రిలయన్స్ సంస్థ తన ట్వీట్‌లో తెలిపింది. అన్ని అంశాల్లోనూ ఆమెకు నాయకత్వ లక్షణాలు ఉన్నట్లు చెప్పింది. అనేక పాత్రలను ఆమె ఈజీగా పోషించగలదని వెల్లడించింది. అణగారిన వర్గాలకు విద్యను అందించడం.. సామాజిక స్పృహ కలిగి ఉన్న వ్యక్తి అని రిలయన్స్ సంస్థ పేర్కొన్నది. భారతీయ కళలు, సంస్కృతికి ఆమె అనేక సేవలు చేశారు.

నీతా ముఖేశ్ అంబానీ కల్చరల్ సెంటర్ ద్వారా ఆమె కళలకు ఓ ప్లాట్‌ఫాం క్రియేట్ చేసినట్లు అవార్డుల బృందం పేర్కొన్నది.



## తగ్గిన పుష్ప-2 టికెట్ ధరలు

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ 'పుష్ప2: ది రూల్'. ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళం అని తేడా లేకుండా బాక్సాఫీస్ వద్ద కలెక్షన్స్ సునామీ సృష్టిస్తున్న విషయం తెలిసిందే. కేవలం 3 రోజుల్లో ఈ చిత్రం రూ.600 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా టికెట్ రేట్లకు సంబంధించి మూవీ ప్రేక్షకుల నుంచి నెగిటివ్ వచ్చిన విషయం తెలిసిందే. బెనిఫిట్ షో టికెట్‌నే రూ.1250గా పెట్టిన చిత్రబృందం విడుదలైన తర్వాత టికెట్ రేట్లను సింగిల్ స్క్రీన్‌లో రూ.350గా.. మల్టీప్లెక్స్‌లో రూ.550గా పెట్టింది. దీంతో సాధారణ ప్రేక్షకులు ఈ సినిమాకు చాలా దూరమయ్యారు. ముఖ్యంగా ఒక ఫ్యామిలీ నుంచి నలుగురు ఈ సినిమాకి వెళ్లాలి అంటే సింగిల్ స్క్రీన్‌లో రూ.1380 అవ్వనుండగా.. మల్టీప్లెక్స్‌లో రూ.2120లు కానుంది. దీంతో టికెట్ ధరలు మూవీపై చాలా ఎఫెక్ట్ పడ్డాయి. సోషల్ మీడియాలో అయితే టికెట్ ధరలపై సెటైర్లు , ట్రోలింగ్ ఓ రేంజ్‌లో జరిగింది. ఈ నేపథ్యంలో పుష్ప నిర్మాతలు దిగొచ్చారు. సోమవారం నుంచి ఈ సినిమా టికెట్ ధరలు తగ్గిస్తున్నట్లు వెల్లడించారు. ఇక తగ్గిన ధరల బట్టి చూసుకుంటే.. సింగిల్ స్క్రీన్‌లో రూ.200 ఉండగా.. మల్టీప్లెక్స్‌లో రూ.350గా ఉంది. దీంతో అల్లు అర్జున్ అభిమానులు సంబరపడుతున్నారు. ఇప్పటి వరకు టికెట్ ధరలు చూసి భయపడ్డ ప్రేక్షకులు ఇకపై థియేటర్‌కు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## ఆ పాత్ర చేయడం ఎంతో అదృష్టం



బాలీవుడ్‌లో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతోన్న చిత్రం 'రామాయణ' నితీశ్ తివారీ దర్శకత్వంలో బాలీవుడ్ అగ్ర నిర్మాతలతో కలిసి భారీ బడ్జెట్‌తో అల్లు అరవింద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో రాముడిగా రణ్‌బీర్ కపూర్ నటిస్తుండగా.. సీతగా సాయిపల్లవి కనిపించనున్నారు. తాజాగా ఈ సినిమా షూటింగ్ అపడేట్‌ను రణ్‌బీర్ పంచుకున్నారు. "రామాయణ ప్రాజెక్ట్‌లో వర్క్ చేస్తున్నందుకు ఆనందంగా ఉంది. ఇది ఎంతో గొప్ప కథ. చిన్నప్పటినుంచి వింటూ పెరిగాం. ఎంతోమంది ప్రతిభావంతులైన కళాకారులు ఇందులో వర్క్ చేస్తున్నారు. నితీశ్ తివారి అద్భుతంగా తెరకెక్కిస్తున్నారు. రెండు పార్టులుగా ఈ చిత్రం విడుదల కానుంది. పార్ట్1లో నా భాగం షూటింగ్ పూర్తి చేశాను. త్వరలోనే పార్ట్2 చిత్రీకరణ కూడా మొదలవుతుంది. ఇలాంటి పాత్రలో నటించడం నాకు కల. ఈ చిత్రంతో ఆ కల నిజమైంది. మన భారతీయ సంస్కృతి, గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పే గొప్ప సినిమా 'రామాయణ" అని అన్నారు. ఇటీవలే ఈ సినిమా గురించి నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. విడుదల తేదీలను తెలుపుతూ పోస్టర్ విడుదల చేసింది. 2026 దీపావళికి మొదటి పార్ట్, 2027లో రెండో పార్ట్ విడుదల కానుంది. ఈ చిత్రం గురించి చాలా కాలంగా వార్తలు వస్తూనే ఉన్నాయి. ఫొటోలు షేర్ అవుతూనే ఉన్నాయి. సైలెంట్‌గా చిత్రీకరణను పూర్తి చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో తన పాత్ర కోసం రణ్‌బీర్ శిక్షణ తీసుకున్నారు. డైట్ ఫాలో అవుతున్నట్లు తెలిపారు. ఈ సినిమా పూర్తయ్యే వరకే మద్యం మానేసినట్లు చెప్పారు. ఇక సీత పాత్రలో నటించడం తన అదృష్టమని సాయిపల్లవి చెప్పారు. ఇక ఇందులో రావణుడిగా యశ్ కనిపించనున్నారు. హనుమంతుడి పాత్రలో సన్నీ దేవోల్, కైకేయిగా లారా దత్తా, శూర్పణఖగా రకుల్ ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు సమాచారం.



## 'ది గర్ల్‌ఫ్రెండ్'. టీజర్ రిలీజ్

యానిమల్, పుష్ప 2 ది రూల్ సినిమాలతో వరుస బ్లాక్ బస్టర్‌లు అందుకుంది నేషనల్ క్రష్ రష్మిక మందన్నా. అయితే ఈ సినిమాలు ఇచ్చిన జోష్‌తో ప్రస్తుతం లేడీ ఓరియెంటెడ్ ప్రాజెక్ట్ చేస్తుంది ఈ భామ. రష్మిక ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్'. ఈ సినిమాకు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుండగా.. మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. నయనం నయనం కలిసే తరుణం.. ఎదనం పరుగై పెరిగే వేగం. నా కదిలే మనసుని అడిగా సాయం. ఇక మీదట నువ్వే దానికి గమ్యం అంటూ విజయ్ దేవరకొండ వాయిస్ ఓవర్‌తో టీజర్ ప్రారంభమవుతుంది. స్టోరీ ఏం రివీల్ చేయకుండా టీజర్‌ను కట్ చేశారు మేకర్స్. ఇందులో రష్మిక బాయ్ ?ఫ్రెండ్‌గా దీక్షిత్ శెట్టి నటించబోతున్నాడు. గీత ఆర్ట్స్ బ్యానర్‌పై ఈ సినిమాను అల్లు అరవింద్ నిర్మిస్తున్నాడు.

'గడిచిన జీవితం అంతా చదువు, ఆటలతోనే సరిపోయింది. నిజానికి నా లైఫ్‌లో సరదాలు తక్కువే. చిన్నప్పట్నుంచీ క్రమశిక్షణతోనే పెరిగాను. నాన్న సోల్జర్ కావడంతో ఇల్లాంతా ఆర్మీ వాతావరణమే ఉండేది.' అంటూ చెప్పుకొచ్చింది మీనాక్షి చౌదరి. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత విషయాల గురించి ఆమె మాట్లాడింది. 'నాన్నకు ఆరోగ్యంపై శ్రద్ధ ఎక్కువ. అందుకే చిన్నప్పట్నుంచీ నన్ను స్పోర్ట్స్ వైపు నడిపించారు. నేను స్విమ్మింగ్, బ్యాట్మింటన్‌లో స్టేట్ లెవల్ ప్లేయర్‌ని. నా ఫిజిక్ ఫిట్‌గా ఉండటానికి కారణం అదే. నాన్న ద్వారా అబ్బిన ప్రపంచజ్ఞానం నన్ను మిస్ ఇండియాగా నిలబెట్టింది. హీరోయిన్ అవుతానని మాత్రం అస్సలు అనుకోలేదు. ఓ విధంగా ఇదంతా మా నాన్న ఆశీర్వాదం' అంటూ ఆనందం వెలిబుచ్చింది మీనాక్షి చౌదరి. వెంకటేశ్‌కి జోడీగా ఆమె నటించిన 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రం సంక్రాంతి కానుకగా విడుదల కానున్న విషయం తెలిసిందే.

## నా ఫిట్‌నెస్‌కు కారణం అదే...!





## జానీ మాస్టర్‌కు బిగ్ షాక్

### డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ నుంచి శాశ్వతంగా తొలగింపు?

లైంగిక వేధింపుల కేసులో అరెస్ట్ అయ్యి బెయిల్ మీద బయటకు వచ్చిన ప్రముఖ టాలీవుడ్ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌కు బిగ్ షాక్ తగిలింది. జానీను డ్యాన్సర్ అండ్ డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ నుంచి శాశ్వతంగా తొలగించినట్లు తెలుస్తుంది. తన మీద లైంగిక వేధింపుల ఆరోపణలు రానంతవరకు డ్యాన్సర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా జానీ మాస్టర్ కొనసాగుతూ వచ్చాడు. ఎప్పుడైతే అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌ని లైంగికంగా వేధించాడనే ఆరోపణలు వచ్చాయో అప్పుడే ఆ పదవి నుంచి తొలగించాలని అసోసియేషన్ నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే తాజాగా ఆదివారం అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించగా.. జోసెఫ్ ప్రకాశ్ విజయం సాధించారు. భారీ మెజారిటీతో విజయం సాధించిన ప్రకాష్ డ్యాన్సర్స్ అసోసియేషన్ కు అధ్యక్షుడిగా ఎన్నిక కావడం ఇది అయిదోసారి. ఇక కొత్త పాలక వర్గం ఎన్నుకున్న అనంతరం జానీని ఈ అసోసియేషన్‌ను తొలగించరాని తెలుస్తుంది.

## ట్రిపుల్‌ఆర్‌పై డాక్యుమెంటరీ

దర్శకధీరుడు రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన బ్లాక్ బస్టర్ చిత్రం ఆర్‌ఆర్‌ఆర్. అగ్ర కథానాయకులు ఎన్టీఆర్, రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటించగా బాలీవుడ్ బ్యూటీ అలియా భట్ కథానాయికగా నటించింది. డీవీవీ ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై వచ్చిన ఈ చిత్రం ఈ సినిమా 2021లో విడుదలై బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుండా ఆస్కార్ అవార్డును గెలుచుకుంది. అయితే ఈ సినిమా షూటింగ్ ప్రారంభించి నేటికి 6 ఏండ్లు అవుతున్న సందర్భంగా.. చిత్రయూనిట్ సాలిడ్ అప్‌డేట్ ఇచ్చింది. ఈ సినిమాపై డాక్యుమెంటరీ రాబోతున్నట్లు ప్రకటించింది. ప్రపంచం మొత్తం ఈ సినిమా కీర్తిని చూసింది. ఇప్పుడు లోతులను చూస్తారు అంటూ పేరిటా డాక్యుమెంటరీ చిత్రంను అనౌన్స్ చేసింది. ఇక ఈ డాక్యును డిసెంబర్‌లో స్ట్రీమింగ్ చేయనున్నట్లు సమాచారం. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్ ఈ మూవీ డాక్యుమెంటరీ హక్కులను దక్కించుకున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com